


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

2-9-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 214 పేజీలు: 16 వెల: 6.50


గోదావరి పరవళ్లు...
ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు
గోదావరి జలాలతో రైతు ఇంట ఆనందం
ఉత్తరాంధ్ర సాగు, తాగునీటికి, పరిశ్రమలకు నీటి భద్రత


# గోదావరి పరవళ్లు...
# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

## గోదావరి జలాలతో రైతు ఇంట ఆనందం



**గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు**

## శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిచే
## పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా
## ఉత్తరాంధ్రకు నీటి విడుదల

**తేదీ:** సెప్టెంబర్ 02, 2026 | **సమయం:** మధ్యాహ్నం 2 గంటలకు
**స్థలం:** పి ఎల్ పురం గ్రామం, పాయకరావు పేట మండలం, అనకాపల్లి జిల్లా



తూర్పుగోదావరి, కాకినాడ, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలకు ప్రయోజనం

4 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు.. పరిశ్రమల అవసరాలకు తగినంత నీరు

పోలవరం ఎడమ ప్రధాన కాల్వ ప్రాజెక్టు వ్యయం: రూ 4,192.34 కోట్లు (ప్రాజెక్టు వ్యయం + భూసేకరణ & R&R కలిపి)

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**ఉత్తరాంధ్ర సాగు, తాగునీటికి, పరిశ్రమలకు నీటి భద్రత**



మంగళవారం మొగల్తూరులో జరిగిన సిఎం చంద్రబాబు బహిరంగసభకు హాజరైన అసంఖ్యాక ప్రజలు

# డెల్టా ఆధునీకరణే ధ్యేయం

>> కోసం వివిధ సంస్కరణలు చేయక తప్పదు అన్నారు. అనేక సంక్షేమ పథకాలకు సంస్కరణలకు గొడ్డలి పెట్టు అడ్డుపడుతోందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీకి ఆది నుంచి అంటిపెట్టుకుని ఉన్న వర్గం వెనుకబడిన వర్గమేనని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ తవన తన అనుభవం డబుల్ ఇంజన్ మాదిరిగా రాష్ట్ర పురోభివృద్ధికి ఉపయోగపడుతున్నాయని సీఎం చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు ఇవ్వడం ద్వారా తనకు ఎంతో సంతృప్తి కలిగిందని అలాగే ఉత్తరాంధ్ర కూడా గోదావరి నీరు అనకాపల్లి వరకు వెళ్లిందని రాబోయే రోజుల్లో విశాఖ చేరతాయని చెప్పారు. కృష్ణా గోదావరి నదుల అనుసంధానం వలే భవిష్యత్తులో కావేరి ని కూడా అనుసంధానం చేసే ఆలోచన ఉందని తద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందడమే కాకుండా తాగునీరు సమస్య తీరగలదన్నారు. డెల్టా ఆధునికరణ కూడా చాలా అవసరమని ఇందుకోసం కసరత్తు జరుగుతుందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉందని డబ్బున్న వారందరూ కూడా సుఖంగా స్వీట్స్ తినవలసిన విషయాన్ని మరిచిపోకూడదని నవ్వుతూ అన్నారు. కరెంటు చార్జీలను పెంచలేదని చెప్పారు. ఆక్వాకు విద్యుత్ రాయితీ కింద 1200 కోట్ల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని నరసాపురంలో ఆక్వా యూనివర్సిటీని దేశంలోనే నెంబర్వన్ గా తీర్చిదిద్దుతా మన్నారు. ఉన్నదానితో తృప్తి పడిపోతే అక్కడే ఉండిపోతామని ప్రతినిత్యం ఎదుగుదల కోసం కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏ ఒక్కరికి భయపడకుండా నిర్భయంగా నిజాయితీగా పనిచేయడానికి డైరెక్ట్ ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు. బీసీలకు మొదటిసారిగా 34 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని స్థానిక ఎన్నికలు కచ్చితంగా జరిపి తీరుదామని ఫైనాన్స్ కమిషన్ నిధులకు ఇబ్బంది రాకుండా ఎన్నికలు నిర్వహించ వలసిన అవసరం కూడా ఎంతో ఉందన్నారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్నామని సమాజంలోని కలుషితాన్ని కూడా కడిగేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నీతివంతమైన పాలన రావాలంటే ఓటుకు డబ్బులు తీసుకోకూడదని సూచించారు. ఇంట్లో చెత్తనే కాదు మనసులో కలుషితాన్ని కూడా కడిగేయాలని తెలిపారు. రాబోయే జనవరి నాటికి రాష్ట్రమంతా సంజీవని పథకం అమలు చేస్తామని మీ చేతిలో ఫోనే మీకు సర్వస్వం కాగలదు అన్నారు. ఏఐ డాక్టర్ ఏఐ వ్యవసాయ అధికారి ఏఐ టీచర్ కూడా రాబోతున్నారని రాష్ట్రంలో కోటి ఆరవై లక్షల కుటుంబాలను ఆన్లైన్ ద్వారా మానిటరింగ్ చేసే విధానం చేపడుతున్నాం అన్నారు. మొగల్తూరు కోతేర్లకు భూములు సమస్యను నరసాపురంలో డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. టూరిజం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. నరసాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే నాయకర్ పనితీరు విశ్లేషిస్తూ జిల్లా బాగుంది నరసాపురం నియోజకవర్గం బాగోలేదు అన్నారు. ఎమ్మెల్యే నోడల్ అధికారి పనితీరు విశ్లేషిస్తూ మైనస్ లో ఉందన్నారు. మహిళలు వంటింట్లో కూర్చుంటే ఎదగలేరని వారు వివిధ పథకాలను ఉపయోగించుకుంటూ ముందుకు సాగాలన్నారు. ప్రతి ఇంట్లోనూ పారిశ్రామికవేత్త ఉండాలని సోలార్ రాయితీలను ఉపయోగించుకోవాలని కోరారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మంత్రి నిమ్మల రామానాయుడు గొట్టిపాటి రవికుమార్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడారు. ఈ సందర్భంగా బిఫోర్ లబ్ధిదారులను పరిచయం చేస్తూ ప్రజావేదిక వివరించారు. అనంతరం రోడ్డు మీదుగా నరసాపురం చేరుకున్నారు. స్థానిక పొన్నపల్లి బుడ్డిగ వారి రేవులో నలుగురు మత్స్యకారులతో రచ్చబండ నిర్వహించారు. బోటు మీదుగా నరసాపురం నది తీరంలో గల పుష్కర ఘాట్లను చూసి పలు సూచనలు చేశారు.



మంగళవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు మెమెంటో అందిస్తున్న ఇఒ వెంకటేశులు

# శివయ్యసేవలో తెలంగాణ గవర్నర్

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో మంగళవారం తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా కుటుంబసభ్యులతో పూజలు జరిపించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ బికె వెంకటేశులు,ఎఇఒ లోకేష్,ఏపిఆర్ఒ రవిలు వేదపండితులతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆలయంలో నిర్వహించే మహిమాన్విత పూజలను జరిపించుకున్న వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆలయ ప్రాధాన్యతను, నిర్మాణం క్రమాన్ని అడిగి తెలుసుకున్నారు.ఆయన అడిగిన ప్రతి సమాచారం ఇఒ బికె వెంకటేశు అందించారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులతో వేద ఆశీర్వచనాలతో పాటు స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను ఇఒ బికె వెంకటేశు అందించారు.స్వాగతం పలికిన వారిలో ఆలయ ధర్మకర్తల మండలి ప్రత్యేకాహ్వానితులు వెంకటరమణనాయుడు ఉన్నారు. ఏర్పాట్లను ఆలయ ఎఇఒ విద్యాసాగర్రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్ లు పర్యవేక్షించారు.

# భారీ ఊరట

>> దేశంలో ఎక్కడా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయొద్దని ఆదేశించింది. 2,873 నేరచరిత్ర కలిగిన వారిపై మాత్రం ఎఫ్ఐఆర్‌లు రిజిస్ట్రేషన్‌పై పోలీసులకు స్వేచ్ఛనిచ్చింది. ఇక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నష్టపరిహారం చెల్లింపులపై విధివిధానాలు రూపొందించాలని సూచించింది. విధివిధానాలు రూపొందించిన మూడు నెలల్లోగా కేంద్రప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఇరుపక్షాల మధ్య కుదిరిన అవగాహనకు కట్టుబడి ఉండాలనే షరతుకి లోబడి ఆర్టికల్ 142 కింద ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసినట్లు స్పష్టం చేసింది. కేసులు కొట్టేయడంతో సెప్టెంబర్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న నిరసన మార్చ్‌ను రద్దు చేస్తున్నట్లు సిజెపి ప్రకటించింది. సెప్టెంబర్ 5న చేపట్టాల్సిన నిరసన పిలుపును ఉపసంహరించుకున్నట్లు సిజెపి ప్రతినిధులు తెలిపారు.

# గోదావరి తీరానికి అభివృద్ధి హారతి

>> చేపడతారు. రూ.10 కోట్లతో.. పుష్కరాలకు వచ్చే భక్తులకు రక్షిత తాగునీటి సదుపాయాలు కల్పించనున్నారు. గోదావరి పరివా హక ప్రాంతంలోని రాజోలు, పి.గన్నవరం, రామచంద్రపురం, రంపచోడవరం, ఆచంట, నరసాపురం, పాలకొల్లు తదితర నియోజక వర్గాల్లో గ్రామాల నుంచి పుష్కర ఘాట్లకు వెళ్లే మార్గాల్లో బిటి, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. అవసరమైన చోట గ్రామాల్లో అంతర్గత రహదారులను కూడా అభివృద్ధి చేయనున్నారు. గోదావరి పుష్కరాలను కేవలం రాజమహేంద్రవరం వంటి ప్రధాన కేంద్రాలకే పరిమితం చేయకుండా, పవిత్ర నదీ పరివాహక ప్రాంతంలోని ప్రతి గ్రామంలో భక్తులు పుష్కర స్నానాలు, పూజలు, పితృదేవతలకు తర్పణాలు నిర్వహించుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపడుతున్నారు.

**ప్రతి పుష్కర ఘాట్‌లో రక్షిత మంచినీటి సదుపాయాలు..**

గ్రామీణ రహదారులతో పాటు ప్రతి పుష్కర ఘాట్‌లో రక్షి త తాగునీటి సరఫరా బాధ్యతలను కూడా గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ద్వారా చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పవన్ కళ్యాణ్ రూ.7 కోట్ల వ్యయంతో రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గ పరిధిలోని మునికూడలిని మోడల్ పుష్కర పంచాయతీగా అభివృద్ధి చేస్తున్నారు. సప్త ఋషి ఘాట్‌కు సకల హంగులు కల్పించే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో సిసి రహదారుల నిర్మాణం, టవర్ లైట్ల ఏర్పాటు, మునికూడలి గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్లు, ఇంకుడు గుంతల నిర్మాణం, పుష్కర ఘాట్ల వద్ద మరుగుదొడ్ల నిర్మాణం వంటి పనులు పూర్తికావస్తున్నాయి.

**ఎపిపిసిబి నిధులతో సమగ్ర అభివృద్ధి..**

కాలుష్య నియంత్రణ మండలి ద్వారా కేటాయించిన రూ.100 కోట్లను ఆయా జిల్లాల నుంచి అందిన ప్రతిపాదనల ఆధారంగా ప్రాధాన్య క్రమంలో వినియోగించనున్నారు. పోలవరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధిలో ప్రతిపాదిత అభివృద్ధి పనుల కోసం ఈ నిధులను వినియోగించి గోదావరి పుష్కరాలను మరింత సౌకర్యవంతంగా, పరిశుభ్రంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నారు.

# మత్స్యకారుల భద్రత సంక్షేమమే లక్ష్యం

## పొన్నపల్లిలో మత్స్యకారులతో సిఎం చంద్రబాబు



మంగళవారం పొన్నపల్లి మత్స్యకారులతో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**నరసాపురం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం పర్యటించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ చేశారు. వేటకు వెళ్లే ఫెర్రీ పాయింట్‌కు ముఖ్యమంత్రి మొదట చేరుకున్నారు. పడవల వద్ద కూర్చున్న మత్స్యకారులతో ముచ్చటించారు. తిరుమని స్వామి అనే మత్స్యకారునికి స్వయంగా సిఎం పింఛను సొమ్మును అందజేశారు. వారి కుటుంబాల యోగక్షేమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వేట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సిఎం అడిగి తెలుసుకున్నారు. సముద్రంలో మత్స్యకారులు గల్లంతవుతున్న ఘటనలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దాదాపు 20 రోజుల పాటు సముద్రంలో కనిపించకుండా పోయిన కోనసీమకు చెందిన మత్స్యకారులను సురక్షి తంగా తిరిగి తీసుకురావడంలో కోస్ట్‌గార్డ్, నేవీ, కేంద్ర మెరైన్ విభాగాల సహకారం తీసుకున్న విషయాన్ని సిఎం చంద్రబాబు వారికి వివరించారు. మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును సిఎం చంద్రబాబు వారిని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సేవలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల ఆర్థిక సాయం వేట నిషేధ సమయంలో తమను ఆదుకుంటోందని మత్స్యకారులు సిఎంకు తెలిపారు. ఈ సమయంలోనే తమతో పాటు పడవలోకి రావాలని ఓ మత్స్యకారుడు సిఎంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మత్స్యకారులతో కలిసి బోటులో ప్రయాణించారు. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? ఎన్ని గంటలు సముద్రంలో ఉండాలి? ఆ సమయంలో భోజనం ఎలా చేస్తారు? వంటి విషయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. పొన్నపల్లి ఏటిగట్టు సమస్యను పుష్కర రేవుల సమస్యలను స్వామి సిఎం దృష్టికి తెచ్చారు. మత్స్యకారుల కుటుంబాల గురించి కూడా మాట్లాడారు

# 'సర్' గడువు పొడిగింపు

>> చింది. అలాగే షెడ్యూల్‌లో చేసిన మార్పులపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి సూచించింది. ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. పేరులో తప్పులు, చిరునామా మార్పులు లేదా ఇతర వివరాల్లో సమస్యలు ఉంటే నిర్ణీత గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించి సవరించుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# ఉత్తరాంధ్రలో గోదారమ్మ పరవళ్లు

>> ఎడమ కాలువ నిర్మాణం కోసం ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం రూ.4,192 కోట్ల ఖర్చు చేసింది. పోలవరం ఎడమ కాలువ ద్వారా ప్రవహిస్తున్న గోదావరి జలాలు ఈ జిల్లాల్లో ఉన్న పంపా, తాండవ, వరాహా, శారద నదుల్ని దాటుకుని, ఏలేరు కాలువ, తూర్పు కనుమలపై సంక్లిష్టమైన నిర్మాణాల మీదుగా ఉత్తరాంధ్రకు చేరుకోనున్నాయి. పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో భాగంగా వివిధ నదీ ప్రవాహాల వద్ద సైఫన్లు, అక్విడెక్టులను జలవనరుల శాఖ నిర్మించింది. ఈ నదుల ప్రవాహానికి కొన్ని చోట్ల ఎగువన, ఇంకొన్ని చోట్ల ప్రవాహానికి దిగువ నుంచి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణం జరిగింది. ఏలేరు నది బెడ్ లెవల్‌కు దిగువన గోదావరి జలాలను తరలించేందుకు సైఫన్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. పంపా నది ఎగువ నుంచి అక్విడక్ట్ నిర్మించి పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలకు ఇంజనీర్లు మార్గం సుగమం చేశారు. పంపా నదిపై అక్విడెక్ట్ నిర్మాణానికి 30 మీటర్ల లోతు వరకు 312 పైల్స్‌తో పునాదుల వేసి అక్విడెక్ట్ ను నిర్మించారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 6 వెంట్లతో 447 మీటర్ల పొడవున అక్విడక్టు నిర్మాణం జరిగింది. ప్రస్తుతం ఎడమ కాల్వ ద్వారా విడుదల చేస్తున్న గోదావరి జలాలతో అనకాపల్లి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. పాయకరావుపేట అక్విడెక్టు నుంచి సీఎం విడుదల చేయనున్న జలాలు అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జలవనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరగనుంది.

# మాజీ డి.సిఎం రాజన్నదొర కారును చుట్టిముట్టిన పోలీసులు

## ఉద్రిక్త వాతావరణంలో మాజీ ఉపముఖ్యమంత్రి హౌస్ అరెస్ట్

**సాలూరు, సెప్టెంబరు1 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా మారికవలస గురుకుల పాఠశాల అక్కడే కొనసాగించాలని గిరిజన విద్యార్థి తల్లిదండ్రులు చేస్తున్న పోరుబాటకు సంఘీభావం తెలిపేందుకు సాలూరు నుండి బయలుదేరిన మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర కారును మంగళవారం ఉదయం పోలీసులు చుట్టు ముట్టారు. అలాగే ముందుకు వెళ్లనివ్వకుండా కారును అడ్డగించడంతో రాజన్నదొర సీరియస్ అయ్యారు. గిరిజన బిడ్డలకు అన్యాయం జరుగుతుందని శాంతి యుతంగా మారికవలస వెళుతున్న నన్ను అడ్డుకోవడం స్వేచ్ఛను అలాగే నిరసన కార్యక్రమం తెలిపే హక్కును హరించడమే అని పోలీసులతో వాదించి కారును ముందుకి కదిలించారు. మరల మినిస్టర్ సంధ్యారాణి ఇంటిముందు మాజీ డిప్యూటీ సిఎం రాజన్నదొర కారును పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాగే పోలీసులకు ఎంత చెప్పినా వినకపోవడంతో నన్ను అరెస్టు చేయండి లేదంటే ముందుకు పోనీయండి అని రాజన్నదొర ఆగ్రహించారు. ఈ డ్రామా మధ్య ఎట్టకేలకు పోలీసులు మాజీ డిప్యూటీ సిఎంను హౌస్ అరెస్టు చేయడంతో చేసేదిలేక రాజన్నదొర తన నివాసం వద్ద ఉండిపోవాల్సి వచ్చింది.

# క్లోరోక్విన్ మాత్రలు

>> లకు కూడా మాత్రలను పంపిణీ చేశారు. అయితే సాయంత్రం ఐదు గంటల ప్రాంతం నుంచి మాత్రలు తీసుకున్న విద్యార్థులు అస్వస్థతకు గురవుతుండటంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. పరిస్థితి విషమంగా ఉన్న ఏడేళ్ల చిన్నారి జమీనా ను తొలుత లక్ష్మీ మ్మపురం పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చిన్నారి మృతి చెందినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న అధికారులు హుటాహుటిన గొల్లగుప్ప గ్రామానికి చేరుకున్నారు. గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో అస్వస్థతకు గురైన విద్యార్థులను ట్రాక్టర్ల సహాయంతో ప్రధాన రహదారి వరకు తరలించి, అక్కడి నుంచి అంబులెన్సుల ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నారు.

పాఠశాలలోని మొత్తం 28 మంది విద్యార్థుల్లో ఒకరు మృతి చెందగా, మరో 27 మంది అస్వస్థతకు గురైనట్లు సమాచారం. రాత్రి 9 గంటల సమయంలో ఒక అంబులెన్స్‌లో ఏడుగురు విద్యార్థులను భద్రాచలం తరలించగా, మరో అంబులెన్స్‌లో మరో నలుగురిని తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 14 మంది చిన్నారులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా మిగిలినవారని లక్ష్మీ మ్మపురం పిహెచ్‌సిలో వైద్య సేవలు కొనసాగి స్తున్నారు. క్లోరోక్విన్ మాత్రలు తీసుకున్న తర్వాతే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారా? లేక మరేదైనా కారణమా? అన్నది వైద్యుల పరీక్షలు, అధికారుల విచారణలో తేలాల్సి ఉంది. జరిగిన ఘటనపై తక్షణమే స్పందించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్ అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయడంతో పాటు ఆ గ్రామానికి హుటాహుటిన అధికారులు అందరిని పంపించి, అస్వస్థకు గురైన వారందరినీ ఆసుపత్రికి తరలించేలా చర్యలుచేపట్టి జరిగిన ఘటనపై ఆరా తీస్తున్నారు.

# 100% అక్షరాస్యత

>> పెరిగి 82.1శాతానికి చేరుకుంది, 2027 సెప్టెంబరు నాటికి నూరుశాతం అక్షరాస్యత సాధన దిశగా పనిచేయాలని మంత్రి కోరారు. 2027 మార్చినాటికి మరో 25 లక్షలమందిని, సెప్టెంబరు నాటికి మిగిలిన 27 లక్షలమంది అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు చెప్పారు. ఇందుకోసం 11 ప్రభుత్వశాఖల సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, పెద్దఎత్తున ప్రజలను చైతన్యవంతం చేయాలని మంత్రి సూచించారు. ఈ యేడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించామని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా అన్నారు. గత యేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో సుమారు 10వేల అడ్మిషన్లు పెరిగాయని తెలిపారు. సంకల్ప్ అకడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్ కింద వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా క్లాసులు నిర్వహించేలా రూట్ మ్యాప్ రూపొందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈ యేడాది తల్లికి వందనం పథకం ద్వారా ఇప్పటికే రూ.1051 కోట్ల మేర ఆర్థిక సాయం అందించగా, మొదటి సంవత్సరం విద్యార్థులకు త్వరలో అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించి నూరుశాతం అపార్ ఐడి ఇంటిగ్రేషన్ చేపట్టేలా చర్యలు తీసుకో వాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

**బడిబయట చిన్నారులను పాఠశాలల్లో చేర్చేలా చర్యలు**

పాఠశాల విద్యపై మంత్రి లోకేష్ సమీక్షిస్తూ... బడిఈడు పిల్లలందరినీ ట్రాక్ చేసి పాఠశాలల్లో చేర్పించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటికీ బడిబయట ఉన్న 1,64,821 మంది పిల్లలను పూర్తిస్థాయిలో పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు చొరవచూపాలని స్పష్టంచేశారు. పాఠశాల విద్య డైరక్టర్ తమీమ్ అన్సారియామాట్లాడుతూ ఈ యేడాది 33వేలమంది బడిబయట ఉన్న చిన్నారులను స్కూళ్లలో చేర్పించామని, మిగిలిన వారి వివరాలను కూడా లీప్ యాప్‌ద్వారా ప్రధానోపాధ్యాయులకు పంపించామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా టీచర్ అటెండెన్స్ గణనీయంగాపెరిగిందని, ప్రస్తుతం ఉపాధ్యాయుల హాజరు శాతం 98.97శాతంగా ఉన్నట్లుచెప్పారు. విద్యార్థుల హాజరు శాతాన్ని 85.41 శాతంగా ఉందని, దీనిని కూడా పెంచేందుకు కృషిచేయాలని మంత్రి కోరారు.

# వారం - వర్జ్యం

**02-09-2026, బుధవారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**శ్రావణం మాసం, దక్షిణాయణం,**
**వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె**
తి.పంచమి ఉ.6.12, షష్ఠి తె.4.25
న.భరణి రా.1.41
వర్జ్యం ఉ.11.53 - మ.1.25
దు.ఉ.11.42-మ.12.32
రాహు. మ.12.00-సా.1.30
శుభ ఉ.5.00-ఉ.6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభించి విజయం సాధిస్తారు. పనుల్లో పురోగతి సాధిస్తారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో సన్నిహితుల సహాయం పొందుతారు. తగాదాలకు దూరంగా వుండండి.

**మిథునం :** ఆర్థిక పరిస్థితిలో ప్రోత్సాహం లభిస్తుంది. బంధువులతో ఏర్పడిన మాట పట్టింపులు పరిష్కరించుకుంటారు.

**కర్కాటకం :** శ్రమ ఫలిస్తుంది. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఉద్యోగ, వివాహ యత్నాలు కలిసివచ్చే కాలం.

**సింహం :** పనులలో ఎదురైన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి. ప్రయాణాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

**కన్య :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం :** విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం :** దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కుంభం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. సంతానం నుండి శుభవార్తలు.

**మీనం :** ఉద్యోగ, వివాహయత్నాలు, సాగిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 1,36,326 పోలింగ్ స్టేషన్లు

>> హైకోర్టులో తాజాగా వేసిన కేసులు, వైఎస్సార్సీపీ సర్కార్‌లో పంచాయతీలను నగర పంచాయతీలుగా ఉన్నతీకరించడం, పంచాయతీలు సమీప పుర, నగరపాలక సంస్థల్లో విలీనానికి వ్యతిరేకంగా వేసిన కేసులు కొలిక్కి వచ్చాక మరో 62 నగరాలు, పట్టణాల్లోనూ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తారు.స్థానిక సంస్థల ఎన్నికలకు అదనంగా 1.50 లక్షల బ్యాలట్ బాక్సుల కోసం తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా లేఖలు రాశారు. ఆంధ్రప్రదేశ్‌లో 50వేలకు పైగా బ్యాలట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయి. ఒకే నెలలో స్థానికసంస్థలకు వరుసగా ఎన్నికలు నిర్వహించాలంటే 2 లక్షల వరకు బాక్సులు అవసరమని అంచనా.

# రాష్ట్రంలో 2.82 కోట్ల మందికి ఎన్‌సిడి పరీక్షలు

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా 2.82 కోట్ల మందికి అసంక్రమిక వ్యాధుల (ఎన్‌సిడి) పరీక్షలు పూర్తయ్యాయి. ఎన్‌సిడి సర్వేల ద్వారా ఇప్పటివరకు 59.29 లక్షల బిపి, 48.15 లక్షల మధుమేహం కేసులను వైద్యశాఖ గుర్తించింది. గిరిజనుల జీవనశైలి కారణంగా అల్లూరి జిల్లాలో అత్యల్ప కేసులు నమోదయ్యాయి. ఈ సర్వే వివరాలను అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు నివేదించారు.

# కర్నూల్లో ఉగ్రవాది అరెస్ట్

>> ఆ మేరకు ఇంటెలిజెన్స్ అధికారులు నూర్ మహమ్మద్‌పై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. దీంతో నూర్ మహమ్మద్ తరచుగా ఉగ్రవాద సంస్థలకు చెందిన వ్యక్తులతో ఫోన్లో సంభాషిస్తున్నట్లు గుర్తించారు. ఆ మేరకు అతనికి సంబంధించిన ఇతర వివరాలను గోప్యంగా సేకరించి.. అతనికి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ అధికారులు నిర్ధారించుకున్నారు. దీంతో మంగళవారం మధ్యాహ్నం కర్నూలు నగర శివారులలోని గొందిపర్ల ప్రాంతానికి చేరుకున్న కౌంటర్ ఇంటెలిజెన్స్ బృందం పథకం ప్రకారం నూరు మొహమ్మద్‌ను ఒక్కసారిగా పట్టుకున్నారు. ఎలాంటి అలజడి లేకుండా.. ఎలాంటి ఇబ్బంది లేకుండా అతని అరెస్టు జరిగిపోయింది. అతనిని కర్నూల్ నుంచి హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. కాగా ఇంటిలిజెన్స్ అధికారులు హైదరాబాదులో వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా కర్నూలు జిల్లా పోలీసు విభాగంలోనూ కౌంటర్ ఇంటెలిజెన్స్‌తో పాటు ఇతర నిఘా విభాగాలు పనిచేస్తున్నాయి. వారు ఎవరు కూడా సదరు నూర్ మొహమ్మద్ గురించిన సమాచారం తెలుసుకోలేకపోవడం గమనార్హం. ఏది ఏమైనా కర్నూల్‌లో ఉగ్రవాది అరెస్ట్ తీవ్ర కలకలం రేపింది.

# ఒకే మాటపై ఉందాం

>> యుద్ధాలు, ఘర్షణలపైనా మోడీ స్పందించారు. యుద్ధభూమిలో సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించదని అన్నారు. అన్ని వివాదాలను చర్చలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. మార్కెట్లను కల పడం, వాణిజ్యాన్ని సులభతరం చేయడం, కొత్త అభివృద్ధి అవకాశాలు కల్పించే ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని తెలిపారు. అయితే కనెక్టివిటీ పేరుతో చేపట్టే ఏ ప్రాజెక్టు అయినా ప్రతి దేశం సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. ఎస్‌సిఒసహకారం వల్ల సాధారణ ప్రజలకు నేరుగా ప్రయోజనం కలగాలని మోడీఅన్నారు. సదస్సు సందర్భంగా ప్రధాని మోడీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షి క సమావేశం నిర్వహించారు. ఇక ఈ సదస్సు సందర్భంగా జరిగిన గ్రూప్ ఫొటోలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడటం, పలకరించడం కనిపించింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా అక్కడే ఉన్నప్పటికీ.. మోడీ, షరీఫ్ మధ్య ప్రత్యేకంగా సమావేశం జరగలేదు. కనీసం కంటి చూపునకు కూడా నోచుకోలేకపోవడం విశేషం.

# ప్రభుత్వ సేవలన్నీ ఇక ఆన్‌లైన్

## ఇక ఎపివన్ యాప్‌ను తెస్తున్నాం: ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్

**విజయవాడ, సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** పౌరులకు ప్రభుత్వం అందించాల్సిన సేవలన్నీ కూడా ఎలాంటి అంతరాయం లేకుండా ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉండేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ లక్ష్యం దిశగా ప్రభుత్వ అధికారులు పనిచేయాలని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజిఎస్) సిఇఒ ప్రఖర్ జైన్ సూచించారు. ప్రభుత్వం కొత్తగా రూపొందిస్తున్న ఎపిఒన్ మొబైల్ అప్లికేషన్ యాప్ వినియోగంపై అధికారుల్లో అవగాహన కల్పించడం కోసం వివిధ శాఖల అధికారులతో ఆర్టీజిఎస్ రెండు రోజులు వర్క్‌షాపు (కార్యశాల) నిర్వహిస్తోంది. మంగళవారం ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్ ఈ వర్క్‌షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సేవల కోసం ప్రజలెవ్వరూ కూడా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగకుండా అన్ని సేవలను ప్రజలు తాము ఉన్నచోటు నుంచే పొందేలా చేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్టీజి శాఖ మంత్రి నారా లోకేష్ మార్గదర్శనంలో ఆర్టీజిఎస్ తీసుకొచ్చిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రజాదరణ పొందిందన్నారు. ఇందులో ఇప్పటికే వెయ్యికిపైగా సేవలను ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. దీంతో పాటు ఇప్పుడు ప్రజలకు ఒక మొబైల్ అప్లికేషన్ యాప్ కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజలు తమకు కావాల్సిన అన్ని సేవలను ఎలాంటి అంతరాయం లేకుండా, అడ్డంకులు లేకుండా సులభంగా పొందేలా దీన్ని తీసుకొచ్చామన్నారు. గతంలో ఒక సర్టిఫికెట్ పొందాలన్నా, ఒక కరెంటు కనెక్షన్ పొందాలన్నా మంజూరు చేసే పద్దతులు ఎంతో సంక్లిష్టంగా ఉండేవని, ఇప్పుడు ఆ పాత పద్దతులకు స్వస్తి పలికి టెక్నాలజీ వినియోగంతో ప్రజలకు సేవలను సరళతరం, సులభతరం చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
2-9-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 214 పేజీలు: 16 వెల: 6.50


రాష్ట్రంలో 2.82 కోట్ల మందికి
**ఎస్‌సిడి పరీక్షలు**
2లో
ప్రభుత్వ సేవలన్నీ ఇక ఆన్‌లైన్

# డెల్టా ఆధునీకరణే ధ్యేయం

**కృష్ణా-గోదావరి తరహాలో భవిష్యత్తులో కావేరి అనుసంధానం**

నరసాపురంలో ఆక్వా వర్సిటీని దేశంలోనే నం.1 చేస్తా

కాళీపట్నం భూముల సమస్య పరిష్కరిస్తా

అభివృద్ధిని చూసి ఓర్వలేని గొడ్డలి పార్టీ

మొగల్తూరు సభలో సిఎం చంద్రబాబు



మంగళవారం మొగల్తూరులో జరిగిన సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**నరసాపురం (మొగల్తూరు) సెప్టెంబరు 1, ప్రభాత వార్త :** రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతుంటే గొడ్డలిపార్టీ నాయకులు ఓర్వలేక అడ్డంగా మాట్లాడుతారని చివరకు నిలువునా దొరుకుతారని వారి తీరు కుక్క తోక వంకర మాదిరిగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. డిఎస్సీపై చేసిన విమర్శలను తిప్పికొడుతూ విశాఖలో జరిగిన ఉద్యమంతో బంగాళా ఖాతంలో ఆ పార్టీని కలుపుతామని చివరగా ఉపాధ్యాయులు హెచ్చరించడం జరిగిందన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఇదే రోజున 31 సంవత్సరాల క్రితం ప్రమాణ స్వీకారం చేశానని ఈ నాలుగున్నర దశాబ్దాల ప్రస్థానంలో తనకు ఉన్న సంకల్పం దృఢ సంకల్పంగా మారాలనేదే ఏకైక లక్ష్యం పనిచేశానన్నారు. నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు వై జంక్షన్ వద్ద మంగళవారం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాల్లోనూ 1,50,000 కోట్లు సంక్షేమ కార్యక్రమానికి ఖర్చు పెట్టడం జరిగిందని ఈనిధులతో మూడు పోలవరం ప్రాజెక్టు నిర్మించవచ్చని అయితే పేదరిక నిర్మూలనకు సంక్షేమ కార్యక్రమాలు కూడా ఎంతో అవసరం అన్నారు. కావాలని ఎవరు పేదరికంలో పుట్టరని ఆర్థిక అసమానతలు పోగొట్టడం >>2

## ఎమ్మెల్యే అన్నిట్లో మైనస్

### ఇది ఆమోదయోగ్యం కాదు: నాయకర్‌కు సిఎం ఝలక్

**నరసాపురం సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** మొగల్తూరు లో జరిగిన ప్రజా వేదిక సభలో చివరగా సిఎం చంద్రబాబు నియోజకవర్గం పనితీరుపై వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే పనితీరు పట్ల పెదవి విరిచారు. ఎమ్మెల్యే గారు మీరు మీ ఆఫీసరు పనితీరు బాగాలేదు జిల్లా బాగుంది మీరు మాత్రం అన్నిటిల్లోనూ మైనస్. 25 పాజిటివ్ 23 మైనస్ అలాగే ఆగస్టులోకూడా 21 పాజిటివ్ 20 మైనస్ దీన్ని మార్చుకోవాలి అని హెచ్చరించారు. మోడల్ ఆఫీసర్ కు కూడా చురకండించారు.నాయకర్ పనితీరు విశ్లేషిస్తున్నప్పుడు సభికులు చప్పట్లు కొట్టడంతో అదిగో వాళ్ళు కూడా చప్పట్లుకొడుతున్నారు అంటూ చమత్కరించారు. నాయకర్ పై చేసిన విమర్శలను ప్రతిపక్ష నేతలు పెద్ద ఎత్తున యూట్యూబ్ సోషల్ మీడియాలో వైరల్ చేశారు. గత వారం రోజుల నుండి ఎండన పడి ఎమ్మెల్యే నాయకర్ చేసిన శ్రమంతా సీఎం చంద్రబాబు విమర్శతో నీరుగారిపోయింది. జిల్లా బాగుంది కానీ నరసాపురం నియోజవర్గం పనితీరే బాగోలేదు అన్నారు.

## ఉత్తరాంధ్రలో గోదారమ్మ పరవళ్లు

- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకు గోదావరి జలాలు
- నాలుగు నదుల్ని దాటుకుంటూ.. తూర్పు కనుమల్లోకి గోదావరి
- 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్ష మందికి తాగునీరు అందేలా ప్రణాళిక
- వచ్చే యేడాది విశాఖ వరకు..అప్పై ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం
- నేడు పాయకరావుపేటలో గోదావరి జలాలకు సిఎం చంద్రబాబు జల హారతి

**విజయవాడ, సెప్టెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా గోదారమ్మ ఉత్తరాంధ్రవైపు పరుగులు పెట్టనుంది. నాలుగు నదుల్ని దాటుకుంటూ తూర్పు కనుమల్లో దారి చేసుకుంటూ గోదారి ఉత్తరాంధ్ర ప్రాంతానికి కదలి రానుంది. రేపు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చిన గోదావరి జలాలకు హారతి ఇచ్చి స్వాగతం పలకనున్నారు. కాలువపై నిర్మించిన రెగ్యులేటర్‌ను ఆన్ చేసి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు విడిచి పెట్టనున్నారు. రేపు మధ్యాహ్నం 2.20 గంటలకు పాయకరావుపేటకు చేరుకోనున్న ముఖ్యమంత్రి, పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే జలాలకు జల హారతి ఇచ్చి నీటిని విడుదల చేయనున్నారు. అనంతరం సమీపంలోనే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ ఏడాదిలోనే అనకాపల్లికి గోదావరి నీళ్ల తీసుకెళ్తామని సంకల్పం చేసిన సీఎం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ నీటిని విడుదల చేయనున్నారు. ప్రస్తుతం ఎడమ ప్రధాన కాలువ ద్వారా విడిచి పెడుతున్న నీటి ద్వారా మొత్తం నాలుగు జిల్లాల పరిధిలోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. 5.23 లక్షల మంది దాహార్తి తీరనుంది. >>2

## పంచాయతి ఎన్నికలకు 1,36,326 పోలింగ్ స్టేషన్లు

### మొత్తం 13,278 గ్రామ పంచాయతీలున్నాయి: ఎస్ఇసి అనిల్ చంద్ర పునేఠా

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు దిశలో రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్వరంగాన్ని సిద్ధం చేసుకుంటుంది, ఈ క్రమంలోనే ఎపిలో పంచాయతీ ఎన్నికలకు 1,36,326 పోలింగ్ స్టేషన్లు గుర్తించినట్టు ఎస్ఇసి అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు. మొత్తం గ్రామపంచాయతీలు 13,278 ఉన్నాయని వివరించారు. అందులో వార్డులు 1,33,128 ఉన్నట్లు తెలిపారు. అన్ని జిల్లాలలోనూ సమగ్రంగా జిల్లా కలెక్టర్లు పోలింగ్ స్టేషన్లు నిర్ణయించారని చెప్పారు. వీటిపై జిల్లాలో అన్ని స్థాయిల్లో ఆగస్టు 23 నుంచి 26 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు తీసుకున్నారని, తుదిగా ఈ సంఖ్య నిర్ణయించినట్టు అనిల్ చంద్ర పునేఠా వివరించారు. మరోవైపు సమగ్ర ఓటర్ల నమోదు ప్రత్యేక జాబితా (సర్) ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ప్రతి పంచాయతీలో ఇంటింటా సర్వే పూర్తి చేసి ఎస్సీ, ఎస్టీ, బిసి ఓటర్ల గుర్తింపు, పోలింగ్ కేంద్రాల జాబితా తయారీ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా కీలక పోలింగ్ కేంద్రాల జాబితా తయారీని పూర్తి చేశారు. గరిష్ఠంగా 650 మంది ఓటర్లను మించకుండా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు.ఈ మేరకు పోలింగ్ స్టేషన్ల గుర్తింపు ప్రక్రియను వివిధ జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పూర్తి చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించారు. 61 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో డివిజన్లు, వార్డుల వారీగా ఓటర్ల జాబితాల తయారీ ప్రక్రియ మొదలైంది. సెప్టెంబర్ 3న తుది జాబితాలు ప్రకటిస్తారు. రిజర్వేషన్లు ప్రకటించేందుకు అవసరమైన ఎస్సీ, ఎస్టీ, బిసిల వివరాలను వాటిలో నుంచి గుర్తించనున్నారు. అదేవిధంగా డివిజన్లు, వార్డుల పునర్విభజనపై >>2

## గోదావరి తీరానికి అభివృద్ధి హారతి



మరో రూ.100 కోట్లు మంజూరు చేయించిన డి.సిఎం పవన్ కళ్యాణ్

గ్రామీణ రహదారులు, తాగు నీటి సదుపాయాల కల్పనకు నిధులు

రూ.90 కోట్ల పంచాయతీరాజ్ నిధులతో ఏడు నియోజకవర్గాల్లో రహదారుల అభివృద్ధి

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** 'స్వచ్ఛ గోదావరి - పవిత్ర పుష్కరాలు' అనే థీమ్‌తో గోదావరి నది పరివాహక ప్రాంతంలోని గ్రామాల్లో ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి పవన్‌కల్యాణ్ ముందుకు తీసుకెళ్తున్నారు. గోదావరి పుష్కరాల సందర్భంగా మూడు జిల్లాల పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం పంచాయతీరాజ్, గ్రామీణ తాగు నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖలద్వారా రూ.100 కోట్ల నిధులను విడుదల చేశారు.ఈ మేరకు డి.సిఎం కార్యాలయం నుంచి ఒక సమాచార ప్రకటన విడుదల చేసారు గతంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఎపిపిసిబి) ద్వారా విడుదల చేసిన రూ.100 కోట్లకు ఇవి అదనం.ఈ నిధులతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, పోలవరం ప్రాంతాల పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో రూ. 90 కోట్లతో 111 పనులను చేపట్టనున్నారు. వీటి ద్వారా సుమారు 141 కిలోమీటర్ల మేర సిసి, బిటి రహదారుల నిర్మాణం >>2

## ఇక 100% అక్షరాస్యత

అక్షరాంధ్రలో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం

బడి బయట పిల్లలను లోనికి తేవాలి

మధ్యాహ్న భోజనంపై ఫీడ్‌బ్యాక్ అందించండి

పాఠశాల, ఇంటర్ విద్యపై మంత్రి లోకేష్ సమీక్ష


మంగళవారం ఉండవల్లిలో పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత యేడాది చేపట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. ఉద్యమంలా పనిచేసి వచ్చే యేడాది సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అధికారులంతా కలసికట్టుగా కృషిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం చేశారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్‌మాట్లాడుతూ 2024నాటికి రాష్ట్రంలో అక్షరాస్యత శాతం దేశంలోనే అట్టడుగున కేవలం 72.6శాతం ఉండగా, గత యేడాదిగా కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల కారణంగా 25లక్షల మంది అక్షరాస్యులుగా మారారు, ఒక్క యేడాదిలో ఇంత భారీగా అక్షరాస్యత సాధించడంపై ఎపి కృషిని కేంద్రప్రభుత్వం అభినందించినట్లు అధికారులు తెలుపగా, మంత్రి లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన వయోజన విద్యపరీక్షాఫలితాల్లో 10శాతం >>2

## వికటించిన క్లోరోక్విన్ మాత్రలు

ఏడేళ్ల చిన్నారి మృతి, 27 మంది విద్యార్థులకు అస్వస్థత

మన్యంలో కలకలం

**చింతూరు, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త:** క్లోరోక్విన్ మాత్రలు వికటించి ఒక విద్యార్థిని మృతి చెందగా మరో 27 మంది విద్యార్థులు అశ్వత్థకు గురైన విషాద ఘటన ఇది. పోలవరం జిల్లా ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీ పరిధిలోని గొల్లగుప్ప గ్రామంలో మలేరియా నివారణకు సంబంధించిన క్లోరోక్విన్ మాత్రలు తీసుకున్న అనంతరం విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన మంగళవారం సాయంత్రం మన్యంలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో ఏడేళ్ల చిన్నారి జమీనా మృతి చెందగా, మరో 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం.గత వారం రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన ఒకరు మలేరియతో మృతి చెందారు. దాంతో అప్రమత్తం అయిన వైద్య ఆరోగ్య శాఖ గొల్లగుప్ప గ్రామంలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు.గ్రామస్తులతో పాటు పాఠశాల విద్యార్థులకు కూడా మలేరియా నిర్ధారణ కోసం రక్త నమూనాలు సేకరించడంతో పాటు విద్యార్థులకు మలేరియా నివారణ మాత్రలు మింగించారు. మొత్తం 75మంది మాత్రలు తీసుకున్నారు. గ్రామస్తు >>2


మంగళవారం బిష్కెక్ షాంఘై సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

## ఒకే మాటపై ఉందాం

ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలొద్దు

షాంఘై సదస్సులో ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ స్ట్రాంగ్ వార్నింగ్

**చర్చలు, దౌత్యం ద్వారానే వివాదాలకు పరిష్కారం**

**బిష్కెక్, సెప్టెంబర్ 1:** ఉగ్రవాదంపై భారత్ మరోసారి తన వైఖరిని స్పష్టం చేసింది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) 26వ శిఖరాగ్ర సమావేశంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదంపై గట్టి సందేశం ఇచ్చారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ తీవ్రమైన అంశంపై అన్ని దేశాలు ఒకే గొంతుతో మాట్లాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని తమ విధానంలో భాగంగా ఉపయోగించే దేశాలతో పాటు ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు కూడా గట్టి సందేశం ఇవ్వాలని అన్నారు. ఉగ్రవాదానికి నిధులు అందించడం, యువతను ఉగ్రవాదంవైపు మళ్లించడం, నియామకాలు చేపట్టడం, ఉగ్రవాదులకు సురక్షిత స్థావరాలు కల్పించడం వంటి మొత్తం వ్యవస్థను కూల్చివేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ తదితర దేశాల అధినేతలు హాజరయ్యారు. అయితే మోడీ తన ప్రసంగంలో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. అయినప్పటికీ ఉగ్రవాదులకు ఆశ్రయం, మద్దతు ఇచ్చే దేశాలకు స్పష్టమైన సందేశం ఇవ్వాలని అన్నారు. అలాగే, ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న >>2

## 'సర్' గడువు పొడిగింపు

10వ తేదీ దాకా అభ్యంతరాల దాఖిలుకు అవకాశం

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం గడువు పొడిగించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి చేసిన అభ్యర్థన మేరకు ఎస్ఐఆర్ షెడ్యూల్‌లో కీలక మార్పులు చేసింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితాపై క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖలుకు సెప్టెంబరు 10వ తేదీ వరకు అవకాశం కల్పించింది. ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోయినా ఈ గడువులోగా క్లెయిమ్‌లు, అభ్యంతరాలు దాఖలు చేయవచ్చని అధికారులు తెలిపారు. అందిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరించేందుకు అక్టోబర్ 5వ తేదీ వరకు గడువు ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అక్టోబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. దీంతో రాష్ట్రంలోని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఈ తేదీలు మారాయి. సవరించిన ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను వెంటనే రాష్ట్ర గెజిట్‌లో ప్రచురించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం >>2



## సిజెపి నిరసనకారులకు భారీ ఊరట

ఎఫ్ఐఆర్‌లు కొట్టేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు1:** ఢిల్లీలోని జంతర్‌మంతర్‌కు నిరసన తెలిపేందుకు వచ్చిన యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్టికల్ 142 కింద కేసులు రద్దు చేసినట్లు న్యాయస్థానం తెలిపింది. జులై 20 నుంచి 25 మధ్య జరిగిన సిజెపి నిరసనల్లో నమోదైన ఎఫ్ఆర్‌లు అన్నింటిని రద్దు చేసింది. జులై 20నుంచి 25 మధ్య జరిగిన సిజెపి నిరసనపై >>2

## కర్నూల్లో ఉగ్రవాది అరెస్ట్

**స్లీపర్ సెల్‌గా అనుమానించిన కౌంటర్ ఇంటెలిజెన్స్!**

కర్నూలు పోలీసులకు సమాచారం శూన్యం

**కర్నూలు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** కర్నూలు నగర శివారులలో ఒక ఉగ్రవాదిని కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం అరెస్టు చేసింది. ఉగ్రవాద సంస్థకు చెందిన స్లీపర్ సెల్స్ అనే అనుమానంతో అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. అయితే కొన్ని నెలలుగా సదరు వ్యక్తి కర్నూలు శివారులలో నివాసం ఉంటున్నప్పటికీ.. స్థానిక పోలీసులకు ఎలాంటి అనుమానం రాకపోవడం గమనార్హం. వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదులోని జమ్మిగూడా ప్రాంతానికి చెందిన నూర్ మొహమ్మద్ కొన్ని నెలలుగా కర్నూలు శివారులలోని గొందిపర్లలో ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ విభాగంలో పనికికుదిరాడు. అప్పటినుంచి కర్నూలు శివార్లలోని ఈ.తాండ్రపాడులో ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నాడు. ఈక్రమంలో కర్నూలు నగరానికి చెందిన చాలా మందితో సంబంధాలు నేరిపినట్లు అనుమానాలు ఉన్నాయి. కాగా హైదరాబాద్ కేంద్రంగా కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం ఉగ్రవాద సంస్థలపై నిఘా పెట్టడం తెలిసిందే. అదే క్రమంలో వారి నిఘాలో నూర్ మహమ్మద్ వివరాలు తెలిశాయి. >>2

2-9Pg8exHMWNJQE.qxd:2-9Pg8exHMWNJQE.qxd 1/1/02 6:32 AM Page 1



# ఒకే వేదికపై భారత్, పాక్ ప్రధానులు

- షాంఘై సదస్సులో దేశాధినేతలతో ప్రధాని మోడీ గ్రూప్ ఫొటో - దాయాది చిల్లర చేష్ట.. గ్రూప్ ఫొటోలో మోడీని క్రాప్ చేసిన పాక్ - షెహబాజ్ షరీఫ్‌తో ఉన్న పూర్తి ఫొటోను పంచుకున్న భారత్



**బిష్కెక్, సెప్టెంబర్ 1:** భారత్ - పాకిస్థాన్ ప్రధాన మంత్రులు నరేంద్రమోడీ, షెహబాజ్ షరీఫ్ కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతున్న 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు వేదికగా కలుసుకున్నారు. అయితే, ముఖాముఖీ కాదు, ఈ ప్రాంతీయ కూటమి కీలక చర్చల్లో భాగంగా ఇతర దేశాధినేతలతో కలిసి గ్రూప్ ఫొటోగ్రాఫ్‌లో పాల్గొన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇతర దేశాల నేతలతో కలిసి ఒకే వేదికపై ఫొటోలకు పోజిచ్చారు. అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ తన సంకుచిత మనస్తత్వాన్ని మరోసారి చాటుకుంది. షాంఘై సహకార సంస్థ దేశాధినేతల శిఖరాగ్ర సమావేశం సందర్భంగా తీసిన సామూహిక గ్రూప్ ఫొటో నుంచి భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రాన్ని తొలగించి (క్రాప్ చేసి) ఆ దేశం ప్రచురించింది. ఈ ఫొటోను పాకిస్థాన్ ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఓ) తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పంచుకునే క్రమంలో, అందులో ఉన్న భారత ప్రధాని మోడీని కత్తిరించి పక్కనపెట్టింది. కేవలం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇతర నేతలు ఉన్న భాగాన్ని మాత్రమే ప్రచురించింది. ఈ చర్యపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు, భారత్ మాత్రం ఈ విషయంలో ఎంతో హుందాగా వ్యవహరించింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో సహా నేతలందరూ ఉన్న పూర్తి ఫొటోను అధికారికంగా విడుదల చేసింది. ఈ రెండు ఫొటోలను పోలుస్తూ నెటిజన్లు పాకిస్థాన్ తీరుపై మండిపడుతున్నారు. ఇది పాక్ ప్రదర్శించిన సంకుచిత వైఖరి అని, వారి దిగజారుడు మనస్తత్వానికి ఇది నిదర్శనమని సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు భారీ ఊరట

## కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడేందుకు హైకోర్టు అనుమతి



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 1:** అవినీతి సంబంధిత కేసుల్లో జైలుశిక్ష అనుభవిస్తోన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీకి భారీ ఊరట లభించింది. రావల్పిండిలోని అడియాలా కారాగారంలో ఉన్న ఈ ఇద్దరిని జైలులో ఒంటరిగా నిర్బంధించకుండా చూడాలని అధికారులను ఇస్లామాబాద్ హైకోర్టు ఆదేశించింది. నిబంధనలకు అనుగుణంగా ఇమ్రాన్‌ను కుటుంబసభ్యులు కలిసేందుకు అనుమతించాలని, తన కుమారులతో ఆయన టెలిఫోనలో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేయాలని తెలిపింది. ఇమ్రాన్‌ఖాన్, బుష్రాబీబీలను జైలులో ఒంటరిగా నిర్బంధించారని ఆరోపిస్తూ.. కుటుంబసభ్యులు వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు ఆగస్టు 6న తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం దాన్ని వెలువరించింది. ఇమ్రాన్‌ఖాన్‌కు రోజూ వార్తాపత్రికలు, పుస్తకాలు ఇవ్వాలని, వైద్య సౌకర్యాలు అందేలా చూడాలని సూచించింది. కోర్టు ఉత్తర్వుల అమలుపై 15 రోజుల్లోగా నివేదికను సమర్పించాలని అడియాలా జైలు సూపరింటెండెంట్‌కు ఆదేశాలు జారీ చేసింది. 2023 ఆగస్టు నుంచి ఇమ్రాన్‌ఖాన్ జైల్లోనే ఉన్నారు. కుటుంబసభ్యులను కలవనీయకుండా, తగిన వైద్య సేవలు అందనీయకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఆయన మద్దతుదారులు, బంధువులు పదేపదే ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను ప్రభుత్వం ఖండిస్తూ వస్తోంది. ఇటీవల పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో వైద్యపరీక్షల అనంతరం ఇమ్రాన్‌ను తిరిగి జైలుకు తరలించింది. అల్ షిఫా ఆస్పత్రి డాక్టర్ల సమక్షంలో వైద్యపరీక్షలు నిర్వహించామని, ఆయన ఆరోగ్యంగా ఉన్నట్లు తేలిందని ప్రకటించింది.

# మరిన్ని ఎస్400 క్షిపణుల సమీకరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్1:** భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్400 ట్రయంఫ్ క్షిపణి గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. ఈనేపథ్యంలో 'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎస్400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది.

# పెరుగుతున్న సముద్ర మట్టాలు

- తీరప్రాంతాలకు పెనుప్రమాదం: ఐక్యరాజ్యసమితి హెచ్చరిక

**జెనీవా, సెప్టెంబర్ 1:** వాతావరణ మార్పులకు తోడు సముద్ర మట్టాలు వేగంగా పెరుగు తుండటంతో తీర ప్రాంతాలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఐక్యరాజ్య సమితి హెచ్చరించింది. భారత్‌లోని కోల్‌కతా, ముంబై నగరాలతో పాటు దక్షిణాసియాలోని దాదాపు 1.4 కోట్లకు పైగా ప్రజలు తమ ఇళ్లను, నివాసాలను కోల్పోయే తీవ్ర ప్రమాదంలో ఉన్నారని పేర్కొంది. ఐరాస సెక్రటరీ జనరల్ సమర్పించిన 'సముద్ర మట్టాల పెరుగుదల- ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాల్లు' అనే నివేదికలో ఈ విషయాలను వెల్లడించారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో ఏటా సగటున 4.7 మిమీ చొప్పున పెరిగిన సముద్ర మట్టం, 2024లో ఏకంగా 5.9 మి.మీ పెరిగి నూతన రికార్డును నమోదు చేసిందని నివేదికలో తెలిపారు. ఈ తీవ్రమైన వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి దీర్ఘ కాలిక ప్రణాళికలు, ముందస్తు జాగ్రత్తలు, తగినన్ని నిధులను సమ కూర్చుకోవాలని సభ్య దేశాలకు ఐక్యరాజ్య సమితి పిలుపునిచ్చింది. మానవ తప్పిదాల వల్ల జరుగు తున్న గ్లోబల్ వార్మింగ్, గ్లేసియర్లు కరగడం, మహాసముద్రాలు వేడెక్కడం వల్ల చరిత్రలో ఎన్నడూ లేనంత వేగంగా సముద్ర మట్టాలు పెరుగుతున్నాయని ఐరాస స్పష్టం చేసింది. దీంతో దక్షిణాసియాలోని లోతట్టు డెల్టా ప్రాంతా లైన కోల్‌కతా, ముంబై, ఢాకా నగరాల్లో జలాలు ముంచెత్తడం వల్ల 1.4 కోట్ల మంది నిరాశ్రయులయ్యే ప్రమాదం ఉందన్నారు.

# రైతు ఇంటికి సిఎం విజయ్



**చెన్నై, సెప్టెంబర్ 1:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన పర్యటనలో ఒక రైతు కుటుంబానికి అనూహ్య రీతిలో ఆశ్చర్యాన్ని కలిగించారు. మంగళవారం సేలం జిల్లాలో పర్యటించిన ఆయన, ఒక గ్రామంలో ఆకస్మికంగా ఆగి స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఒక వృద్ధురాలు చూపిన ఆత్మీయతకు ముగ్ధుడైన ఆయన, తాను ధరించిన కళ్లజోడును ఆమెకు బహుమతిగా అందించి అందరినీ ఆశ్చర్యపరిచారు. సేలం జిల్లాలోని మెట్టూరు డ్యామ్ గేట్లను తెరిచి, సాగునీటిని విడుదల చేసే క్రమంలో ముఖ్యమంత్రి విజయ్ అక్కడికి చేరుకున్నారు. కార్యక్రమం ముగించుకుని చెన్నైకి తిరుగుప్రయాణమైన ఆయన, మార్గమధ్యలోని చిన్నకావూరు గ్రామం వద్ద తన కాన్వాయ్‌ను నిలిపివేశారు. నేరుగా రామస్వామి అనే రైతు నివాసానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పలకరించారు. ముఖ్యమంత్రి స్వయంగా తమ ఇంటికి రావడంతో ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఒక వృద్ధురాలు ముఖ్యమంత్రిని చూడగానే అమితానందానికి లోనయ్యారు. ఆత్మీయంగా ఆయన్ను ఆలింగనం చేసుకుని, చేతిని గట్టిగా పట్టుకుని తన అనురాగాన్ని చాటుకున్నారు. అనంతరం తన పెరట్లోని తోటను ఆయనకు చూపించారు. ఆమె అభిమానానికి చలించిన విజయ్, తక్షణమే తాను ధరించిన కళ్లజోడును తీసి ఆమెకు బహుమతిగా ఇచ్చారు. ఆ తర్వాత గ్రామంలోని వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేసి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, విజయ్ ఆ బామ్మకు బహూకరించిన సన్ గ్లాసులు వరల్డ్ క్లాస్ సంస్థ 'క్రిస్టియన్ డయోర్' తయారు చేసినవి. వీటి ధర రూ.50 వేలకు పైనే ఉంటుంది.

# ఉక్రెయిన్‌పై రష్యా వైమానిక దాడి భారతీయుడు సహా 12 మంది మృతి



**కీవ్, సెప్టెంబరు 1:** రష్యా మరోసారి ఉక్రెయిన్‌పై భారీ వైమానిక దాడికి పాల్ప డింది. మంగళవారం తెల్లవారుజామున కీవ్ సహా పలు ప్రాంతాలపై బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులతోపాటు డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోగా.. మృతుల్లో ఒక భారతీయుడు ఉన్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. మరో 18 మందికిపైగా తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. వీరిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. మొత్తం 218 డ్రోన్లు, బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను రష్యా ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వాయుసేన వెల్లడించింది. వీటిలో దాదాపు మూడో వంతు జెట్ ఇంజియణన కలిగిన డ్రోన్లు ఉన్నట్లు తెలిపింది. ఈ దాడిలో కీవ్‌లోని నివాస భవనాలు, రైల్వే సదుపాయాలు దెబ్బతిన్నాయి. బోరిస్‌పిల్‌లో ఐదు అంతస్తుల భవనం దెబ్బతినడంతో అధికారులు ఖాళీ చేయించారు. దాడి అనంతరం కీవ్, చుట్టుపక్కల ప్రాంతాల్లో దాదాపు 350 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. రష్యా దాడులతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో రవాణా, మౌలిక వసతులు దెబ్బతిన్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. పౌరుల ప్రాణాలను కాపాడేందుకు మరిన్ని బాలిస్టిక్ క్షిపణి నిరోధక వ్యవస్థలు తమకు అవసరమని ఆయన అంతర్జాతీయ సమాజాన్ని కోరారు.



# ఎయిర్‌ఫోర్స్‌లో శక్తి శర్మ రికార్డు

- ఎయిర్ వైస్ మార్షల్ ర్యాంక్ సాధించిన తొలి మహిళా ఆఫీసర్‌గా గుర్తింపు

**కోల్‌కతా, సెప్టెంబర్ 1:** భారత వైమానిక దళంలో ఓ చరిత్రాత్మక ఘట్టం నమోదైంది. నాన్‌మెడికల్ విభాగంలో 'ఎయిర్ వైస్ మార్షల్' ర్యాంక్‌ను సాధించిన మొదటి మహిళా అధికారిణిగా శక్తి శర్మ చరిత్ర సృష్టించారు. మంగళవారం ఆమె ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో 'అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ (ఎడ్యుకేషన్)'గా అధికార బాధ్యతలు స్వీకరించారు. 1994 జూన్ 18న భారత వైమానిక దళానికి చెందిన ఎడ్యుకేషన్ బ్రాంచ్‌లో శక్తి శర్మ అధికారిణిగా విధుల్లో చేరారు. దాదాపు ముప్పై యేళ్లకు పైగా విశిష్ట సేవలు అందించిన ఆమె ట్రెనింగ్ సెంటర్లు, ఫీల్డ్ స్టేషన్లు, కమాండ్ హెడ్‌క్వార్టర్స్‌తో పాటు ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఐఐటీ కాన్పూర్, పుణె యూనివర్సిటీలలో డిఫెన్స్ సహకారాన్ని పెంచేలా 'ఐఎఫ్ చైర్స్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయడంలో శక్తి శర్మ ప్రముఖ పాత్ర పోషించారు. అంతేకాదు, సైనిక దళాల చరిత్రలోనే ఒక సైనిక స్కూల్‌కు కమాండింగ్ ఆఫీసర్‌గా (కపూర్తలా సైనిక స్కూల్ ప్రిన్సిపాల్‌గా) వ్యవహరించిన తొలి మహిళా అధికారిణిగా కూడా ఆమె రికార్డు సాధించారు.

# ఒకే ఇంట్లో 24 మృతదేహాలు నేపాల్‌లో ఎటుచూసినా విషాదమే



ఆ బిల్డింగ్ ఓ హోటల్ లేదా గెస్ట్ హౌస్ అయి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

**ఖాట్మండ్, సెప్టెంబర్ 1:** నేపాల్‌లో బురదతో కూడిన వరద విలయం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే శక్తివంతమైన ఆ బురద ధాటికి అనేక ఇండ్లు ధ్వంసం అయ్యాయి. ఆ శిథిలాల్లో చిక్కుకున్న వారిని రక్షిస్తున్నారు. కొన్ని ఇండ్లల్లో మృతదేహాలను వెలికి తీస్తున్నారు. నువాకోట్ జిల్లాలో తీవ్ర విషాద ఘటన జరిగింది. బిదుర్ మున్సిపాల్టీలోని బేత్రావతి వద్ద ఓ ఇంట్లో 24 మంది మృతదేహాలను బయటకు తీశారు. హెలికాప్టర్ల సహాయంతో నేపాల్ ఆర్మీ గాలింపు చర్యలు చేపడుతున్నది. అయితే వరద ప్రభావానికి గురైన ఓ ఇంటిని పరిశీలిస్తున్న సమయంలో ఆ ఇంట్లో అనూహ్య రీతిలో 24 మంది శవాలను గుర్తించారు. ఈ విషయాన్ని ఆ జిల్లా ఎస్పీ బిపిన్ రెజ్మీ ధ్రువీకరించారు. ప్రస్తుతం ఆ ఇంట్లో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతదేహాల తుది సంఖ్య తర్వాత వెల్లడించనున్నట్లు తెలిపారు. అయితే ఆ ఇళ్లు ఎవరికి చెందినదో తెలియదు. దాని యజమాని ఎవరో తెలియదు. స్థానిక అధికారుల సమాచారం కోసం ఎదురుచూస్తున్నారు. బహుశా ఆ బిల్డింగ్ ఓ హోటల్ లేదా గెస్ట్ హౌస్ అయి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## నేపాల్ విపత్తును ముందే పసిగట్టిన 'నైసర్' శాటిలైట్

నేపాల్‌లో ఇటీవల సంభవించిన ఘోర విపత్తు నేపథ్యంలో, ఇస్రో-నాసా సంయుక్తంగా రూపొందించిన ఖినైసర్ఖి ఉపగ్రహం పనితీరుపై వచ్చిన విమర్శలు నిరాధారమని తేలింది. విపత్తును ముందుగా హెచ్చరించడంలో ఈ శక్తిమంతమైన శాటిలైట్ విఫలమైందన్న ఆరోపణలను తాజా విశ్లేషణలు పటాపంచలు చేశాయి. విపత్తు సంభవించడానికి కొన్ని వారాల ముందే నైసర్ స్పష్టమైన హెచ్చరిక సంకేతాలను పంపిందని వెల్లడైంది.

చైనాలోని చాంగాన్ యూనివర్సిటీకి చెందిన పరిశోధక విద్యార్థి జెన్‌షియాంగ్ లియు, నైసర్ చిత్రాలను విశ్లేషించి ఈ కీలక విషయాలను వెల్లడించాడు. విపత్తు సంభవించడానికి కొన్ని వారాల ముందే ప్రమాదకర ప్రాంతంలోని పర్వత వాలులో భారీ మార్పులు చోటుచేసుకున్నట్లు అతడు గుర్తించాడు. అక్కడి మంచు, రాతి పొరలు తీవ్ర ఒత్తిడికి గురై, ఆ ప్రాంతం ఏకంగా కొన్ని మీటర్ల మేర పక్కకు జరిగినట్లు తేలింది.

ఈ కదలికలు ఒకేచోట కేంద్రీకృతం కావడం, రాబోయే కొండచరియల విపత్తుకు స్పష్టమైన సంకేతమని లియు తన విశ్లేషణలో పేర్కొన్నాడు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) సంయుక్తంగా ఈ 'నైసర్' (నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్) ఉపగ్రహాన్ని అభివృద్ధి చేశాయి. ప్రకృతి వైపరీత్యాలను ముందే గుర్తించి, హెచ్చరికలు జారీ చేసే లక్ష్యంతో దీన్ని గత ఏడాదే ప్రయోగించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భూ పరిశీలన ఉపగ్రహాల్లో ఒకటి. మేఘాలు, వర్షం, పొగమంచు వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ పగలు, రాత్రి తేడా లేకుండా స్పష్టమైన చిత్రాలను తీయగల రెండు సింథటిక్ అపెర్చర్ రాడార్లను (ఎల్‌బ్యాండ్, ఎస్‌బ్యాండ్) కలిగి ఉన్న తొలి శాటిలైట్ ఇదే.

ఈ వివరాల ప్రకారం, నైసర్ తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించిందని, విపత్తుకు సంబంధించిన కీలక సమాచారాన్ని ముందే అందించిందని స్పష్టమవుతోంది.

అయితే, ఆ సంకేతాలను సరైన సమయంలో విశ్లేషించి, తక్షణమే రక్షణ చర్యలు చేపట్టడంలోనే అసలు సవాలు ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## కళ్లెదుటే ప్రళయం

- ప్రాణభయంతో పరుగులు, కిందపడ్డా ఆగని ఫోన్ రికార్డింగ్!

**ఖాట్మండ్, సెప్టెంబర్ 1:** నేపాల్‌లో సంభవించిన భారీ వరద బీభత్సానికి సంబంధించిన ఒక హృదయవిదారక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బురద నీటి ప్రళయం వేగంగా దూసుకొస్తుండగా, ఒక వ్యక్తి దాన్ని తన ఫోన్‌లో చిత్రీకరిస్తూ ప్రాణభయంతో పరుగులు తీయడం ఈ వీడియోలో కనిపిస్తుంది. అతను కిందపడిపోయినా, ఫోన్ మాత్రం రికార్డింగ్ ఆపకుండా అక్కడి భయానక వాతావరణాన్ని రికార్డ్ చేస్తూనే ఉంది. ఈ వీడియో ప్రారంభంలో, కొందరు వ్యక్తులు ఒక వరద కాలువ సమీపంలోని పొదల వద్ద నిలబడి ఉండగా, బురద నీటి ప్రవాహం గోడలా దూసుకురావడం కనిపిస్తుంది. ప్రమాదాన్ని పసిగట్టిన వారు ఒక్కసారిగా భయంతో పరుగులు తీశారు. కెమెరా వేగంగా కదులుతూ, వారు చెట్లు, పొదల గుండా పరుగెత్తిన దృశ్యాలను రికార్డ్ చేసింది. చివరకు ఆ ఫోన్ కిందపడిపోయి, రాతి నేలను చూపిస్తూ రికార్డింగ్ కొనసాగించింది.

ఈ వీడియోలో ఉన్నవారు వరదలో కొట్టుకుపోయి చనిపోయారని, వారి చివరి క్షణాలను ఈ ఫోన్ రికార్డ్ చేసిందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ వీడియో ప్రామాణికతను గానీ, ఇది ఎక్కడ జరిగిందనే విషయాన్ని గానీ స్వతంత్రంగా ధ్రువీకరించలేమని పలు మీడియా సంస్థలు పేర్కొన్నాయి. వీడియోలో ఎవరైనా వరదలో కొట్టుకుపోయినట్లు స్పష్టంగా కనిపించకపోవడం గమనార్హం.

# రష్యా సైన్యంలో భారతీయుల రిక్రూట్‌మెంట్

## 227 మంది చేరగా 51 మంది మృతి : కేంద్రం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** రష్యా సాయుధ బలగాల్లో చేరిన భారతీయ పౌరులకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని విదేశాంగ మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్‌మిస్రీ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇప్పటివరకు లభించిన నిర్ధారిత సమాచారం ప్రకారం మొత్తం 227 మంది భారతీయ పౌరులు రష్యా ఆర్మీలో రిక్రూట్ అయ్యారని తెలిపారు. అయితే తీవ్రదిగ్భ్రాంతికరంగా వారిలో 51 మంది ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. ఇక మిగిలిన వారిని సురక్షితంగా రప్పించేందుకు రష్యా ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**139 మంది డిశ్చార్జ్..**

**బాధితుల కోసం నిరంతర యత్నాలు**

విదేశాంగ కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్మీలో చేరిన 227 మందిలో ఇప్పటికే 139 మంది భారత పౌరులు సేవల నుంచి విడుదలయ్యారు. మిగిలిన వారిని కూడా వీలైనంత త్వరగా విడుదల చేసి, వారి కుటుంబాల వద్దకు క్షేమంగా చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది.

మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ఈ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రష్యన్ అధికార యంత్రాంగంతో మాట్లాడి తుది ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దౌత్య మార్గాల ద్వారా ఈ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కిర్గిజిస్థాన్‌లోని బిష్కెక్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఓ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య కీలక భేటీ జరిగింది. ఈ సమావేశంలో విదేశాంగ కార్యదర్శి మిస్రీ మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. గత సదస్సు సందర్భంగా భారతదేశంలో నిర్వహించిన 'రష్యన్ ఇంపోర్టర్స్ ఫోరమ్' విజయ వంత మైందని, రాబోయే వార్షిక సమ్మిట్ వేళ రష్యాలో 'ఇండియన్ ఎక్స్‌పోర్టర్స్ ఫోరమ్'ను నిర్వహించ బోతున్నామని ఆయన వివరించారు. దీనిపై అధ్యక్షుడు పుతిన్ కూడా సానుకూలంగా స్పందిస్తూ.. భారతీయ ఎగుమతిదారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు రష్యా వేదికను కల్పిస్తుందని హామీ ఇచ్చారని చెప్పారు.

# సంక్షిప్త వార్తలు

## ధ్వంసమైన జైషే స్థావరం పునరుద్ధరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:** ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన జైషే మహ్మద్ (జెఇఎం) ప్రధాన కార్యాలయాన్ని పాకిస్థాన్ మళ్లీ పునరుద్ధరించినట్లు భారత నిఘా వర్గాలు తెలిపాయి. బహావల్‌పూర్‌లోని 'మర్కజ్ సుభానల్లా' కేంద్రం పునర్నిర్మాణానికి పాక్ అధికారులు సుమారు రూ.25 కోట్ల పాకిస్థానీ కరెన్సీ కేటాయించినట్లు వెల్లడించాయి. గతేడాది మేలో ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సాయుధ బలగాలు ఈ స్థావరంపై దాడి చేశాయి. స్థావరంలో కార్యకలాపాలు మళ్లీ మొదలైనప్పటికీ జెఇఎం నేతలకు పాక్ అధికారులు పలు ఆంక్షలు విధించినట్లు సమాచారం.

## మమత మేనకోడలు అనుమానాస్పద మృతి



**కోల్‌కతా, సెప్టెంబర్ 1:** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ మేనకోడలు బిర్భూమ్ జిల్లాలో అనుమానాస్పద రీతిలో మృతి చెందారు. 28యేళ్ల బృష్టి ముఖర్జీ ఘటక్ మృతదేహాన్ని రామ్‌పూర్‌హాట్‌లోని ఆమె ఇంట్లో పోలీసులు మంగళవారం గుర్తించారు. ఇంటి రెండో అంతస్తులోని ఓ గదిలో మధ్యాహ్నం మృతదేహం కనిపించడం కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని రామ్‌పూర్‌హాట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పోస్టుమార్టం నిర్వహించనున్నారు. ఆమె మృతికి గల కారణం ఇంకా స్పష్టంగా తెలియలేదని పోలీసు అధికారి తెలిపారు.

## పాక్‌లో పురాతన ఆలయం కూల్చివేత

**ఇస్లామాబాద్, సెప్టెంబర్ 1:** పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో శతాబ్ద కాలం నాటి చరిత్ర కలిగిన ఒక హిందూ దేవాలయాన్ని కూల్చివేసిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నరోవల్ నగరం పరిధిలోని సిరాజ్ గ్రామంలో ఆగస్టు 21న ఈ సంఘటన చోటుచేసుకుంది. సమీపంలోని ఒక మదర్సా విస్తరణ కోసమే ఈ ఆలయాన్ని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని మైనారిటీ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. పాకిస్థాన్ మసీహా మిల్లత్ పార్టీ (పిఎంఎంపి) ఈ విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. కొందరు వ్యక్తుల పథకం ప్రకారం ఈ ఆలయ నిర్మాణాన్ని కూల్చివేశారని ఆ పార్టీ చైర్మన్ అస్లాం పర్వేజ్ సహోత్రా ఆరోపించారు.

## పిఎన్‌బిలో నకిలీ నోట్ల కలకలం

**సహారన్‌పూర్, సెప్టెంబర్ 1:** పంజాబ్ నేషనల్ బ్యాంక్(పిఎన్‌బి)లో భారీగా నకిలీ నోట్లు బయటపడ్డాయి. ఉత్తర్‌ప్రదేశ్ సహారన్‌పూర్‌లోని పిఎన్‌బి కరెన్సీ చెస్ట్‌లో సుమారు రూ.7.40 కోట్ల విలువైన నకిలీ కరెన్సీ నోట్లు ఉన్నట్లు ఆడిట్‌లో తేలినట్టు తెలుస్తోంది. బ్యాంకు భద్రతా వ్యవస్థను దాటి నకిలీ నోట్లు కరెన్సీ చెస్ట్‌లోకి ఎలా వచ్చాయనే విషయం కలకలం రేపుతోంది. కరెన్సీ చెస్ట్‌లో భద్రపరిచిన అసలు నోట్లను మాయం చేసి, వాటి స్థానంలో నకిలీ నోట్లను ఉంచినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌కు బెదిరింపు లేఖ




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1:** కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధినేత చిరాగ్ పాస్వాన్‌కు బెదిరింపు లేఖ వచ్చింది. పోస్ట్ ద్వారా వచ్చిన ఆ లేఖలో సంతకం కూడా లేదు. 'కరుడుగట్టిన ఉగ్రవాదులు త్వరలోనే నిన్ను హత్య చేస్తార్తు' అని హెచ్చరించినట్లు కేంద్ర మంత్రి కార్యాలయం మంగళవారం వెల్లడించింది. ఈ లేఖలో రెండు మొబైల్ నంబర్లను కూడా పేర్కొన్నారు.

ఈ బెదిరింపు లేఖపై కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ అదనపు ప్రైవేట్ కార్యదర్శి ఆలోక్ కుమార్ కేంద్ర హోంశాఖ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు.

2-9Pg5exHMNWJQEGBP.qxd:2-9Pg5exHMNWJQEGBP.qxd 1/1/02 6:25 AM Page 1



## తిరుమల సమాచారం



### తిరుమలలో జలాశయాల డ్యామ్‌ల పటిష్టతపై ఆరా

### వారంరోజుల్లో పనులు పూర్తికావాలి: టిటిడి అదనపు ఇఒ చౌదరి

**తిరుమల,సెప్టెంబరు1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల డ్యామ్‌ల పటిష్టతపై, నీటి నిల్వలపై టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సమీక్షించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, ఇంజనీరింగ్ పనులు వారంరోజుల్లో పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు మరో రెండు వారాల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంజినీరింగ్ పనుల పురోగతిపై చౌదరి మంగళవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. తిరుమలలోని సుధర్మ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమీక్షలో సివిల్, ఎలక్ట్రికల్, వాటర్ వర్క్స్ తదితర విభాగాలకు సంబంధించిన పనుల పురోగతిని పరిశీలించారు. టిటిడి ఇన్‌ఛార్జి సిఇ మనోహరం ఇంజినీరింగ్ పనుల పురోగతిని అదనపు ఇఒకు వివరించారు. శ్రీవారి ఆలయం, మాడ వీధులు, గ్యాలరీల్లో వైట్‌వాషింగ్, పెయింటింగ్, బారికేడింగ్, మరమ్మతులు, అభివృద్ధి పనులు, పుష్కరిణి గ్రిల్స్ పునరుద్ధరణ, వాహనాల ఫిట్‌నెస్, వివిధ డ్యామ్‌లలో నీటి నిల్వల స్థాయి,విద్యుత్ అలంకరణ, వివిధ విశ్రాంతి భవనాల్లో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ తదితర పనులు దాదాపు పూర్తయ్యాయని, మరికొన్ని పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల నాటికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సివిల్ ఇంజినీరింగ్ పనులన్నింటినీ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అదనపు ఇఒ అధికారులను ఆదేశించారు. అనంతరం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న వేంకటేశ్వర మ్యూజియానికి సంబంధించిన పనుల పురోగతిని ఆయన సమీక్షి ంచారు. ఈ సమావేశంలో ఎస్ఇలు వేణుగోపాల్, వెంకటేశ్వర్లు, ఇఇలు శ్రీనివాసులు, సుధాకర్, డిఇ చంద్రశేఖర్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



### అంతామంచి జరగాలని వేడుకున్నా

### తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా

**తిరుమల,సెప్టెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అంతామంచి జరగాలని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్ల తెలిపారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలిసి ఆయన శ్రీవారి అష్టదళపాదపద్మారాధనసేవలో పాల్గొని అనంతరం స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



### 18నుండి 20వరకు కొండకు ద్విచక్రవాహనాలు నిషేధం

**తిరుమల,సెప్టెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఈనెల 15వతేదీ నుండి జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు ముందురోజునుండి 48గంటలు పాటు ద్విచక్రవాహనాలు నిషేధం అమలు చేస్తున్నారు. దేవదేవుని బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు సెప్టెంబర్ 19వతేదీ శనివారం రాత్రి అత్యంత విశిష్టమైన గరుడసేవకు భక్తులు దేశంనలుమూలల నుండి విచ్చేస్తారు. అంతేగాక తిరుపతి పరిసరాల ప్రజలు కూడా భారీగా తరలివస్తారు. దీన్ని దృష్టిలో వుంచుకుని భద్రతను కట్టుదిట్టం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 18వతేదీరాత్రి 9గంటల నుండి 20వతేదీ ఉదయం 6 గంటల వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలు టిటిడి పూర్తిగా నిషేధించింది. తిరుమల,తిరుపతి స్థానికులు,భక్తులు సహకరించాలని కోరారు.



### కళాకారుల ప్రతిభకు పట్టం

### నాదనీరాజనంకోసం ఎంపికలో పారదర్శకత

**తిరుమల,సెప్టెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి పాదాలచెంత తిరుమల ఆలయం ఎదురుగా భక్తితో నృత్యం,పదసంకీర్తన,నీరాజనం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు విచ్చేసే కళాకారుల ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసేందుకు టిటిడి ఎస్వీబిసి ఛైర్మన్ బి.శ్రీధర్‌వర్మ కసరత్తు చేపట్టారు. పూర్తిస్థాయిలో ఆలయం ముందు నాదనీరాజనం వేదికపై పాల్గొనే కళాకారులను పారదర్శకతతో ఎంపికచేయాలని కమిటీకి సూచించారు. ఎస్వీబిసి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్‌వర్మ తొలిసారిగా నాదనీరాజనం కార్యక్రమానికి పాల్గొనే కళాకారుల కళాబృందాల ఎంపికపై పూర్తిస్థాయిలో అవగాహనతో ఛానల్ సాంకేతిక నిపుణులతో మంగళవారం సమావేశమయ్యారు. కళా, సాంస్కృతిక రంగాల్లో నిపుణులైన ఎంపిక కమిటీ సభ్యులు ఈ సమావేశంలో ఎస్వీబిసికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. కళాబృందాలు పంపిన వీడియోలను వీక్షి ంచి, వారి ప్రతిభ, ప్రదర్శన స్థాయి, కార్యక్రమానికి అనుకూలతను పరిశీలించారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో నాదనీరాజనం కార్యక్రమంలో ప్రదర్శనలు ఇవ్వనున్న కళాబృందాలను కమిటీ ఎంపిక చేసింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కళాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, వివిధ విభాగాల మధ్య సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ ఎంపిక కమిటీలో సభ్యులు ఎస్వీబిసి ఛైర్మన్, బి. శ్రీధర్ వర్మ ,వయోలిన్ విద్వాం సురాలు పద్మశ్రీ కన్యాకుమారి అవసరాల , భరతనాట్యం కళాకారిణి పద్మశ్రీ ఆనంద శంకర్ జయంత్, కూచిపూడి కళాకారుడు వేదాంతం రాధేశ్యామ్ , ముడిగొండన్ ఎస్.ఎన్. రమేష్ – వీణ విద్వాంసుడు, కైవల్య కుమార్ గురవ్ – హిందుస్తానీ శాస్త్రీయ గాయకుడు,,నందకిశోర్ కపోటే – కథక్ కళాకారుడు, ఎస్వీ మ్యూజిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్వీబిసి కన్వీనర్ వ్యవహరిస్తారు. సమావేశం అనంతరం వివిధ కళా రంగాల్లో నిపుణులైన సెలెక్షన్ కమిటీ సభ్యులను ఎస్విబిసి ఛైర్మన్ బి శ్రీధర్ వర్మ శాలువాలతో,శ్రీవారి ప్రసాదాలతో సత్కరించారు.

### అంచనాలకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

## ఆగస్టు నెల కానుకల రాబడి రూ.138కోట్లు

**తిరుమల,సెప్టెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకు రెట్టింపుగా, స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డు సృష్టిస్తోంది. జులై నెలలో తిరుమలకు చేరుకున్న భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించిన కానుకలు 134.12కోట్లు రూపాయలు కాగా గడచిన ఆగస్టు నెలలో 137.44కోట్లు రూపాయలు ఆదాయం లభించడం టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఈ ఏడాది మార్చినెలనుండి ఆగస్టువరకు వడ్డీకాసుల వెంకన్నకు చేకూరిన ఆదాయం వరుసగా పరిశీలిస్తే కోటాదిమంది హిందు భక్తులు దేశవిదేశాల్లో స్థిరపడిన వాళ్ళంతా ఏడుకొండలకు చేరుకుని తమ ఇష్ట దైవాన్ని, కులదైవాన్ని దర్శించుకోవడం అర్థమవుతుంది. ఈ ఏడాది మేనెలలో వెంకన్న హుండీద్వారా ఖజానాకు 114కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, జూన్‌లో 125కోట్లు, జులై నెలలో 134.12కోట్లు, ఆగస్టునెలలో 137.44 కోట్లు రూపాయలు ఇలా వరుసగా నాలుగునెలలు వందకోట్లురూపాయలు పైగానే దాటి రికార్డు స్థాయిలో నమోదైంది. ఆగస్టు నెలలో కూడా 24.56 లక్షలమంది వరకు భక్తులు తిరుమలకు



చేరుకుని వెంకన్నను దర్శించుకోగా కానుకల ద్వారా హుండీకి ఆదాయం 138కోట్లు రూపాయలు లభించడం ప్రత్యేకత. గడచిన ఆగస్టు నెలలో 18వతేదీ 6.12కోట్లు రికార్డుస్థాయిలో హుండీ ఆదాయం చేకూరింది. ఇక 10వతేదీ 5.36కోట్లు, 5న 5.46కోట్లు, 19న 4.94 కోట్లు, 9న 4.59కోట్లు ఇలా సరాసరి రోజువారీగా 4 కోట్ల రూపాయలు వరకు కానుకల ద్వారా హుండీకి చేరింది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 25లక్షలమంది వరకు ఉంటుండగా,ఆ భక్తులు సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.ప్రస్తుత సెప్టెంబర్‌మాసంలో కూడా దేవదేవుని సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో భక్తులు భారీగా చేరుకునే అవకాశం వుంది. హుండీ కానుకలు మరింత రెట్టింపయ్యే అవకాశం ఉందని టిటిడి వర్గాలు అంచనావేస్తున్నాయి.

**రెట్టింపవుతున్న శ్రీవారి భక్తులు :** కోట్లాదిమంది భక్తుల ఇలవేల్పుగా కీర్తింపబడుతున్న ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు సరాసరి నెలవారీగా 23లక్షలమందివరకు భక్తులు వస్తున్నారు. రోజురోజుకూ భక్తుల సంఖ్య రెట్టింపవుతూ దాని ప్రభావం హుండీపై కూడా గణనీయంగా చూపుతోంది. సాధారణరోజులు, వారాంతపు తేడా లేకుండా సరాసరి 70వేలమందిపైగా భక్తులు తిరుమలకు వస్తున్నారు. రోజువారీగా భక్తుల సంఖ్యను గమనిస్తే ఆగస్టు 7,8తేదీల్లో 87,658,87,179మంది భక్తులకు దర్శనం చేయించారు. ఇలా వరుసగా సరాసరి 75వేల మంది వరకు భక్తులు దేవదేవున్ని దర్శనం చేసుకున్నారు. గత ఐదునెలలుగా ఊహించని రీతిలో 120–140కోట్ల రూపాయలు పైగానే వెంకన్నకు హుండీ ఆదాయం చేకూరుతుండటంతో 2027–28 వార్షిక బడ్జెట్ మార్పులు ఉండే సూచనలు కనిపిస్తున్నాయి.

## టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగులకు స్మార్ట్ ఐడి కార్డులు

### దర్శనం,లడ్డూ సదుపాయం

**తిరుమల,సెప్టెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ టిటిడిలో ఏళ్ళతరబడి వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు స్మార్ట్ కార్డులు జారీకానున్నాయి. ఇందుకోసం టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర కార్మికనేతలతో సమావేశమై వారివారి హోదాను బట్టి ఈ స్మార్ట్ ఐడి కార్డులు ఇవ్వనున్నారు. ఈ కార్డుల వల్ల ప్రతినెలా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి సబ్సిడీపై 10లడ్డూలు, మూడునెలలకోసారి సుపథం మార్గంద్వారా శ్రీవారి దర్శనం తదితర సౌకర్యాలు కలగనున్నాయి. ఎన్నో ఏళ్ళుగా పని చేస్తున్న ఈ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఒక అవకాశం కల్పించింది. అనేక సదుపాయాలు కూడా పొందనున్నారు. సుమారు ఐదువేలమంది వరకు ఈ విభాగాల సిబ్బంది లబ్ధిపొందడానికి వీలుకలిగింది. ఉద్యోగుల విధులను బట్టి వేర్వేరు రంగుల్లో క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డుల ముద్రణ జరుగుతోంది. త్వరలోనే ఈ కార్డులు వారికి అందనున్నాయి.

## ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానిక ఎన్నికలు జరుగుతాయి

### మంత్రి పొంగూరు నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల మేరకు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపాల్టీల లో రూ.3300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని, కోర్టుల్లో కేసులు వేశారని విమర్శించారు. వైసీపీ తరుపున పోటీచేసే వారు లేరని అందుకే జగన్ ఎక్కడా ఏకగ్రీవం కాకూడదని నేతలకి హుకుం జారీ చేశారని వ్యాఖ్యానించారు. అభ్యర్థులు కూడా లేని దయనీయ



పరిస్థితుల్లో వైసీపీ ఉందని మంత్రి నారాయి ణ వ్యాఖ్యానించారు. నిబంధనలు, న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగానే ఎన్నికల నిర్వహణపై నిర్ణయాలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిని చూసి తట్టుకోలేక ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు కోర్టులను ఆశ్రయిస్తున్నారని విమర్శించారు. ఇదే సమయంలో... భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, వెలిగొండ ప్రాజెక్టుల క్రెడిట్ తమదేనని వైసీపీ నేతలు ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాలను, నిర్లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తోందని వివరించారు. నెల్లూరు నగరంలో కాలువల కట్టలపై ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదలకు శాశ్వత పట్టాలు మంజూరు చేసే అంశంపై త్వరలోనే ప్రభుత్వం తీపి కబురు అందిస్తుందని హామీ ఇచ్చారు.

## ఎపిలో కొత్తగా జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలి

### మరో ఎయిమ్స్ ఏర్పాటుకు అవసరమైన బడ్జెట్ సహాయం అందించాలి

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎంపి లింగమనేని రమేశ్ వినతి

**విజయవాడ.సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో కొత్త జవహర్ నవోదయ విద్యాలయాల (జేఎన్వీ) ఏర్పాటుతోపాటు రాష్ట్రంలో మరో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన బడ్జెట్ సహాయం అందించాలని రాజ్యసభ సభ్యులు లింగమనేని రమేశ్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 28 జిల్లాలు ఉండగా, 15జిల్లాల్లో మాత్రమే జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరై, ప్రస్తుతం పని చేస్తున్నాయని ఎంపీ లింగమనేని రమేశ్ తెలిపారు. దీంతో 13 జిల్లాలు నవోదయ విద్యాలయాలు లేకుండా ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన రెసిడెన్షియల్ విద్యను అందించడంలో నవోదయ విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. 2024 డిసెంబర్‌లో కేంద్ర మంత్రివర్గం ఐదేళ్ల కాలానికి 2,359.82 కోట్ల అంచనా వ్యయంతో దేశవ్యాప్తంగా 28 కొత్త జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని లింగమనేని రమేశ్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. అదే ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన 13 జిల్లాల్లో జేఎన్వీల ఏర్పాటుకు ఐదేళ్ల కాలంలో సుమారు 1,096 కోట్ల మేర నిధుల అవసరం ఉంటుందని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో నవోదయ విద్యాలయాలు లేని మొత్తం 13 జిల్లాల్లో వాటిని ఏర్పాటు చేసేందుకు సూత్రప్రాయ ఆమోదంతోపాటు తగిన బహువార్షిక బడ్జెట్ కేటాయింపులు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఎంపీ కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని కూడా ఎంపీ తన వినతిపత్రంలో ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లో పునర్వ్యవస్థీకరించిన రాష్ట్రంలో జాతీయ స్థాయి విద్యా, వైద్య సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తించారని, దాని ఫలితంగా ఎయిమ్స్ మంగళగిరి ఏర్పాటైందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఎయిమ్స్ ఏర్పాటుకు సంబంధించి ముందుగా సాధ్యాసాధ్యాల అధ్యయనం, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారీ కోసం ప్రారంభ బడ్జెట్ కేటాయింపులు చేయాలని, అనంతరం సంస్థ ఏర్పాటుకు అవసరమైన మూలధన నిధులను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ఈ రెండు కీలక ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన బడ్జెట్ సహాయాన్ని అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు ఎంపీ లింగమనేని రమేశ్ తెలిపారు.

## ఎస్పీడిసిఎల్‌లో భారీగా పదోన్నతులు



**తిరుపతి,సెప్టెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడిసిఎల్‌లో 40 మందికి పదో న్నతులు కల్పిస్తూ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి ఉత్తర్వులు జారీ చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో 28 మందికి, అకౌంట్స్ విభాగంలో 12 మందికి పదోన్నతి కల్పించారు. ఇంజనీరింగ్ విభాగంలో సూపరింటెండింగ్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న ఏ. శ్రీనివాస బాబు, జి. సుధాకర్ కుమార్ లకు చీఫ్ జనరల్ మేనేజర్లుగా పదోన్నతి కల్పించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా విధులు నిర్వహిస్తున్న టి. శ్రీధర్, డి. భూపతి, జి. శ్రీనివా సుల రెడ్డి, ఏ. జయ కృష్ణారెడ్డి, పి. సుధాకర్, టి. శేషాద్రి, డిఎన్ విజయ రాజు, వి. సురేష్ బాబులకు సూపరింటెండింగ్ ఇంజనీర్లుగానూ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల స్థాయి నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా 10 మందికి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుంచి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా 9మందికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అకౌంట్స్ విభాగంలో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. శ్రీకాంత్ కు చీఫ్ జనరల్ మేనేజర్ గా పదోన్నతి కల్పించారు. అదేవిధంగా సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీనివాసులుకు జనరల్ మేనేజర్‌గా పదోన్నతి కల్పించగా, అకౌంట్స్ ఆఫీసర్ నుంచి సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా ఇద్దరికీ, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ నుంచి అకౌంట్స్ ఆఫీసర్ గా మరో ఇద్దరికీ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నుంచి అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గా ఆరుగురికి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆంధ్రప్రదేశ్ పన్నుల రాబడిలో గణనీయమైన వృద్ధి

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పన్నుల రాబడిలో గణనీయమైన వృద్ధి నమోదైంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో రాష్ట్ర పన్నుల ఆదాయం 18.05 శాతం పెరిగినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది ఆగస్టులో రూ.21,558.09 కోట్లుగా ఉన్న పన్నుల రాబడి ఈ ఏడాది ఆగస్టులో రూ.25,449.80 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే ఈ ఆగస్టులో పన్నుల రాబడిలో రూ.485.41 కోట్ల అదనపు ఆదాయం సమకూరినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పన్నుల రాబడితో పాటు నికర వసూళ్లలోనూ దాదాపు 18 శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొన్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి పన్నుల వసూళ్ళ మరింత బలాన్ని చేకూరుస్తున్నాయని అధికారులు భావిస్తున్నారు. వాణిజ్య పన్నుల శాఖలో చేపట్టిన సాంకేతిక సంస్కరణలు, ఆధునిక విధానాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పన్ను ఎగవేతలను గుర్తించడం, అనుమానాస్పద లావాదేవీలను పరిశీలించడం కోసం వాణిజ్య పన్నుల శాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్క్రూటినీ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

### కత్తితో దాడి చేసిన నిందితుడిపై

## ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన పోలీసులు

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసులపై కత్తితో దాడి చేసిన నిందితుడిపై ఆత్మరక్షణ కోసం వారు కాల్పులు జరిపారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలం కోమటికుంటలాకుల డొంకరోడ్డులో ఈ ఘటన చోటు చేసుకుంది. నిందితుడు అవినాద్ కాళ్లపై కంకిపాడు సీఐ కాల్పులు జరిపినట్టు సమాచారం. సోమవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల సమీపంలోని దేవరపల్లి ప్రాంతంలో కానిస్టేబుల్ వెంకటేశ్వరరావుపై అవినాద్ అనే వ్యక్తి కత్తితో ఘాతుకానికి ఒడిగట్టాడు. తీవ్రంగా గాయపరిచిన అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ క్రమంలో నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.నిందితుడు అవినాద్ కృష్ణా జిల్లా కంకిపాడు మండలం కోమటికుంటలాకుల డొంకరోడ్డు పరిసరాల్లో సంచరిస్తున్నట్లు రాత్రి 11 గంటల సమయంలో పోలీసులకు సమాచారం అందింది. దీంతో కంకిపాడు, గన్నవరం సీఐలు తమ సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని ముట్టడించారు. పోలీసులను గమనించిన నిందితుడు లొంగిపోవడానికి నిరాకరించాడు. పట్టుకునేందుకు వెళ్లిన పోలీసులపై అవినాద్ ఒక్కసారిగా కత్తితో దాడి చేసి, రాళ్లతో దాడికి దిగాడు. ఈ అకస్మాత్తు దాడిలో కానిస్టేబుల్ శ్రీనివాస్ ఛాతిపై తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి అదుపు తప్పుతుండటంతో అప్రమత్తమైన కంకిపాడు సీఐ, నిందితుడు అవినాద్ కాళ్లపై కాల్పులు జరిపారు. కాల్పుల్లో గాయపడిన నిందితుడిని విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. కంకిపాడు కాల్పుల ఘటనపై ఉన్నతాధికారులు స్పందించారు. నిందితుడు అవినాద్‌ను అదుపులోకి తీసుకోవాలని వెళ్లినప్పుడు అతడు పోలీసులపై రాళ్లతో దాడి చేయడంతో తొలుత పోలీసులు గాలిలోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో కాళ్లపై షూట్ చేయడంతో బుల్లెట్ గాయంతో అదుపులోకి తీసుకున్నామన్నారు. నిందితుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు వెల్లడించారు.

**చట్టాన్ని తీసుకుంటే పోలీసులు చూస్తూ ఊరుకోరు: కృష్ణా జిల్లా ఎస్పీ :** మండలం కోమటికుంటలాకుల డొంకరోడ్డులో పోలీసులపై రాళ్లతో దాడి చేయడంతో గాలిలోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపామని కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు. కాలికి షూట్ చేయడంతో బుల్లెట్ గాయంతో అదుపులోకి తీసుకున్నాం. ఆస్పత్రికి తరలించి చికిత్స కూడా అందించాం. గంజాయి తరలించే గ్యాంగ్‌లో అవినాద్ పెనమలూరు వాసి. ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నాడు. పోలీసులను గాయపరిచి బెదిరించాలనుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు.. ఉపాధి లేకపోతే మా వద్దకు వస్తే వారికి ఉపాధి కల్పిస్తాం. చెడు మార్గాల్లో వెళ్తుంటే పోలీసులు చూస్తూ ఊరుకోరని చెప్పారు.

## ఎల్ నినోపై సమరానికి డిస్కంల సమగ్ర ప్రణాళిక

### ఆగస్టు 30నాటికి 4.93 లక్షల సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లతో జాతీయ స్థాయిలో ఎపికి 4వ స్థానం

### ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్,

**విజయవాడ, సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న రోజుల్లో ఎల్ నినో వాతావరణ పరిస్థితుల ప్రభావాన్ని సమ ర్థవంతంగా ఎదుర్కొంటూ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సమన్వయ కమిటీ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కామ్‌లు) సెప్టెంబర్, అక్టోబర్ 2026 నెలలకు సమగ్ర విద్యుత్ సరఫరా ప్రణాళికను సిద్ధం చేశాయని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, తెలిపారు, రాష్ట్ర విద్యుత్ సరఫరా పరిస్థితి, పీఎం సూర్య ఘర్ పథకం పురోగతిని సమీక్షించేందుకు విజయానంద్ మంగళవారం విద్యుత్ సౌధ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో సాధారణంగా అందుబాటులో ఉండాల్సిన థర్మల్ విద్యుత్ సామర్థ్యం 8,902 మెగావాట్లు కాగా, ఆగస్టు నెలలో సగటున 5,904 మెగావాట్లు మాత్రమే అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. విద్యుత్ లభ్యత తగ్గడానికి ప్రధాన కారణాల్లో డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ 5లో 46 రోజుల పాటు చేపట్టిన క్యాపిటల్ ఓవర్‌హాల్, అదే థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్4లో 31 రోజుల పాటు కొనసాగిన జనరేటర్ మరమ్మతు పనులు, వార్షిక ఓవర్‌హాల్, ఆగస్టు 9 నుంచి 20 రోజుల పాటు కొనసాగిన విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్3 వార్షిక ఓవర్‌హాల్, రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ యూనిట్లు 5, 6లో బాయిలర్ ట్యూబ్ లీకేజీలు, హిం దూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ యూనిట్2, శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్/కృష్ణపట్నం ప్లాం ట్ యూనిట్3లో డక్ట్ లీకేజీలు ప్రధాన కారణాలని వివరిం చారు. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, ఆగస్టు నెలలో రాష్ట్ర గ్రిడ్ డిమాండ్‌ను సగటున రోజుకు 269 మిలియన్ యూనిట్లు మేరకు తీర్చామని అన్నారు. ఆగస్టు నెలలో గరిష్ట డిమాండ్ 286 మిలియన్ యూనిట్లుగా నమోదైందని, ఇది వేసవిలో నమోదైన 288.75 మిలియన్ యూనిట్ల గరిష్ఠ డిమాండ్‌కు దాదాపు సమీపంలో ఉందని చెప్పారు. సెప్టెంబర్‌లో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ సుమారు 13,500 మెగావాట్లు, అక్టోబర్‌లో సుమారు 12,000 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉం దన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను వచ్చే ఏడాది కాలంలో, ముఖ్యంగా రానున్న వేసవి డిమాండ్‌ను తీర్చేందుకు అవసరమైన విద్యుత్‌ను సమకూర్చే లక్ష్యంతో ఏపీపీసీసీ, ఏపీ డిస్కామ్‌లు ఆగస్టు 20, 2026న డీఈఈపీ టెండర్లను ఆహ్వానించాయని విజయానంద్ తెలిపారు. ఆగస్టు 30 నాటికి 4.93 లక్షల సోలార్ రూఫ్‌టాప్ కనెక్షన్లతో జాతీయ స్థాయిలో ఏపీకి 4వ స్థానం లభించిందన్నారు.ఈ సమావేశంలో ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి శ్రీ, ఐఏఎస్; ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ సూర్యసాయి ప్రవీణ్ చంద్, డిస్కామ్‌ల సీఎండీలు లోతేటి శివశంకర్, , ఐ. పృథ్వీ తేజ్, . పుల్లారెడ్డి; ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్లు వెంకట రమణ మూర్తి, ఏ.కె.వి. భాస్కర్; ఏపీ జెన్‌కో డైరెక్టర్లు సుజయ్ కుమార్, అశోక్ కుమార్ రెడ్డి; ఏపీ పీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాసరావుతో పాటు ఏపీపీసీసీ, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ జెన్‌కో, రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

### తల్లి మందలించిందని అన్నదమ్ముల ఆత్మహత్య

**క్రోసూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** క్రోసూరు మద్యం తాగి ఇంటికి వచ్చినందుకు తల్లి మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు అన్నదమ్ములు ఆత్మహత్యకు పాల్పడ్డారు. క్రోసూరు మండలం 88తాళ్లూరు గ్రామానికి చెందిన ఇరువురు పురుగు మందు తాగగా, కుటుంబ సభ్యులు సత్తెనపల్లి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ పెద్ద కుమా రుడు, మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చిన్నకుమారుడు మృతిచెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఎపిసిపిడిసిఎల్ సిఎండి, డైరెక్టర్లతో

## భారత్-డెన్మార్క్ ఇంధన భాగస్వామ్య ప్రతినిధుల సమావేశం

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ, డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో డెన్మార్క్ ప్రతినిధి బృందం సమావేశమైంది.ఈ సందర్భంగా విద్యుత్ రంగంలో పునరుత్పాదక ఇంధన వనరుల అనుసంధానం, విద్యుత్ వ్యవస్థల అభివృద్ధి, నిర్వహణ, గ్రిడ్ ప్రణాళిక తదితర అంశాలపై ఇరు పక్షాలు సాంకేతిక చర్చలు జరిపాయి. ముఖ్యంగా అధిక శాతం పునరుత్పాదక ఇంధనాన్ని గ్రిడ్‌లో సమర్థవంతంగా అనుసంధానం చేయడం, విద్యుత్ పంపిణీ వ్యవస్థలను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడంపై అనుభవాలు, ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకున్నారు. భారత్–డెన్మార్క్ ఇంధన భాగస్వామ్యం అనేది స్వచ్ఛ ఇంధన మార్పిడి, పునరుత్పాదక ఇంధన విస్తరణ, గ్రీన్ టెక్నాలజీల అభివృద్ధి లక్ష్యంగా భారత ప్రభుత్వం, డెన్మార్క్ ప్రభుత్వం మధ్య కొనసాగుతున్న ద్వైపాక్షిక భాగస్వామ్యం.

ఇండో–డానిష్ గ్రీన్ స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్‌లో భాగంగా 2020 జూన్ 5న తొలి అవగాహన ఒప్పందం కుదిరింది. 2020–2024 మధ్య మొదటి దశలో సామర్థ్య నిర్మాణం, పవన విద్యుత్, ఇంధన మోడలింగ్ తదితర అంశాలపై కార్యక్రమాలు నిర్వహిం చారు. ప్రస్తుతం 2025–2029 వరకు రెండో దశ కొనసాగుతోంది. ఇందుకోసం 2025 మేలో పునరుద్ధరించిన అవగాహన ఒప్పందం కుదిరింది.

ఈ భాగస్వామ్యం భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ, డెన్మార్క్ విదేశాంగ మంత్రిత్వ శాఖల మధ్య ప్రభుత్వ స్థాయి సహకారంగా కొనసాగుతోంది. డానిష్ ఎనర్జీ ఏజెన్సీ , భారత కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (దినిత)తో కలిసి సాంకేతిక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ సంస్థల మధ్య పరస్పర అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఉత్తమ విధానాల మార్పిడికి అవకాశం కలుగుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే ఆన్‌లైన్ వర్క్‌షాప్‌లు, ప్రజెంటేషన్లు నిర్వహించగా, ప్రస్తుతం భారత విద్యుత్ పంపిణీ సంస్థలతో ప్రత్యక్ష సాంకేతిక చర్చలు, అనుభవాల మార్పిడి కోసం వన్‌టువన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. చర్చల్లో భాగంగా అమరావతి నూతన రాజధాని ప్రాంతంలో 33 కేవీ గ్రిడ్ ప్రణాళిక, గ్రిడ్ సామర్థ్య నిర్ధారణ (డైమెన్షనింగ్), డిస్ట్రిబ్యూటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ (దీళిని) అనుసంధానం, డిస్ట్రిబ్యూటెడ్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ మౌలిక వసతులు తదితర అంశాలపై కూడా సాంకేతికంగా చర్చించారు.

ఈ సమావేశంలో ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి, డైరెక్టర్ టెక్నికల్ ఆవుల మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ టీవీఎస్ఎన్ మూర్తి, సీజీఎం ప్రాజెక్ట్స్ కె. లింగమూర్తి, సీజీఎం ఆపరేషన్స్ సుబ్రహ్మణ్యంతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

డెన్మార్క్ ప్రతినిధి బృందంలో డానిష్ ఎనర్జీ ఏజెన్సీ సలహాదారుఆండ్రియాస్ సెజర్ ఆండర్సన్, గ్రీన్ పవర్ డెన్మార్క్ చీఫ్ కన్సల్టెంట్ జాస్మిన్ మెహ్మెడాలిక్, గ్రీన్ పవర్ డెన్మార్క్ కన్సల్టెంట్ శ్రీమతి గాండమ్ ఫరామర్జీ, కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ విద్యా సాగర్ పాలుడుగు పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు ఈ సాంకేతిక చర్చలు కొనసాగనున్నాయి. ఏపీ ట్రాన్స్‌కో, డిస్కంలు, ఏపీఎస్ఎల్‌డీసీ, సీఆర్‌డీఏ అధికారులు డెన్మార్క్ ఇంధన రంగ నిపుణులతో వివిధ సాంకేతిక అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు.

భవిష్యత్తులో భారత్–డెన్మార్క్ ఇంధన రంగ సహకారాన్ని మరింత విస్తరించేందుకు అవసరమైన కీలక అంశాలను గుర్తించడంలో ఈ సమావేశాలు దోహదపడతాయని అధికారులు తెలిపారు. ఇరు దేశాల విద్యుత్ సంస్థల మధ్య సాంకేతిక పరిజ్ఞానం, అనుభవాలు, ఉత్తమ విధానాల పరస్పర మార్పిడి ద్వారా విద్యుత్ రంగంలో మరింత సమర్థవంతమైన, స్థిరమైన వ్యవస్థలను అభివృద్ధి చేసేందుకు ఈ సహకారం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

2-9Pg6exHMNWJQE FF.qxd:2-9Pg6exHMNWJQE FF.qxd 1/1/02 6:40 AM Page 1



# శారీరక దృఢత్వం అత్యంత కీలకం: డిజిపి

## పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులతో నేడు వీడియో కాన్ఫరెన్స్



**తిరుపతి,సెప్టెంబరు 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పి డిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంత పురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులతో బుధవారం సిఎండి శివశంకర్‌లోతేటి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి నేడు ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు ఈ వీడియో కాన్ఫరెన్స్ జరగనుంది. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనదలచిన పారిశ్రామిక వినియోగదారులు ప్రతి నెలా మొదటి బుధవారానికి వారం రోజులు ముందు నుండి మొదటి మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు మొబైల్ నంబరు 8977779471కు కాల్ చేయడం ద్వారా వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యుత్ సమస్యపై చర్చించి, పరిష్కరించుకునేందుకు అవకాశం వుంటుందని తెలిపారు.



## అమరగాయకుడు ఘంటసాలకు అభిషేకం

**తిరుపతి,సెప్టెంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అభిమానులు తిరుపతిలోని ఆయన విగ్రహానికి మంగళవారం ఉదయం అభిషేకాలు నిర్వహించారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహాన్ని శుభ్రం చేసి అనంతరం పాలాభిషేకం నిర్వహించి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఘంటసాల అభిమాని డాక్టర్ విద్వాన్ కస్తూ పద్మనాభాని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఘంటసాల అభిమానులు మాట్లాడుతూ ఘంటసాల గాత్రం అజరామరమని తెలుగు భాష ఉన్నంతకాలం ఆయన పాటలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ఆయనపై ఉన్న అభిమానంతో ప్రతినెల ఆయనను స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, డాక్టర్ విద్వాన్ కస్తూ పద్మనాభం, వెంకటేష్, కొట్టె సుబ్రమణ్యం రెడ్డి, టీచర్ తిరుమలయ్య, కే ఎస్ రాజా, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎల్ కృష్ణయ్య, నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సేవా సంకల్ప ఉత్సవాలు

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప ఉత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి సత్యకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ, నేటి నుంచి రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప ఉత్సవాలు చేయబోతున్నామని ప్రకటించారు. దేశం కోసం పుట్టి స్వాయం అంకితభావంతో పనిచేసే నేత నరేంద్రమోదీ అని, ఆయన సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో కొనసాగుతున్నారని కొనియాడారు. దేశం కోసం మోదీ అహర్నిశలు కృషిచేశారని, ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి అనేక ఆవిష్కరణలు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రతి పథకం సమాజంలోని చిట్టచివరి వ్యక్తివరకు అందాలని తపించే నేత మోడీ అని, అందుకే ప్రపంచ దేశాలన్నీ ప్రధానిని గొప్ప నాయకుడిగా పేర్కొంటున్నాయని మాధవ్ వెల్లడించారు. ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ కూటమి ఆధ్వర్యంలో కేంద్రంలోను, రాష్ట్రంలోను డబుల్ ఇంజన్ సర్కార్ అద్భుతమైన పని తీరుతో పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో అవగాహన కలిగించాలన్నారు.

## సముద్రంలో తెప్ప బోల్తా: మత్స్యకారుడు మృతి



వంక యాదవరావు(ఫైల్)

**సోంపేట (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** సముద్రం అల్లకల్లోలంగా ఉన్నప్పటికీ పొట్టకూటి కోసం వేటకు వెళ్లిన మత్స్యకారులపై ప్రమాదం విరు చుకుపడింది. మందస మండలం గెద్దవూరు తీరంలో మంగళవారం తెప్ప బోల్తాపడిన ఘటనలో ఒక మత్స్యకారుడు మృతి చెందగా, మరో ముగ్గురు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. మందస మండలం గెద్దవూరు గ్రామానికి చెందిన వంక యాదవరావు (52) మృతి చెందారు. యాదవరావుతో పాటు అదే గ్రామానికి చెందిన వంక ధర్మారావు, వంక భీమారావు, కోడ కూర్మారావు కలిసి తెప్పపై వేటకు వెళ్లారు. తీరానికి కొంత దూరంలో ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసిపడిన అలల తాకిడికి తెప్ప బోల్తాపడటంతో యాదవరావు అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ముగ్గురు తోటి మత్స్యకారుల సహాయంతో సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. అనంతరం యాదవరావు మృత దేహాన్ని హరిపురం ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నప్పటికీ మత్స్యశాఖ అధికారులు ఎలాంటి ప్రమాద హెచ్చరికలు జారీ చేయలేదని తోటి మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని, ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు కోరారు.



## టిడిపిలో చేరిన ఆరుగురు కౌన్సిలర్లు

### పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :** పట్టణానికి చెందిన ఆరుగురు వైసీపీ కౌన్సిలర్లు ఆ పార్టీని టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పిడుగురాళ్ల లోని టీడీపీ కార్యాలయంలో వీరు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వీరికి పార్టీ కండువాలను కప్పి పార్టీలో సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ బడేజాని (మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్, 9వ వార్డు), షేక్ అలీ మున్నీసా బేగం (8వ వార్డు కౌన్సిలర్), కుక్కమూడి అనిల్ (20వ వార్డు కౌన్సిలర్), బండి రవి (14వ వార్డు కౌన్సిలర్), తూముల లింగాచారి (1వ వార్డు కౌన్సిలర్), మంచి యశోద (13వ వార్డు కౌన్సిలర్) ఉన్నారు. ఈ సందర్భంగా బడేజాని మాట్లాడుతూ పట్టణాభివృద్ధి ఎమ్మెల్యే యరపతినేనితోనే సాధ్యమన్నారు.

## నేటి అర్ధ రాత్రి నుంచి విశాఖలో ఆర్మీ నియామక ర్యాలీ: జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్

**విశాఖపట్నం,సెప్టెంబరు 1ప్రభాత వార్త :** అగ్నివీర్ పథకం కింద సెప్టెంబర్ 2 అర్ధరాత్రి నుంచి 20వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న ఆర్మీ నియామక ర్యాలీకి అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మంగళవారం తెలిపారు. మిగిలి ఉన్న పనులను బుధవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ర్యాలీనిర్వహించడంతో పాటు ఆర్.కె. బీచ్ రోడ్డులోని ఎన్‌టీఆర్ సర్కిల్ నుంచి 1.6 కిలోమీటర్ల రన్నింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి సుమారు 10,350 మంది అభ్యర్థులు హాజరు కానున్న నేపథ్యంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

## ఎపిఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో పోలీసు క్రీడలు ప్రారంభం



మంగళవారం పోలీసు క్రీడలను ప్రారంభిస్తున్న డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,సెప్టెంబరు 1, ప్రభాతవార్తప్రతినిధి:** శారీరక దృఢత్వం, మానసిక అప్రమత్తత పోలీసుల విధి నిర్వహణలో అత్యంత కీలకమని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. నిరంతరం సవాళ్లతో కూడిన విధులు నిర్వర్తించే పోలీసులు ఫిట్‌నెస్, క్రీడలను తమ వృత్తి జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎక్కువ గంటలు పని చేయడం, క్లిష్ట పరిస్థితుల్లో వేగంగా నిర్ణయాలు తీసుకోవడం, ఒత్తిడిని తట్టుకోవడం, బృందంగా పనిచేయడం పోలీసు విధుల్లో భాగమని వీటన్నింటినీ సమర్థంగా ఎదుర్కొనే శారీరక, మానసిక సామర్థ్యాన్ని క్రీడలు పెంపొందిస్తాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహిస్తున్న ఏపీ స్టేట్ పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 ను మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో మంగళవారం డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ప్రారంభించారు. శాంతి కపోతాలను, బెలూన్లను గాలిలోకి ఎగరవేసి రాష్ట్ర స్థాయి పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,900 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో తలపడుతున్నారు. మరో 450 మంది అధికారులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, టీమ్ మేనేజర్లు, సహాయక సిబ్బంది ఇందులో భాగస్వాములు కానున్నారు. కీడా పోటీల్లో పాల్గొంటున్న 16 టీమ్‌ల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తొలిసారిగా ఇంత పెద్దఎత్తున పోలీసు క్రీడా పోటీలు నిర్వహించడం శాఖకు కీలక మైలురాయని పేర్కొన్నారు. గెలుపును వినయంగా స్వీకరించండి.. ఓటమిని పట్టుదలకు పునాదిగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. తొలి రాష్ట్రస్థాయి పోలీసు క్రీడా సమ్మేళనాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పోలీసు స్పోర్ట్స్ వింగ్, నిర్వాహక బృందాలను డీజీపీ అభినందించారు. పోటీలకు అవసరమైన వేదికలు, సౌకర్యాలు కల్పించిన రెండు విశ్వవిద్యాలయాల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు.

**నాలుగు రోజుల క్రీడా సంబరం:** సెప్టెంబరు 4 వరకు నాలుగు రోజుల పాటు ఈ క్రీడా సంబరం కొనసాగనుంది. వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడా మైదానాలు పోటీలకు వేదికలుగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ (శాంతిభద్రతలు) ఎన్. మధుసూదన్‌రెడ్డి, ఐజీపీలు ఆకే రవికృష్ణ, (ఈగల్ చీఫ్), బి. రాజకుమారి, (వుమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్), సీహెచ్. శ్రీకాంత్ (టెక్నికల్ సర్వీసెస్ ఆపరేషన్స్), కె.వి. మోహన్‌రావు, ఐపీఎస్ (స్పోర్ట్స్ వెల్ఫేర్), డీఐజీలు అన్బురాజన్, (స్పోర్ట్స్ వెల్ఫేర్), శ్రీ ఆర్.ఎన్. అమ్మిరెడ్డి, ఐపీఎస్ (అడ్మిన్), వకుల్ జిందాల్, (ఎస్పీ గుంటూరు) పలువురు సీనియర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులే నైపుణ్యాభివృద్ధికి శిల్పులు

### సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు



స్కిల్ ఎడ్యుకేషన్ పై నిర్వహించిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న సమగ్ర శిక్ష ఎస్పీడీ బి. శ్రీనివాసరావు

**విజయవాడ,సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యలో విప్ల వాత్మక మార్పులు తెస్తూ, ప్రభుత్వ స్కూళ్ళను బెస్ట్ ఇన్‌స్టిట్యూషన్‌లుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రధానోపాధ్యాయులపైనే ఉందని, నైపుణ్యాభివృద్ధికి హెచ్‌ఎంలే శిల్పులని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాస రావుశ్వరావు అన్నారు. విజయవాడలో ఆంధ్రా లయోలా కాలేజీ ప్రాంగణంలో నిర్వహించిన స్కిల్ ఎడ్యుకేషన్ పై నిర్వహించిన రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. పాఠశాలల నిర్వహణ, నైపుణ్య విద్య, ఉపాధ్యాయుల బాధ్యతలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీడీ శ్రీ బి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ. జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లను సంపూర్ణంగా వాడుతూ, విద్యార్థులతో ప్రయోగాలు, ఎగ్జిబిషన్లు చేయించాలని ఆదేశించారు. బోధనను రిసోర్స్ సెంట్రిక్ నుండి "స్టూడెంట్ సెంట్రిక్"గా మార్చాలని, ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులతో పాటు క్రీడా పరికరాలు, లైబ్రరీ బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫారాలను కేవలం భద్రపరచకుండా విద్యార్థుల వికాసానికి పూర్తిస్థాయిలో సద్వినియోగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వాడుకుంటూ నూతన విద్యా సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. పాఠశాలల్లో స్కిల్ ఎడ్యుకేషన్ బోధిస్తున్న టీచర్లకు పూర్తి 12 నెలల వేతనం చెల్లిస్తున్నామని, వేసవి సెలవుల్లో కూడా వారి సేవలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని హెచ్‌ఎంలకు సూచించారు. సీమ్యాట్ డైరెక్టర్ డా.ఎం.ఆర్.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ పాఠశాలస్థాయి నుంచే విద్యార్థులకు ప్రాక్టికల్ నైపుణ్యాభివృద్ధిని అందించడమే లక్ష్యంగా రాష్ట్రంలో హబ్ అండ్ స్పోక్ మోడల్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. సైకిల్ చక్రానికి హబ్ ఎంత కీలకమో, వృత్తి విద్యలో రిసోర్స్ సెంటర్లుగా ఉండే హబ్ స్కూల్స్ అంత ముఖ్యమన్నారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ జీసీడీవో షేక్ సంధాని, స్టేట్ ఒకేషనల్ కోఆర్డినేటర్ సి.శ్రీలత, అసిస్టెంట్ కోఆర్డి నేటర్ వై. ఉషారాణి, లెండ్ ఎ హ్యాండ్ ఇండియా ప్రతినిధులు, ఒకేషనల్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండ

### ఈ నెలలోనే అర్హులకు కొత్త పింఛన్లకు దరఖాస్తు స్వీకరణ

### ఇజ్జువరంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేసిన మంత్రి అచ్చెన్నాయుడు



**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పిస్తూ పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సంతబొమ్మాళి మండలం ఇజ్జువరం గ్రామంలో మంగళవారం నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ఎన్ఎంబీటీ రోడ్డు వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రహదారులు, ప్రొటెక్షన్ వాల్, కాలువలు, పైపుల కల్వర్టు నిర్మాణాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల నుంచి భర్తను కోల్పోయిన వితంతువులు, దివ్యాంగులు, గత ప్రభుత్వ హయాంలో పింఛన్లు తొలగించబడిన అర్హులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అందిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు అక్టోబర్ నెల నుంచి కొత్త పింఛన్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. అర్హులైన ఏ ఒక్కరూ పింఛన్ ప్రయోజనానికి దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత 24 నెలల్లో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు సుమారు రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని పేర్కొన్నారు. నేరడి బ్యారేజీ నిర్మాణాన్ని చేపట్టి 19 టీఎంసీల నీటిని నిల్వ చేసి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మరో రెండేళ్లలో నేరడి బ్యారేజీ నిర్మాణం పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

టెక్కలి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే క్రాసింగ్ ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో 10 ఫ్లైఓవర్ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం.సుధాకర్‌రావు, తహసీల్దార్ హేమసుందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి, జీరు భీమారావు, బొడ్డేపల్లి సత్యన్నారాయణ, రామకృష్ణ, దుపాన రమణారెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎస్.రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులను అర్ధరాత్రి తరలించడం పిరికిపంద చర్య

### మారికావలస గిరిజన గురుకుల పాఠశాలను యధావిధిగా కొనసాగించాలి: వైసిపి నాయకులు



**విశాఖపట్నం, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** మారికావలస గిరిజన గురుకుల పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించాలనే కూటమి ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపేందుకు పార్టీ శ్రేణులతో కలిసి వెళ్తున్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకోని పలు పోలీసు స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులు క్రితం ముఖ్యమంత్రి అరుకు పర్యటనకు వెళ్లి అక్కడ అమాయక గిరిజన ప్రజలను మోసం చేసి మేము మారిక వలస గిరిజన గురుకుల పాఠశాల తరలించడంలేదు అని మభ్యపెట్టి ఈరోజు విద్యా సంవత్సరం మధ్యలో పిల్లలు భవిష్యత్తును అగమ్యగోచరంగా వదిలేసి ఇలా స్కూల్ ని మూసివేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్" పేరుతో మారికావలస గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులను ఇతర ప్రాంతాలకు తరలించే కూటమి ప్రభుత్వం నిర్ణయం వలన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వైసీపీ మాజీ మంత్రులు అరెస్ట్ అయ్యారు.

# మారికవలస గురుకులం సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం,సెప్టెంబరు 1ప్రభాతవార్త :** మారికవలస ఎస్టీ గురుకుల పాఠశాల సమస్యకు ఎట్టకేలకు తెరపడింది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి గౌతమిలు మంగళవారం గురుకులంలో దాదాపు గంట పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొన్నారు. మారికవలస నుంచి వేరే ప్రాంతాల్లోని గురుకులాల్లో చేరిన విద్యార్థులు ఆయా గురుకులాల్లో చదువుకోవచ్చని.. అలా వద్దనుకునే వారు లేఖ ఇస్తే మారికవలసలోనే కొనసాగిస్తామని గంటా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఈ ప్రతిపాదనకు తల్లి దండ్రులు ఆమోదం తెలిపారని, 35 మంది పిల్లలను మారికవలసలోనే కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. గిరిజన విద్యార్థుల ఉన్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రం వ్యవహారం వారం రోజులుగా రాంగ్ టర్న్ తీసుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రుల మనో భావాలను ప్రభుత్వం ఎంతో గౌరవిస్తుందని , పిల్లల్నీ వారి తల్లి దండ్రుల్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వం కు ఏ కోశాన లేదని పేర్కొన్నారు. నీట్, ఐఐటీ శిక్షణ తీసుకునే 600 మందికి ఈ కేంద్రం సరిపోని పక్షంలో అదనపు వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.



## నెల్లూరులో భరోసా పింఛన్ల పంపిణీ

### 6వ డివిజన్‌లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు అందజేసిన మంత్రి నారాయణ

**నెల్లూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త - వైద్యం:** నెల్లూరులోని 6వ డివిజన్ ఉడ్ హౌస్ సంఘంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వేడుకలా సాగింది. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్ నగదు అందజేసారు. వారి యోగక్షేమాలతో పాటు సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఒకే ఇంటికి పింఛను, తల్లికి వందనం, ఉచిత గ్యాస్, నారాయణ సైకిల్ అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక మహిళలు మంగళహారతులతో మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అస్తవ్యస్త పాలనతో వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. పెన్షన్ పెంచుతామని మోసం చేసిందన్నారు. పెన్షన్ ఏడాదికి 250 చొప్పున వాయిదాల పద్ధతిలో పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల బకాయిలతో పాటు వృద్ధులు, వితంతువుల పింఛన్లను ఒకేసారి 4,000కు, దివ్యాంగులకు 6,000కు, పూర్తి వికలాంగులకు 15,000కు, కిడ్నీ, కాలేయ వ్యాధిగ్రస్తులకు 10,000కు పెంచి క్రమం తప్పకుండా 1వ తేదీనే ఇంటి వద్దకే అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, నాయకులు కొండా ప్రవీణ్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ఐఆర్‌సీఎస్‌శాఖ విశేష సేవలకు అరుదైన గుర్తింపు

### కలెక్టర్ హిమాన్షు శుక్లాకు గవర్నర్‌చే గోల్డ్ మెడల్

**నెల్లూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త - కలెక్టరేట్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) నెల్లూరు జిల్లా శాఖ అందించిన విశేష సేవలు, సాధించిన ప్రగతికి గుర్తింపుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గోల్డ్ మెడల్‌ను అందజేశారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఈ గోల్డ్ మెడల్‌ను అందుకున్నారు. నెల్లూరు జిల్లా ఐఆర్‌సీఎస్ శాఖలో మొత్తం 2,097 మంది లైఫ్ మెంబర్లు నమోదు చేసుకున్నారు. అదే కాలంలో వివిధ రక్తదాన శిబిరాల ద్వారా 15,747 యూనిట్ల రక్తాన్ని సేకరించి, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి అందుబాటులో ఉంచడంలో జిల్లా శాఖ విశేష కృషి చేసింది. ఐఆర్‌సీఎస్ సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రక్తదాన కార్యక్రమాల విస్తరణ, లైఫ్ మెంబర్ల నమోదు తదితర అంశాల్లో జిల్లా శాఖ సాధించిన ప్రగతికి గుర్తింపుగా గవర్నర్ గోల్డ్ మెడల్ లభించడం పట్ల జిల్లా అధికారులు, ఐఆర్‌సీఎస్ సభ్యులు, వాలంటీర్లు హర్షం వ్యక్తం చేశారు.



## 7.98 కోట్లతో పంచేడు గ్రామం అభివృద్ధి

### ఎంపి వేమిరెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**బుచ్చి (నెల్లూరు), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణి చేసే కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రెండు సంవత్సరాలలో 7.98 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. విద్యుత్ సాగునీరు, రహదారులు, డ్రైయిన్లు, త్రాగునీరు ఆరోగ్యం, గృహనిర్మాణానికి పెద్ద పీట వేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నెల 62 లక్షల మందికి ప్రతి నెలా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఒకటో తేది ముందుగానే పెన్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లకోసం నెలకు సుమారు 2,693 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కేవలం నెల్లూరు జిల్లాలో 2,85 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నట్లు తెలిపారు.





## రూ.2 లక్షల విలువైన గంజాయి పట్టివేత

**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** గంజాయి అక్రమ రవాణాను నిరోధించే చర్యల్లో భాగంగా నెల్లూరు రైల్వే సర్కిల్ పరిధిలో పోలీసులు మూడు బృందాలుగా ఏర్పడి కావలి, నెల్లూరు, గూడూరులలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రైల్వే ఐజి రాజకుమారి ఆదేశాల మేరకు, రైల్వే డిఎస్పీ జి. మురళీధర్ పర్యవేక్షణలో, రైల్వే సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా నెల్లూరు రైల్వే స్టేషన్‌లో ఎస్సై ఎన్. హరిచందన తన సిబ్బందితో కలిసి ఒడిశా రాష్ట్రానికి చెందిన మనోరంజన్ నాయక్‌ను అక్రమంగా గంజాయి తరలిస్తుండగా అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 4.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోగా, దాని విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో ప్రతిభ కనబరిచిన నెల్లూరు ఎస్సై ఎన్.హరిచందన, గూడూరు ఎస్సై నారాయణ, సిబ్బంది మణికంఠ, కిరణ్, సీతారాం, దయాకర్‌లను అభినందించడమే కాక, దీనికి నేతృత్వం వహించిన సీఐ సుధాకర్‌ను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. రైల్వే పరిధిలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతరం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రయాణికులకు ఎవరిపై నైనా అనుమానం వస్తే వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త 26
బుధవారం 2, సెప్టెంబరు 2026




## పోలవరం ఎడమ ప్రధాన కాలువ వద్ద
# మంత్రుల సంబరాలు



నక్కపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : పోలవరం ఎడమ ప్రధాన కాలువ పూర్తయిన సందర్భంగా పాయకరావుపేటలో మంత్రులు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కాలువ వద్ద టపాసులు కాల్చి, స్కై లాంతర్లు వెలిగించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల సాగునీటి, తాగునీటి అవసరాలను తీర్చే దిశగా పోలవరం ఎడమ కాలువ కీలక మైలురాయిగా నిలుస్తుంది. కాలువ పనులను పూర్తి చేసి ఉత్తరాంధ్రకు జలభరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి మంత్రి అనిత ప్రత్యేక ధన్యవాదాలు (తరువాయి 8వ పేజీలో)

## ప్రజా సంక్షేమమే ధ్యేయం.. ఇంటి వద్దకే పింఛన్
# 26వ వార్డులో చింతకాయల పద్మావతి పర్యటన



నర్సీపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వార్డ్ టిడిపి ఇన్చార్జ్, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి తెల్లవారుజామున 6 గంటల నుంచే వార్డులో విస్తృతంగా పర్యటించారు. ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్ళి వృద్ధులు, (తరువాయి 8వ పేజీలో)

## జాతీయ గ్రాప్లింగ్ రెజ్లింగ్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను
# అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు
### అంతర్జాతీయ స్థాయి పోటీలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ



నర్సీపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో నిర్వహించిన 6వ జాతీయ గ్రాప్లింగ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పతకాలు సాధించి నర్సీపట్నం కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మనస్ఫూర్తిగా అభినందించారు. మంగళవారం నర్సీపట్నంలోని (తరువాయి 8వ పేజీలో)

# రూ.8 కోట్ల అభివృద్ధి పనులకు గంటా శంకుస్థాపన



భీమిలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : భీమిలి జోన్ పరిధిలోని 1 నుంచి 4 వార్డుల్లో రూ.8 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు గంట స్తంభం జంక్షన్ వద్ద భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని, రెండేళ్లలో నియోజకవర్గంలో రూ 2,900 కోట్ల పనులు చేపట్టామని (తరువాయి 8వ పేజీలో)

# సాగర్‌నగర్‌లో కలెక్టర్, ఎమ్మెల్యే గంటా పెన్షన్ల పంపిణీ



విశాఖపట్నం, సెప్టెంబర్ 1 ప్రభాత వార్త : సాగర్ నగర్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రతి నెల క్రమం తప్పకుండా పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. ధనిక రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ లలో కూడా పెన్షన్ రూ.2 వేల లోపే ఇస్తుండగా (తరువాయి 8వ పేజీలో)

# కేజీహెచ్‌లో పోషణ్ అభియాన్ వారోత్సవాలు ప్రారంభం
### రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తున్న కేజీహెచ్ ఎన్ఆర్‌సీ
### కెజీహెచ్ ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు



విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త : కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) చిన్నపిల్లల విభాగం ఆధ్వర్యంలోని న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్ (ఎన్ఆర్సీ )లో పోషణ్ అభియాన్ వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పోషకాహారంపై అవగాహన పెంపొందించడం, పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని కెజీహెచ్ ఇంచార్జి సూపరేంటెండెంట్ డాక్టర్ మద్ది చంద్రశేఖర్ (తరువాయి 8వ పేజీలో)

## పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే
# కూటమి ప్రభుత్వ ధ్యేయం
### శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : ప్రజల సంక్షేమం, గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నర్సీపట్నం మండలం కొత్త లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే శంకర్‌రావు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేశారు. గ్రామ సమస్యలు తెలుసుకుంటూ అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌రావు



మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి సమర్థవంతమైన నాయకత్వాన్ని, ప్రజాసేవను చూసి తాము ఎంతో నేర్చుకుంటున్నామని కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే (తరువాయి 8వ పేజీలో)

# నేడు పాయకరావుపేటకు సీఎం చంద్రబాబు రాక
## ఏర్పాట్లును పర్యవేక్షించిన రాష్ట్ర మంత్రులు
### పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల చారిత్రాత్మక ఘట్టం..!

నక్కపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను తీసుకువచ్చే ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి పాయకరావుపేట వేదిక కానుంది. నేడు పోలవరం ఎడమ కాలువ ద్వారా నీరు విడుదల సందర్భంగా నిర్వహించనున్న జలహారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో జలహారతి కార్యక్రమంతో పాటు బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, పోలవరం ఎడమ కాలువ వద్ద జలహారతి నిర్వహించనున్న ప్రాంతాన్ని మంగళవారం సందర్శించారు. జలహారతి కార్యక్రమం, (తరువాయి 8వ పేజీలో)



## ఉత్తరాంధ్ర సాగునీటి ముఖచిత్రంపై సువర్ణాక్షర సంతకం పోలవరం ఎడమ కాలువ: మంత్రులు

నక్కపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర సాగునీటి ముఖచిత్రంపై సువర్ణాక్షర సంతకం పోలవరం ఎడమ కాలువ అని పలువు మంత్రులు సంతోషంతో అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సుమారు నాలుగు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించిన అపర భగీరథుడు నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర సాగునీటి ముఖచిత్రాన్ని మార్చే ప్రతిష్ఠాత్మక పోలవరం ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో పాయకరావుపేటలో జలహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ఏర్పాట్లను హోం మంత్రి వంగలపూడి అనిత, వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర అధికారులు, పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జలహారతి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో జన సమీకరణ, సభా ఏర్పాట్లు, తాగునీరు, ఆహారం సరఫరా తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. సభకు హాజరయ్యే ప్రజలు, కార్యకర్తలకు (తరువాయి 8వ పేజీలో)

## భీమిలి పీహెచ్సీలో వన్ స్టాప్ సెంటర్
# ప్రారంభించిన గంటా

విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త : భీమిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వన్ స్టాప్ సెంటర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం భీమిలితో పాటు రాష్ట్రంలో మరో 10 వన్ స్టాప్ సెంటర్లు మంజూరు చేసిందని. మహిళల్లో ధైర్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గృహ హింసతో పాటు వేధింపులు, దౌర్జన్యాలను అరికట్టడానికి ఉద్దేశించిన వన్ స్టాప్ సెంటర్ మహిళ రక్షణలో సాయంగా నిలుస్తుందన్నారు. ఈ సెంటర్లలో బాధిత మహిళలకు తాత్కాలిక వసతి, పోలీస్, మెడికల్, లీగల్, సైకాలజీ కౌన్సెలింగ్ ఒకే చోట లభిస్తుందని వివరించారు. మహిళ ఎస్.ఐ. సహా సెంటర్ అడ్మినిస్ట్రేటర్, పారా లీగల్,



సైకాలజీ కౌన్సిలర్ తదితర 13 మంది సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మహిళ రక్షణలో దేశంలోనే విశాఖ మొదటి స్థానంలో నిలిచిందన్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాధుర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మారికవలస గురుకులం సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే గంటా
### విద్యార్థుల తల్లిదండ్రులుతో సమావేశమైన ఎమ్మెల్యే గంటా, కలెక్టర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త : మారికవలస ఎస్టీ గురుకుల పాఠశాల సమస్యకు ఎట్టకేలకు తెరపడింది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి గౌతమిలు మంగళవారం గురుకులంలో దాదాపు గంట పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో (తరువాయి 8వ పేజీలో)

## నేటి అర్ధరాత్రి నుంచి విశాఖలో
# ఆర్మీ నియామక ర్యాలీ
### సెప్టెంబర్ 2 అర్ధరాత్రి నుంచి 20 వరకు విశాఖలో నిర్వహణ
### రాష్ట్రం లోని అన్ని జిల్లాలనుంచి హాజరు కానున్న 10,350 మంది అభ్యర్థులు : జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త : అగ్నివీర్ పథకం కింద సెప్టెంబర్ 2 అర్ధరాత్రి నుంచి 20వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న ఆర్మీ నియామక ర్యాలీకి అన్ని ఏర్పాట్లు దాదాపుగా పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మంగళవారం తెలిపారు. మిగిలి ఉన్న పనులను బుధవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ర్యాలీ నిర్వహించడంతో పాటు ఆర్.కె. బీచ్ రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి 1.6 కిలోమీటర్ల రన్నింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల నుంచి సుమారు 10,350 మంది అభ్యర్థులు హాజరు కానున్న నేపథ్యంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. ర్యాలీ (తరువాయి 8వ పేజీలో)

## సాంకేతికతను సమర్థవంతంగా
# వినియోగించాలి
### విభిన్న సాంకేతికతలు కలసి పనిచేయాలి
### ఏయూలో ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు క్వెస్ట్-ఏఐ



విశాఖపట్నం , సెప్టెంబర్ 1, ప్రభాత వార్త : సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు సక్రమంగా వినియోగించడం ఎంతో ప్రధానమని ఐఐటి తిరుపతి డైరెక్టర్ ఆచార్య కె.ఎన్ సత్యనారాయణ అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ (తరువాయి 8వ పేజీలో)

## రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలకు
# 6 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ల ఏర్పాటు
### మేలైన విద్యనందించడానికి ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను తీసుకువచ్చింది
### తల్లిదండ్రుల కోరిక ప్రకారం చేయడానికి ప్రయత్నిస్తాం
### గత ఏడాది 143 కోట్ల రూపాయలతో మౌలిక వసతుల కల్పన
### గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ ఎం. ఎం. నాయక్

విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాత వార్త : గిరిజన విద్యార్ధని,విద్యార్థులకు మేలైన విద్యనందించాలని విశాఖపట్నంలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రభుత్వానికి పిల్లల భవిష్యత్ ముఖ్యమని, పిల్లలను ఎవరూ ప్రభావితం చేయకూడదని, తల్లిదండ్రుల అభిప్రాయాలను గౌరవించి, వారి కోరిక (తరువాయి 8వ పేజీలో)

## ఉత్తరాంధ్రలో
# గోదారమ్మ పరవళ్లు



- పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ గోదావరి జలాలు..
- నాలుగు నదుల్ని దాటుకుంటూ.. తూర్పు కనుమల్లో దారి చేసుకుంటూ గోదారి..!
- 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్ష మందికి తాగునీరు అందేలా ప్రణాళిక..
- వచ్చే ఏడాది విశాఖ వరకూ..ఆపై ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం..
- నేడు పాయకరావుపేటలో గోదావరి జలాలకు సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జల హారతి.!

నక్కపల్లి , సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : పోలవరం ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా గోదారమ్మ ఉత్తరాంధ్రవైపు పరుగులు పెట్టనుంది. నాలుగు నదుల్ని దాటుకుంటూ తూర్పు కనుమల్లో దారి చేసుకుంటూ గోదారి ఉత్తరాంధ్ర ప్రాంతానికి కదలి రానుంది. రేపు అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చిన గోదావరి జలాలకు హారతి ఇచ్చి స్వాగతం పలకనున్నారు. కాలువపై నిర్మించిన (తరువాయి 8వ పేజీలో)

## 66 ఇళ్లు.. 177 కుటుంబాలుగా
# ఎలా మారాయి?

- విశాఖ సౌత్, వెలంపేట లక్ష్మీనగర్‌లో లబ్ధిదారుల జాబితాపై అనుమానాలు
- స్థానిక నేతల బంధువుల పేర్లు చేర్చారన్న ఆరోపణలు!
- జీవీఎంసీ యూసీడీ సిబ్బందే జాబితా తయారు చేశారన్న విమర్శలు..
- వాస్తవ నివాసితుల సంఖ్యపై సమగ్ర విచారణకు డిమాండ్



(ప్రభాతవార్త -విశాఖపట్నం)

విశాఖ సౌత్ నియోజకవర్గం, వెలంపేట (పెద్ద పోస్టాఫీస్) లక్ష్మీనగర్‌లో పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్న జీవీఎంసీ నిర్ణయం నేపథ్యంలో లబ్ధిదారుల జాబితాపై కొత్త వివాదం తెరపైకి వచ్చింది. అసలు అక్కడ ఉన్న కుటుంబాల సంఖ్యకు, (తరువాయి 8వ పేజీలో)

## పోలవరం ఎడమ ప్రధాన కాలువ వద్ద మంత్రుల సంబరాలు

(7వ పేజీ తరువాయి)

తెలిపారు. హోం మంత్రి అనిత తన కుమారుడు నిఖిల్‌తో కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో-ఆర్డినేటర్ బెందాళం అశోక్, బడేటి రాధా కృష్ణ, కూన రవి కుమార్, వరు పుల సత్యప్రభ గారు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ప్రగడ నాగేశ్వరరావు, దాడి రత్నాకర్, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, చించెలపు పద్దు,వినోద్ రాజు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, విలియం కేరి, ఏళ్ల వరహాలు, మజ్జూరి నారాయణరావు, పలువురు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 26వ వార్డులో చింతకాయల పద్మావతి పర్యటన

(7వ పేజీ తరువాయి)

వికలాంగులకు పింఛన్ నగదును అందజేస్తూ, వారిని ఆప్యాయంగా పలకరించారు. లబ్ధిదా రుల యోగక్షేమాలను, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహకారంతో నర్సీపట్నం పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

(7వ పేజీ తరువాయి)

తన క్యాంప్ కార్యాల యంలో క్రీడాకారులు, కోచ్, ప్రజాప్రతినిధులు స్పీకర్ అయ్యన్న పాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన ప్రతిభావంతులైన క్రీడాకారులను స్పీకర్ ప్రత్యేకంగా ప్రశంసించి, భవిష్యత్తులో వీరు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు, ప్రోత్సాహం అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ?ఈనెల 21 నుండి 23 వరకు ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పోటీల్లో నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన 18 మంది క్రీడాకారులు పాల్గొనగా, అందులో అద్భుత ప్రతిభ కనబరిచి ఆరుగురు మెడల్స్ కైవసం చేసుకున్నారు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ కమిటీ ఆధ్వర్యంలో అనకాపల్లిలో నిర్వహించిన 6వ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారిని ఈ జాతీయ పోటీలకు ఎంపిక చేసి తీసుకెళ్లినట్లు కోచ్ ప్రియాంక తెలిపారు. స్థానిక గ్రామీణ ప్రాంతం నుంచి క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో గర్వకారణమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు రిటైర్డ్ ఎంఈఓ అప్పలస్వామి మాస్టారు, పీడీ బుల్లబ్బాయి, కేజీబీవీ ప్రిన్సిపాల్, పేట ఈశ్వరమ్మ తదితరులు పాల్గొని స్పీకర్ అయ్యన్నపాత్రుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## రూ.8 కోట్ల అభివృద్ధి పనులకు గంటా శంకుస్థాపన

(7వ పేజీ తరువాయి)

వివరించారు. 1 వ వార్డులో రూ. 1.62 కోట్లతో విశ్వం గ్రాండ్ నుంచి చిట్టివలస రామాలయం వరకు డ్రెయిన్.. అలాగే రూ. 1.34 కోట్లతో శుభం లే అవుట్ లో డ్రెయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 1, 2, 3 వార్డుల్లోని బాలాజీనగర్, చిట్టివలస, నమ్మివానిపేట, బీచ్ రోడ్డు జలగెడ్డ శ్మశాన వాటికల్లో టాయ్ లెట్, బాత్రూం, బర్నింగ్ ప్లాట్ ఫాం, లైటింగ్ సౌకర్యాల కల్పనకు రూ.1 కోటి ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇవి కాకుండా నాలుగు వార్డుల్లోనూ రోడ్లు, డ్రెయిన్లు, మోడ్రన్ టాయ్ లెట్లు, బాక్స్ క్రికెట్ సౌకర్యం కల్పించనున్నామన్నారు. మున్సిపల్ మార్కెట్లో నీరు, లైట్లు లేక ఇబ్బంది పడుతున్నామని వ్యాపారులు ఫిర్యాదు చేయడంతో తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలని జెడ్.సి.ని గంటా ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, గాడు చిన్ని కుమారి లక్ష్మి, పాసి నరసింగరావు, కొప్పల రమేష్, దండి వెంకటేష్, పాసి త్రినాథ్, కనకల అప్పలనాయుడు, వై. అనిల్ ప్రసాద్, జీరు సత్యం, చురకల రమణ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌నగర్‌లో కలెక్టర్, ఎమ్మెల్యే గంటా పెన్షన్ల పంపిణీ

(7వ పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో .4 వేల నుంచి 15 వేలు అందజేస్తున్నామని వివరించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీల సహా అనేక టూరిజం, హౌసింగ్ ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చెట్టుపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, సారిపల్లి శ్రీనివాస్, మంగాదేవి, దొరబాబు, పాసి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మారికవలస గురుకులం సమస్యకు పరిష్కారం: ఎమ్మెల్యే గంటా

(7వ పేజీ తరువాయి)

చర్చించి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొన్నారు. మారికవలస నుంచి వేరే ప్రాంతాల్లోని గురుకులాల్లో చేరిన విద్యార్థులు ఆయా గురుకులాల్లో చదువుకోవచ్చుని.. అలా వద్దనుకునే వారు లేఖ ఇస్తే మారికవలసలోనే కొనసాగిస్తామని గంటా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఈ ప్రతిపాదనకు తల్లిదండ్రులు ఆమోదం తెలిపారని.. 35 మంది పిల్లలను మారికవలసలోనే కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. గిరిజన విద్యార్థుల ఉన్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రం వ్యవహారం వారం రోజులుగా రాంగ్ టర్న్ తీసుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రుల మనో భావాలను ప్రభుత్వం ఎంతో గౌరవిస్తుందని.. పిల్లల్నీ వారి తల్లిదండ్రుల్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వం కు ఏ కోశాన లేదని పేర్కొన్నారు. నీట్, ఐఐటీ శిక్షణ తీసుకునే 600 మందికి ఈ కేంద్రం సరిపోని పక్షంలో అదనపు వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.

## 66 ఇళ్లు.. 177 కుటుంబాలుగా ఎలా మారాయి?

(7వ పేజీ తరువాయి)

ప్రస్తుతం లబ్ధిదారులుగా చూపుతున్న 177 కుటుంబాల సంఖ్యకు భారీ వ్యత్యాసం ఉందన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం.. తొలుత అక్కడ సుమారు 66 ఇళ్లే ఉండగా, ఇప్పుడు లబ్ధిదారుల సంఖ్య 177కు చేరింది. ఈ సంఖ్య ఎలా పెరిగిందన్నదే ప్రధాన ప్రశ్నగా మారింది. ఎక్కువ ఇళ్లను చూపించేందుకు స్థానికంగా ప్రభావం ఉన్న కొందరు నాయకులు తమ బంధువుల పేర్లను సైతం జాబితాలో చేర్చించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కు తెలియకుండా ఈ తంతు జరిగిందనే ఆరోపణలు ఉన్నాయి.

### యూసీడీ సర్వేపైనే అనుమానాలు

లక్ష్మీనగర్‌లోని పేద కుటుంబాల వివరాలను సేకరించి జాబితా రూపొందించడంలో జీవీఎంసీ యూసీడీ విభాగం సిబ్బంది కీలకంగా వ్యవహరించారన్న సమాచారం ఉంది. దీంతో యూసీడీ సిబ్బంది నిర్వహించిన సర్వే ఎలా జరిగింది? ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారా? వాస్తవంగా అక్కడ నివసిస్తున్న కుటుంబాలను మాత్రమే గుర్తించారా? లేక స్థానిక నాయకుల సూచనల ఆధారంగా పేర్లు చేర్చారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వీళ్ళు కూడా.. స్థానిక నాయకుల ప్రలోభాలకు గురై లిస్టులో అందజేసినట్టు సమాచారం.

ఒకప్పుడు 66 ఇళ్లు ఉన్న ప్రాంతంలో 177 కుటుంబాలు ఎలా వచ్చాయి?
అదనంగా చేరిన కుటుంబాలు నిజంగా అక్కడే నివసిస్తున్నారా?
జాబితాలో ఉన్న వారిలో స్థానికేతరులు లేదా బంధువుల పేర్లు ఉన్నాయా?
యూసీడీ సర్వేకు ఆధారమైన రికార్డులు ఏమిటి?
అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

### రికార్డులు బయటపెడితే అసలు విషయం తేలుతుంది

177 కుటుంబాల జాబితాకు ఆధారమైన యూసీడీ సర్వే రికార్డులు, ఇంటింటి వివరాలు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామాలు, ఆధార్/రేషన్ కార్డు, విద్యుత్ కనెక్షన్ తదితర ఆధారాలను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి బయటపడే అవకాశం ఉంది. పేదలకు ఇళ్లు అందించడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వ ప్రయోజనం అందాలని స్థానికులు కోరుతున్నారు. లబ్ధిదారుల సంఖ్య పెరగడం వెనుక ఎవరెవరి పాత్ర ఉందో తేల్చేందుకు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

66 నుంచి 177 కుటుంబాలుగా సంఖ్య పెరగడానికి అసలు కారణమేంటి?
ఈ ప్రశ్నకు జీవీఎంసీ అధికారులు అధికారిక రికార్డులతో సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

(7వ పేజీ తరువాయి)

ఇలాంటి అనుభవజ్ఞులైన నేతల మార్గదర్శకత్వం యువ ప్రజాప్రతి నిధులకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనలు, ఆశయాలు కలిగిన వ్యక్తి అని కొనియాడుతూ ఆయనకు పుట్టినరోజు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీ రామారావు హయాంలో ప్రారంభమైన పింఛన్ల సంక్షేమ సంప్రదాయాన్ని నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరింత పారదర్శకంగా ముందుకు తీసుకెళు న్నారని, ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్ అందజేస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 61 లక్షల 92 వేల 396 మంది పింఛన్ దారులకు నెలకు రూ.2,694 కోట్లు అందిస్తు న్నామని తెలిపారు. అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 50 వేల 725 మందికి నెలకు రూ. 107 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 41 వేల మందికి రూ. 17.45 కోట్లు, నర్సీపట్నం మండలంలో 5,082 మందికి రూ. 2.15 కోట్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే 459 గృహాలున్న కొత్త లక్ష్మీపురం పంచాయతీలో 279 మంది పింఛన్‌దారులకు నెలకు రూ.11.82 లక్షలు అందజేస్తున్నామని చెప్పారు. వృద్ధులు, ఒంటరి మహిళలకు నెలకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000, మంచా నికే పరిమితమైన వారికి మెడికల్ పింఛన్ కింద రూ.15,000, డయాలసిస్ బాధితులకు రూ.10,000 చొప్పున అందిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే డయాలసిస్ కేంద్రం కోసం విశాఖ పట్నం వెళ్లకుండా నర్సీపట్నంలోనే కేంద్రాన్ని ఏర్పా టు చేశామన్నారు. నియోజకవర్గంలో అన్ని శాఖల ద్వారా రూ.532 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, ఒక్క నర్సీపట్నం మండలంలోనే నరేగా, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ పనులకు సుమారు రూ.60 కోట్లు ఖర్చు చేశామని స్పీకర్ తెలిపారు. కొత్త లక్ష్మీపురం పంచాయతీలో సీసీ రోడ్లు, డ్రైన్లకు రూ. 68 లక్షలు, శ్మశానవాటికకు రూ. 10 లక్షలు కేటాయించామని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన పోలవరం-గోదావరి జలాలను తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రేపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న చారిత్రాత్మక పోలవరం జలహారతి కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, నాయకులు సుకల రమణమ్మ, మండల పార్టీ ప్రెసిడెంట్ అప్పలనాయుడు, శ్రీరంగ స్వామి బోలెం చినబాబు, రాజమల్లు స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో పోషణ్ అభియాన్ వారోత్సవాలు ప్రారంభం

(7వ పేజీ తరువాయి)

నాయుడు అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, కేజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ రమణ , డీఎంహెచ్‌వో డాక్టర్ . పి. జగదీశ్వర్ రావు, , చిన్నపిల్లల విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ . బి.ఎస్. చక్రవర్తి, ప్రొఫెసర్ డాక్టర్ చౌదరి బాబుతో కలసి ఆసుపత్రి ఎన్ఆర్సీ సెంటర్‌లో పోషణ్ అభియాన్ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ఆర్సీకి అవసరమైన ఆహారం, పరిపాలనా పరమైన సహకారాన్ని నిరంతరం అందిస్తున్నామని అన్నారు. ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ రమణ మాట్లాడుతూ, కేజీహెచ్ ఎన్ఆర్సీ రాష్ట్రంలోనే ముందంజలో ఉంటూ, అన్ని కార్యక్రమాలను వివిధ విభాగాల సమన్వయంతో అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తోందని అభినందించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ పి. జగదీశ్వర్ రావు మాట్లాడుతూ, తల్లుల్లో పిల్లల పోషణపై అవగాహన పెంచడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, గత మూడేళ్లుగా ఎన్ఆర్సీని బలోపేతం చేయడంలో చిన్నపిల్లల విభాగం చేస్తున్న కృషిని అభినందించారు. ఆసుపత్రి పిల్లల వైద్య విభాగం అధిపతి డాక్టర్ బి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ, గర్భధారణ నుంచి బిడ్డకు రెండేళ్లు పూర్తయ్యే వరకు తొలి 1000 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఆహార వైవిధ్యం, తగిన కేలరీలు, ప్రొటీన్లు, విటమిన్లు, సూక్ష్మపోషకాలు అందించడం ద్వారా పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు బలమైన పునాది వేయవచ్చన్నారు. డాక్టర్ అర్చన, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పీడియాట్రిక్స్ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరించగా, డాక్టర్.సందీప్, అసోసియేట్ ప్రొఫెసర్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. డాక్టర్. తాతం నాయుడు, డాక్టర్. రమ్య, ఎన్ఆర్సీ వైద్యాధికారులు డాక్టర్. మాధవి, డాక్టర్. వినీల, సిబ్బంది, వైద్య విద్యార్థులు, స్టాఫ్ నర్సులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్ఆర్సీ లో వారం రోజుల పాటు ఆహార వైవిధ్యం, తొలి 1000 రోజుల్లో పోషణ, సమతుల ఆహారం, పోషకాహార లోప నివారణపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి., బిసిలకు 6 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ల ఏర్పాటు

(7వ పేజీ తరువాయి)

ప్రకారం చేయడానికి ప్రయత్నిస్తామని సమస్యల గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ ఎం. ఎం. నాయక్ వెల్లడించారు. గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శి గౌతమి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ లతో కలిసి కలెక్టరేట్‌లోసోమవారం మధ్యాహ్నం ఆయన మీడియా సమావేశం లో మాట్లాడారు. ఈ సమావేశంలో నాయక్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా సంక్షేమ పాఠశాలలు, హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. గత ఏడాది 143 కోట్ల రూపాయలు వెచ్చించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు వ్యాధులు సంభవించకుండా, శుద్ధి చేసిన తాగునీరు అందించేందుకు ఆర్‌వో ప్లాంట్లు, మరుగుదొడ్లు ఇతర ప్రాథమిక మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. గత ఏడాదిన్నరగా విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకువచ్చామని, చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం 'మైల్' అలాగే 'ఎఫ్ఎల్ఎన్' (ఫంక్షనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నమన్నారు. ప్రస్తుత సీఓఈ లలో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో, ప్రయోగాత్మకంగా 5 నుండి 12వ తరగతి వరకు కాకుండా కేవలం ఇంటర్మీడియట్ విద్యార్థులకు మాత్రమే ప్రత్యేక కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ ప్రవేశ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 6 సీఓఈలను ఏర్పాటు చేస్తున్నా మని, ఇందులో ఎస్సీలకు 3 (తాడికొండ, మేఘాద్రిగడ్డ, కోట), ఎస్టీలకు 1 (మారికవలస), బీసీలకు 2 చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. వైజాగ్ విద్యాకేంద్రంగా ఉన్నందున మారికవలస బాలుర రెసిడెన్షియల్ భవనం సీఓఈకి అనుకూలంగా ఉందని ఎంపిక చేయడం జరిగిందని, బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ప్రముఖ విద్యాసంస్థ 'ఫిజిక్స్ వాలా' ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెరో 150 సీట్లు చొప్పున 300 మంది ఎం పి సి, 300 బై పి సి. కలిపి 600 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తున్నామన్నారు. 10వ తరగతి మార్కుల ఆధారంగా గురుకులం సెక్రటరీ పర్యవేక్షణలో అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కో-ఎడ్యుకేషన్ పద్ధతిలో బోధన, ఆన్‌లైన్ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు విద్యా సంవత్సరం నష్టపోకుండా మారికవలసలోని పాఠశాల విద్యార్థులను తల్లిదండ్రుల సమ్మతితో సమీపంలోని శ్రీకృష్ణాపురం, మారికవలస గర్ల్స్ సీఓఈ, ఇతర పాఠశాలలకు సర్దుబాటు చేశామని, మూడు రోజుల పాటు సీనియర్ అధికారులు, పాడేరు ఐటీడీఏ పీవో తల్లిదండ్రులతో సమావేశమై వారి అభీష్టం మేరకు విద్యార్థులను సర్దుబాటు చేశామన్నారు. మాడుగుల ప్రాంతానికి చెందిన 39 మంది విద్యార్థులను వారి కోరిక మేరకే పంపించమని, 26వ తేదీన పాడేరు వద్ద కొందరు బస్సును ఆపి ధర్నా చేయడంతో, విద్యార్థులు కోరిన విధంగా ఆ 39 మందిని తిరిగి మారికవలస లోనే కొనసాగించాలని నిర్ణయించామని, ప్రస్తుతం మారికవలస, శ్రీకృష్ణాపురంలలో విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందన్నారు. ఏకలవ్య (ఈఎంఆర్ఎస్ ), ఆశ్రమ పాఠశాలల్లో ఇప్పటికే కో-ఎడ్యుకేషన్ అమలులో ఉందని, విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు మాత్రమే ప్రభుత్వానికి ప్రాధాన్యత అని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు.

## నేడు పాయకరావుపేటకు సీఎం చంద్రబాబు రాక

(7వ పేజీ తరువాయి)

బహిరంగ సభ ఏర్పాట్లపై అధికారులకు మంత్రి వంగలపూడి అనిత పలు సూచనలు చేశారు. వేలాది మంది రైతులు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై పోలీసు అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఘన స్వాగతం పలికేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని మంత్రులు సూచించారు. ఏర్పాట్ల పరిశీలనలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యం మాన్ పటేల్ తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర సాగునీటి ముఖచిత్రంపై సువర్ణాక్షర సంతకం పోలవరం ఎడమ కాలువ

(7వ పేజీ తరువాయి)

ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, ఆహారం వంటి మౌలిక సదుపాయాల్లో ఎలాంటి లోటు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పి.ఎల్.పురం వద్ద ఏర్పాటు చేస్తున్న సభా వేదికను మంత్రులు పరిశీలించారు. వేదిక, ర్యాంప్, గ్యాలరీలు తదితర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల్లో సుమారు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలు కూడా తీరనున్నాయన్నారు. అపర భగీరథుడిలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించి పోలవరం ఎడమ కాలువ పనులను పూర్తి చేయించి ప్రారంభోత్సవం నిర్వహించుకోవడం హర్షణీయమని మంత్రి అనిత అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ఉత్తరాంధ్ర రైతాంగానికి కొత్త ఆశలు కల్పిస్తుందని, ఈ ప్రాజెక్టు ప్రాంత వ్యవసాయ రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు.

## నేటి అర్ధరాత్రి నుంచి విశాఖలో ఆర్మీ నియామక ర్యాలీ

(7వ పేజీ తరువాయి)

సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఇద్దరు నోడల్ అధికారులను నియమించారు. ర్యాలీ ప్రాంగణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, లైటింగ్, బారికేడింగ్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు. అభ్యర్థుల రాకపోకలకు అంతరాయం లేకుండా ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలని పోలీస్ శాఖకు సూచించారు.వైద్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ర్యాలీ ప్రాంగణం, రన్నింగ్ సైట్ వద్ద వైద్య బృందాలు, అంబులెన్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అగ్నిప్రమాద నివారణ చర్యల్లో భాగంగా ఫైర్ టెండర్‌ను, విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ర్యాలీకి సంబంధించిన తేదీలు, అర్హతలు, వేదిక, ఇతర సూచనలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలకు అప్పగించిన పనులను ర్యాలీ ప్రారంభానికి ముందే పూర్తి చేసి, లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి, కల్నల్ అమరేష్ సింగ్, ఇంచార్జి డీఆర్వో టి. గోవిందు, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్యారోగ్య శాఖ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దంత సంరక్షణ, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### ఎయూ రెక్టార్ పులిపాటి కింగ్



విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు, సిబ్బంది దంత సంరక్షణ, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఏయూ రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్ అన్నారు. మంగళవారం ఏయూ వైద్య శాలలో ఏయూ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన- బోధనేతర సిబ్బంది కోసం గీతం దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం రెక్టార్ ఆచార్య పి.కింగ్ మాట్లాడుతూ సిబ్బంది, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ఉపయుక్తంగా వివిధ వైద్య శిబిరాలను కాలానుగుణంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ జి.వి.ఎస్ శర్మ, మెంబర్ ప్రొఫెసర్ ఈశ్వర్ కుమార్, హెల్త్ సర్వీసెస్ ఇంచార్జ్ డాక్టర్ జి.ఏ.వి రామేశ్వర్, ఏయూ వైద్యశాల సిబ్బంది కార్యక్రమాన్ని సమన్వయం చేసి, సమర్థవంతంగా నిర్వహించారు.

## ఉత్తరాంధ్రలో గోదారమ్మ పరవళ్లు..

(7వ పేజీ తరువాయి)

రెగ్యులేటర్ ను ఆన్ చేసి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు విడిచి పెట్టనున్నారు. రేపు మధ్యాహ్నం 2.20 గంటలకు పాయకరావుపేటకు చేరుకోనున్న ముఖ్యమంత్రి.. పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే జలాలకు జల హారతి ఇచ్చి నీటిని విడుదల చేయనున్నారు. అనంతరం సమీపంలోనే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ ఏడాదిలోనే అనకాపల్లికి గోదావరి నీళ్లు తీసుకెళ్తామని సంకల్పం చేసిన సీఎం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ నీటిని విడుదల చేయనున్నారు.

### నదులు.. కొండలు దాటుకుని గోదావరి పరుగులు...

ప్రస్తుతం ఎడమ ప్రధాన కాలువ ద్వారా విడిచి పెడుతున్న నీటి ద్వారా మొత్తం నాలుగు జిల్లాల పరిధిలోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. 5.23 లక్షల మంది దాహార్తి తీరనుంది. ఎడమ కాలువ నిర్మాణం కోసం ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం రూ.4,192 కోట్ల ఖర్చు చేసింది. పోలవరం ఎడమ కాలువ ద్వారా ప్రవహిస్తున్న గోదావరి జలాలు ఈ జిల్లాల్లో ఉన్న పంపా, తాండవ, వరాహ, శారద నదుల్ని దాటుకుని, ఏలేరు కాలువ, తూర్పు కనుమలపై సంక్లిష్టమైన నిర్మాణాల మీదుగా ఉత్తరాంధ్రకు చేరుకోనున్నాయి. పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో భాగంగా వివిధ నదీ ప్రవాహాల వద్ద సైఫన్లు.. అక్విడెక్టులను జలవనరుల శాఖ నిర్మించింది. ఈ నదుల ప్రవాహానికి కొన్ని చోట్ల ఎగువన..ఇంకొన్ని చోట్ల ప్రవాహానికి దిగువ నుంచి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నిర్మాణం జరిగింది. ఏలేరు నది బెడ్ లెవల్ కు దిగువన గోదావరి జలాలను తరలించేందుకు సైఫన్ నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. పంపా నది ఎగువ నుంచి అక్విడక్ట్ నిర్మించి పోలవరం ఎడమ కాల్వ ద్వారా గోదావరి జలాలకు ఇంజనీర్లు మార్గం సుగమం చేశారు. పంపా నదిపై అక్విడెక్ట్ నిర్మాణానికి 30 మీటర్ల లోతు వరకు 312 పైల్స్‌తో పునాదుల వేసి అక్విడెక్ట్ ను నిర్మించారు. 10,634 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యాన్ని తట్టుకునేలా తాండవ నదిపై 6 వెంట్లతో 447 మీటర్ల పొడవున అక్విడక్టు నిర్మాణం జరిగింది.

### భవిష్యత్తులో 8 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ...

ప్రస్తుతం ఎడమ కాల్వ ద్వారా విడుదల చేస్తున్న గోదావరి జలాలతో అనకాపల్లి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం కలగనుంది. పాయకరావుపేట అక్విడెక్టు నుంచి సీఎం విడుదల చేయనున్న జలాలు అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జలవనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరగనుంది. మొత్తంగా 23.44 టీఎంసీల గోదావరి జలాలు సాగు, తాగు నీటితో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు వినియోగించేలా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానించేలా 213 కిలోమీటర్ల పొడవున పోలవరం ఎడమ ప్రధాన కాలువ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానం ద్వారా అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల ఎగువ ప్రాంతాలకు గోదావరి నీరు తరలించేలా ప్రభుత్వం ప్రణాళికలు చేసింది. తద్వారా ఎడమ ప్రధాన కాలువ సహా ఉత్తరాంధ్రలో జిల్లాల్లో మొత్తం 8 లక్ష ఎకరాలకు సాగునీరు, ఆ ప్రాంత ప్రజలకు తాగునీరు అందించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది.

# సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలి

(7వ పేజీ తరువాయి)

సదస్సు క్వాంటం ఎన్‌హేన్స్‌డ్ సస్టైనబుల్ టెక్నాలజీ ఫర్ ఏఐ సిస్టమ్స్ ( క్వెస్ట్-ఏఐ ) సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సాంకేతికతను సరైన రీతిలో ఉపయోగించుకోవడానికి ముందుగానే సరైన అవగాహన అవసరమన్నారు.

సాంకేతికత ఇంధన, ఆరోగ్య, వ్యవసాయ, తయారీ రంగాలను మార్చేస్తోందన్నారు. సమాజం మనం ఒక ప్రధానమైన మార్పు దిశగా వెళుతోందని, భూగోళానికి ముప్పు కలిగించకుండా ఈ సాంకేతికతలను మరింత శక్తివంతంగా మార్చాలని సూచించారు. నేడు విభిన్న శాస్త్రాల మధ్య సరిహద్దులు చెరిగిపోతున్నాయన్నారు. ఇంజనీరింగ్ విభాగాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. తదుపరి సాంకేతిక విప్లవం ఒకే ఒక సాంకేతికతకు చెందింది కాదని, విభిన్న సాంకేతికతల సమిష్టి కలయికగా ఇది నిలుస్తుందన్నారు. క్వాంటం కంప్యూటింగ్ అనేది క్లాసికల్ కంప్యూటర్లకు పూర్తి ప్రత్యామ్నాయం కాదని, భవిష్యత్తులో ఇవి రెండూ కలిసి పనిచేసే 'హైబ్రిడ్' నమూనానే ఎక్కువగా ఉంటుందన్నారు. "క్వాంటంను ఎక్కడ ఉపయోగించాలి?" అని కాకుండా "ఏ సమస్యను పరిష్కరించడానికి క్వాంటం అవసరం?" అని మనం ప్రశ్నించుకోవాలన్నారు. భారత ప్రభుత్వం రూ. 6000 కోట్ల బడ్జెట్‌తో 'నేషనల్ క్వాంటం మిషన్' ను ప్రారంభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 'క్వాంటం వ్యాలీ' మాత్రమే కాకుండా సమగ్రమైన 'క్వాంటం ఏఐ ఎకోసిస్టమ్'ను నిర్మించే అరుదైన అవకాశం ఉంది. ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌లు, ఐబీఎం , టీసీఎస్ వంటి భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషి ద్వారా త్వరలోనే ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయడానికి చర్యలు జరుగుతున్నాయని వివరించారు.

క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ ) రంగాల్లో పరిశోధనలు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, వాటిని ఆచరణలోకి తీసుకువచ్చి సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అందించాల్సిన అవసరం ఉందని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ అన్నారు. యువత విభిన్నశాస్త్ర సంబంధ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత రెండున్నర దశాబ్దాలలో సాంకేతిక వికాసం గణనీయంగా పెరిగిందని, ప్రస్తుతం కృత్రిమ మేధ రంగంలో గణితానికి అత్యంత కీలకమైన పాత్ర ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. గణిత సాంకేతికతలు ఏఐ అభివృద్ధికి కీలకంగా మారాయని వివరించారు. ఏ రంగానికి చెందిన నిపుణులైనా ఇతర విభాగాలపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. భవిష్యత్ సాంకేతికత విభిన్న శాస్త్ర విభాగాల సమన్వయంతోనే అభివృద్ధి చెందుతుందని చెప్పారు. భవిష్యత్ తరం యువతను సిద్ధం చేసే విధంగా ఏయూలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, సుస్థిర సాంకేతికతల సమన్వయంతో భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన పరిష్కారాలను రూపొందించేందుకు క్వెస్ట్ ఏఐ అంతర్జాతీయ వేదికలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఫెడరేషన్ యూనివర్సిటీ (ఆస్ట్రేలియా) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లెక్చరర్ నబిల్ మహమ్మద్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఏఐ), సస్టైనబుల్ టెక్నాలజీ, ఇంధన రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఏఐ అభివృద్ధికి అవసరమైన భారీ స్థాయి కంప్యూటింగ్ సామర్థ్యం, విద్యుత్ వినియోగం, ఇంధన అవసరాలు భవిష్యత్తులో ముఖ్యమైన సవాళ్లుగా మారే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో పరిశోధన, విద్యార్థుల మార్పిడి, అంతర్జాతీయ సహకారం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ వంటి రంగాల్లో కలిసి పనిచేసే అవకాశాలను అన్వేషించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా సహకారాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు.

జపాన్‌లోకి ఒసాకా విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ మార్వాన్ ధారిం మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య విద్యా, పరిశోధనా రంగాల్లో పరస్పర సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులతో కలిసి మూడు రోజులపాటు గడపడం, వారితో తన పరిశోధనా అనుభవాలను పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా జపాన్, భారత్‌ల మధ్య పరిశోధనా సహకారానికి సంబంధించిన అంశాలను విద్యార్థులతో పంచుకోవడం తనకు ప్రత్యేక అనుభూతిని ఇచ్చిందన్నారు. భవిష్యత్తులో జపాన్‌లో చదువుకోవాలని లేదా ఉన్నత విద్యను అభ్యసించాలని ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జపాన్‌లో విద్య, పరిశోధనలకు ఉన్న అవకాశాలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. భారత్ ప్రస్తుతం సాంకేతిక రంగంలో మరో కీలక పరివర్తన దశలోకి అడుగుపెడుతోందని అసోసియేట్ ప్రొఫెసర్- ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్(బాండ్ యూనివర్సిటీ-ఆస్ట్రేలియా) గ్రిగొరీ స్కుల్మోస్కీ అన్నారు. క్వాంటమ్ టెక్నాలజీని కృత్రిమ మేధస్సు (ఏఐ )తో అనుసంధానించి, భవిష్యత్‌లో వివిధ కీలక రంగాల్లో వినియోగించే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని ఆయన అన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కలయిక భవిష్యత్‌లో అనేక రంగాలపై ప్రభావం చూపబోతోందని వివరించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాలను సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేసి, ఆశించిన ఫలితాలను సాధించేందుకు ప్రతిభావంతులైన యువత అవసరమని చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వెంకట సుబ్బయ్య సదస్సు నిర్వహణ ప్రాధాన్యతను వివరించారు. అతిథులను ఆహ్వానించి, సదస్సు విశిష్టతను తెలియజేశారు. పరిశోధనలను మరింత విస్తృతం చేయడంతో పాటు వాటిని స్టార్టప్‌లు, ఉత్పత్తుల రూపకల్పనకు అన్వయించుకునే దిశగా అంతర్జాతీయ సదస్సులు దోహదపడతాయని ఏయూ పాకల మండలి సభ్యులు, సదస్సు చైర్, సి.ఎస్.ఇ విభాగాధిపతి, డీన్(ఆర్‌డడి) ఆచార్య వి. వల్లి కుమారి అన్నారు. ఏయూలో తొలిసారిగా క్లస్టర్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. సీ.ఎస్.ఈ, ఈసీఈ, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, టెక్నాలజీ తదితర విభాగాలకు చెందిన అధ్యాపకులు ఒక బృందంగా ఏర్పడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వివరించారు. మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో వివిధ సాంకేతిక, శాస్త్రీయ విభాగాలకు చెందిన సుమారు 60 పరిశోధనా పత్రాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. సదస్సుకు మూడు వందల మందికిపైగా ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు.

కార్యక్రమంలో అవుట్‌రీచ్ విభాగం డీన్ ఆచార్య కె.రమా సుధ, విభాగాధిపతులు ఆచార్య టి.ఆర్ జ్యోత్స్న, డి.లలిత భాస్కరి, పి.వి శ్రీదేవి, పి.స్వప్న, కె.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాఖపట్నం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



సాగర్ నగర్ ఇస్కాన్లో ఈనెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు సాంబదాస్ ప్రభు తెలిపారు. 4వ తేదీ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మంగళ హారతి , దివ్యదర్శనం, అఖండ హరి నామ సంకీర్తన, ఉయ్యాల సేవ, వివిధ అంశాలపై సాంస్కృతిక పోటీలు , మహా అభిషేకం , 108 దీపాలతో దివ్య మంగళ హారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు . 5వ తేదీ ఉదయం 11 గంటలకు ఇస్కాన్ వ్యవస్థాపకులు శ్రీల ప్రభుపాదుల వారి జయంతి సందర్భంగా ప్రవచనము, అభిషేకము , దర్శనము అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజులు పాటు నిర్వహించే ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని శ్రీకృష్ణ పరమాత్మ కృప పొందాలని కోరారు. శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను సాంబదాస్ ఆవిష్కరించగా మాతాజీ నితాయ్ సేవిని, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, వంశీకృష్ణ ప్రభు పాల్గొన్నారు .

## పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరి నూనె సబ్బులు పంపిణీ

గాజువాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని 71వ వార్డు మాజీ కార్పొరేటర్ రాజాన రామారావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 71వ వార్డు సచివాలయాల పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి వారి సంక్షేమానికి తమ ప్రభుత్వం, పార్టీ నిరంతరం కృషి చేస్తాయని తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాపరావు శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమంకోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా వార్డు అధ్యక్షుడు బొద్దేడ నాయుడు, ప్రధాన కార్యదర్శి పైడి రామచంద్రరావు, నాయకులు నక్క రాజారావు, రమణ, రామారావు, జగన్మోహన్, శానిటరీ ఇన్ స్పెక్టర్ పి.శివకుమార్, సెక్రటరీ ఆర్.రాజుకుమార్, సూపర్వైజర్ పి.బాబ్జిరావు, మేస్త్రీ టీ.రామునాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కేఎన్ఆర్ భేటీ

గాజువాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్‌ను భాజపా రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) మర్యాదపూర్వకంగా కలిశారు. గాజువాక నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్‌తో పాటు నాయకులు వర్రి లలిత, మూర్తి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌ను కలిసిన కేఎన్ఆర్

గాజువాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



విజయవాడలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ అధ్యక్షతన 'సేవా సంకల్ప్ అభియాన్' వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ సత్యకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సుదీర్ఘ సేవా ప్రస్థానాన్ని కొనియాడారు. సెప్టెంబర్ 17న ప్రధాని పుట్టినరోజును పురస్కరించుకుని అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా, భాజపా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నియమితులైన గాజువాకకు చెందిన కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) మంత్రి సత్యకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి నూకరాజు, రోహిణి, వర్రి లలిత, మూర్తి, గోవింద్, మురళీ మోహన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబరులో కొత్త పింఛన్ల పంపిణీ

### ప్రతి పేదవాడికీ అభివృద్ధి, సంక్షేమాన్ని నేరుగా చేరువ చేస్తున్నాం

### ఏపీ టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికీ అభివృద్ధి, సంక్షేమాన్ని నేరుగా చేరువ చేస్తున్నామని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. గాజువాక 65వ వార్డు వికాస్‌నగర్‌లోని రాజీవ్ ఇండోర్ స్టేడియం వద్ద మంగళవారం పలువురు వృద్ధులు, దివ్యాంగులకు 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా ఒకటో తేదీనే 65 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.2,700 కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని తెలిపారు. వచ్చే అక్టోబరు మాసంలో అర్హులైన వృద్ధులు, వితంతువులకు కొత్త పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నప్పటికీ హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నా మన్నారు. సూర్యచంద్ర ఎన్‌క్లేవ్ వద్ద జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, వార్డు అధ్యక్షుడు రట్టి వాసు, నాయకులు తిప్పల రమణారెడ్డి, బైపిల్లి గాంధీ, గంధం వెంకటరావు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

## 62వ వార్డులో పారిశుద్ధ్య కార్మికులకు వస్తువుల పంపిణీ

గాజువాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



నిరంతరం శ్రమిస్తూ నగర వీధులను శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెదేపా 62వ వార్డు అధ్యక్షుడు మజ్జి మాలినాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు 62వ వార్డులోని పారిశుధ్య కార్మికులకు మంగళవారం కొబ్బరినూనె,సబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎండ, వర్షాలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం సేవలందిస్తున్న కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పారిశుధ్య కార్మికులను ప్రోత్సహించేలా ప్రభుత్వం ఈ సరుకులను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నవరత్నం, సూపర్‌వైజర్ గోవింద్, నాయకులు కామరాజు, చైతన్య, కన్నారావు, శ్రీధర్, గంగాధర్, శ్రీను, రాము సిబ్బంది పాల్గొన్నారు.

# హరే కృష్ణ వైకుంఠంలో జన్మాష్టమి వేడుకలకు ఏర్పాట్లు

### సెప్టెంబర్ 4, 5 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు




ఆనందపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు గంభీరం ఐఐఎం రోడ్డులోని హరే కృష్ణ వైకుంఠం శ్రీ రాధా మదన మోహన మందిరం ముస్తాబవుతోంది. సెప్టెంబర్ 4, 5 తేదీల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి, వ్యాసపూజ, నందోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరే కృష్ణ వైకుంఠం సభ్యులు అదోక్షజ దాస, శ్యామ మాధవ దాస, సర్వజిత రామదాస కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. గత నాలుగేళ్లుగా వేలాది మంది భక్తుల సమక్షంలో జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మధురవాడ, ఆనందపురం, భీమిలి ప్రాంతాల భక్తుల సౌకర్యార్థం 2023 నుంచి గంభీరం హరే కృష్ణ వైకుంఠంలో ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 4న జన్మాష్టమి సందర్భంగా ఉదయం సప్తనదుల జలాలు, పుష్పాలు, పండ్ల రసాలతో ప్రత్యేక ప్రాతః అభిషేకం నిర్వహించనున్నారు. రాత్రి 108 పవిత్ర కలశాలు, పంచామృతం, పంచగవ్యాలు, వేదమంత్రాలు, సంకీర్తనల నడుమ మహాభిషేకం నిర్వహిస్తారు. శ్రీకృష్ణ జన్మ సమయమైన అర్ధరాత్రి 12 గంటలకు మహా మంగళహారతి జరుగుతుంది. భక్తుల కోసం హరినామ జపమండపాన్ని ఏర్పాటు చేయడంతో పాటు బృందావనం నుంచి తీసుకువచ్చిన లడ్డుగోపాలునికి ప్రత్యేక ఉయ్యాల సేవ నిర్వహించనున్నారు. ప్రముఖ కళాకారులతో భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి మహోత్సవం, 'కృష్ణతో సెల్ఫీ' వంటి కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 5న వ్యాసపూజ, నందోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు దర్శన సౌకర్యం కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని కృపకు పాత్రులు కావాలని శ్రీ అంబరీష దాస కోరారు.

## అపరిశుభ్ర నీరు త్రాగి ఆసుపత్రిలో చేరిన కార్మికులు

**నావెల్ డాక్ యార్డ్ యాజమాన్యంపై మండిపడుతున్న కార్మికులు**

జ్ఞానాపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

భారీ భద్రత నడుమ కార్మికులకు ఆరోగ్యం ఆసుపత్రి పాలు చేసింది. తాగిన నీరు విషతుల్యమైందని తెలియని కార్మికులు తాగునీటితో ఆసుపత్రిలోచికిత్స పొందుతున్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన నావెల్ డాక్ యార్డ్‌లో తాగునీరు విషతుల్యమైనది. పలువురు కార్మికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల రోజులుగా నావెల్ డాక్ యార్డ్‌లో తాగునీరు త్రాగి చాలామంది కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. యాజమాన్యం అందిస్తున్న తాగునీరు త్రాగి కార్మికుల రక్తంలో సమస్య ఏర్పడినట్టు, ఈ సమస్యతో కార్మికులు జ్వరాల బారిన పడి అవస్థ పడుతున్నారు. ఒక్కో విభాగంలో పదిమందికి పైగా కార్మికులు ఇలా నీరు తాగి ఆసుపత్రుల్లో చేరారు. వాస్తవానికి డాక్ యార్డ్‌కు నీటిని జీవీఎంసీ అందిస్తుంది. ఈ నీరు తిరిగి డాక్యార్డ్‌లో ఫిల్టర్ విభాగాలకు అందుతుంది. ఇలా అందిన నీరు కార్మికులు మధ్యాహ్నం భోజనాలు ఇతరత్రా వాడకానికి వినియోగిస్తుంటారు. గత నెల రోజులుగా ఈ నీటిని తాగిన సుమారు 200 మంది కార్మికులు జ్వరాల బారిన పడినట్టు తెలుస్తుంది. కేంద్ర ఉద్యోగులకు కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందడంతో ఈ సమస్య వెలుగులోకి రాలేదు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు అనేక అవస్థలు పడుతున్నట్టు తెలుస్తుంది. రక్తం పొల్యూట్ కావడంతో టైఫాయిడ్, వైరల్ జ్వరాలు రావడం జరిగినట్టు తెలుస్తుంది. ఈ సమస్యపై యాజమాన్యం పెద్దగా స్పందించక పోవడంపై కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులు మరో 20 రోజులు చికిత్స పొందాల్సి పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తుంది. అనేక మంది ఆసుపత్రుల్లో చేరకుండా ఇంటి వద్దనే గృహ వైద్యం స్వీకరిస్తున్నట్టు తెలుస్తుంది. నేవీ యాజమాన్యం యుద్ధ ప్రాతిపది కన పరిశీలించి, శుద్ధమైన నీటిని అందించాలని కార్మికులు కోరుతున్నారు. జీవీఎంసీ దృష్టి సారించి సమస్యకు కారణాలు వెతకాల్సి ఉంది.

## 6న ఎయూలో ఉచిత ఆయుర్వేద శిబిరం

విశాఖపట్నం, సెప్టెంబర్ 1ప్రభాత వార్త :

ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రంలో ఈ నెల 6వ తేదీ ఆదివారం ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు కేంద్రం సంచాలకులు ఆచార్య కె.రమేష్ బాబు తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు బీచ్‌రోడ్డులోని యోగా విలేజ్ ప్రాంగణంలో ఆయుర్వేద వైద్య శిబిరం జరుగుతుంది. కెజిహెచ్ విశ్రాంత ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కె.ఈశ్వర రావు స్వయంగా రోగులను పరిశీలించి తగిన చికిత్సను అందిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు 9440191673 నంబరుకు సంప్రదించాలని సూచించారు.



## పొట్నూరు హైస్కూలులో అక్షయపాత్ర మధ్యాహ్న భోజనం ప్రారంభం

పద్మనాభం, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త

మండలంలో పొట్నూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అమలైన అక్షయపాత్ర మధ్యాహ్న భోజన పథకంను మండల టీడీపీ సీనియర్ నాయకులు మజ్జి నందీశ్వరరావు ప్రారంభించారు.పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 165 మంది విద్యార్థులకు ఈ రోజు నుండి అక్షయ పాత్ర సంస్థ వారు మధ్యాహ్న భోజనంను సరఫరా చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గాజువాక చిన్నారి చిహ్నికకు అంతర్జాతీయ అవార్డు

గాజువాక,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త



గాజువాకకు చెందిన తొమ్మిదేళ్ల బహుముఖ ప్రజ్ఞాశాలి, బాల కరాటే అథ్లెట్ చిహ్నిక ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఇన్‌స్పిరేషన్ అంతర్జాతీయ అవార్డు–2026'కు ఎంపికయ్యారు. స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న చిహ్నిక, హారిక–రాజేష్ దంపతుల కుమార్తె. పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్, తెలుగు ఎక్స్‌పాట్స్ అసోసియేషన్ ఆఫ్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని ప్రకటించారు. చిన్న వయసులోనే కరాటే, మోడలింగ్, నృత్యం, కంటెంట్ క్రియేటర్‌గా విభిన్న రంగాల్లో అసాధారణ ప్రజ్ఞ కనబరుస్తున్న చిహ్నిక, ఎంతో మంది చిన్నార్లకు స్ఫూర్తిగా నిలిచారని అవార్డు కమిటీ ప్రతినిధులు అద్దంకి రాజా, ఆనంద్ కంచర్ల తెలిపారు. సెప్టెంబర్ 9న మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగే ప్రత్యేక ప్రధానోత్సవ వేడుకలో చిహ్నిక ఈ అవార్డును అందుకోనున్నారు. అంతర్జాతీయ వేదికపై దేశ కీర్తిని చాటనున్న చిన్నారికి పలువురు ప్రముఖులు, పాఠశాల యాజమాన్యం శుభాకాంక్షలు తెలిపారు.



## డిగ్రీ కాలేజీ భవనాల పరిశీలించిన గంటా

ఆనందపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

ఆనందపురం డిగ్రీ కాలేజీ నిర్మాణాలు పనులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. రూ.4.5 కోట్లతో భవనాల నిర్మాణం చేపట్టారు. ఇంకా మిగిలి ఉన్న పనులను రెండు వారాల్లో పూర్తి చేసి భవనాలను అప్పగించాలని కాంట్రాక్టర్ ను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భీమిలి కేజీబీవీలో కొనసాగుతున్న డిగ్రీ కాలేజీని తరగతులను ఈ నెలలోనే ఆనందపురం భవనాల్లోకి మారుస్తామని వెల్లడించారు. క్లాస్ రూంలలో ఫర్నీచర్ సహా అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ప్రిన్సిపాల్ శ్రీవాణి, కూటమి నాయకులు తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గాదు వెంకటప్పడు, బమ్మిడి సూర్యనారాయణ, లొడగల రమణ, కొట్యాడ రెడ్డిబాబు, లొడగల వెంకటరావు, మహంతి శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ల్యాప్‌టాప్ బ్యాగ్ రికవరీ.. బాధితురాలికి అప్పగింత!

గాజువాక,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త :



రోడ్డుపై జారిపడిన విలువైన ల్యాప్‌టాప్ బ్యాగ్‌ను మల్కాపురం క్రైమ్ పోలీసులు చాకచక్యంగా రికవరీ చేసి బాధితురాలికి అందజేశారు. పెదగంట్యాడ డెయిరీ కాలనీకి చెందిన శ్రీవాణి, ఆమె కుమార్తె ప్రత్యూష స్కూటీపై వన్‌టౌన్ నుండి గాజువాక వెళ్తుండగా, గోస్తని గేట్ వద్ద ల్యాప్‌టాప్ బ్యాగ్ రోడ్డుపై జారిపడింది. వెనుక వచ్చిన కారులోని వ్యక్తులు దానిని తీసుకుని వెళ్లిపోగా, బాధితురాలు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. క్రైమ్ ఎస్ఐ జి.విజయ్ కుమార్ బృందం తక్షణమే స్పందించి బ్యాగ్‌ను గుర్తించారు. అందులోని ల్యాప్‌టాప్, ఐఫోన్, శామ్‌సంగ్ ఫోన్, ఐడీ కార్డులు, 6,000 నగదును సురక్షితంగా అప్పగించడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



## వరి సాగులో మెళకువలు పాటించాలి

### 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సూచనలు

బుచ్చయ్యపేట సెప్టెంబర్ 1 ప్రభాత వార్త

వరి సాగులో రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మల్ల నారాయణరావు సూచించారు. మంగళవారం ఐతంపూడి, కొండపాలెం గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వరి పొలాలను పరిశీలించి రైతులతో సమావేశమయ్యారు. వరి నారు తీసేటప్పుడు కట్టలుగా కట్టి, అనంతరం నారు చీరలను తుంచి ప్రధాన మడిలో నాటుకోవాలని సూచించారు. నాట్లు వేసిన వారం నుంచి పది రోజుల తర్వాత పంటను పరిశీలించి జింకు, ఇనుము లోపాలు ఉన్న పొలాలను గుర్తించాలన్నారు. ఆయా పొలాల్లో సూక్ష్మ పోషకాలైన జింకు మిశ్రమాన్ని వినియోగించాలని సూచించారు.పంటకు అవసరమైన పోషకాలను సకాలంలో అందించడం ద్వారా మొక్కలు ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మంచానికే పరిమితమైన దివ్యాంగులకు అండగా లాలం భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్

(రాంబిల్లి సెప్టెంబర్ 01 ప్రభాతవార్త)



మండలంలో మంచానికే పరిమితమైనదివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ రూ.6,000తో పాటు లాలం భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ తరపున అదనంగా రూ.1,500 చొప్పున ఆర్థిక సాయం అందించారు. రాంబిల్లి, మామిడివాడ గ్రామాల్లో సుమారు 20 మంది దివ్యాంగులకు మంగళవారం ఈ నగదు సాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంబిల్లి మండల టీడీపీ అధ్యక్షుడు లాలం భరత్ మాట్లాడుతూ మంచానికే పరిమితమై, ఇతరులపై ఆధారపడి జీవిస్తున్న దివ్యాంగులకు కొంతైనా ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ట్రస్ట్ తరపున ఈ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వీరికి రూ.15,000 పింఛన్ మంజూరు చేసే వరకు ప్రతి నెలా లాలం భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ నుంచి రూ.1,500 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దివ్యాంగులకు ఆర్థిక భరోసాతో పాటు ఆత్మవిశ్వాసం కల్పించేందుకు ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

★బ్యాంక్ ఆఫ్ ఇండియా
నర్సీపట్నం బ్రాంచ్ MJ78+ R36, రామారావుపేట, నర్సీపట్నం-531 116

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారు తమ బంగారు వస్తువులు హామీపై తీసుకొని అప్పును తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం తేది: 16-09-2026 బుధవారం సాయంత్రం గం.4.30 ని॥లకు బ్యాంక్ ఆవరణలో వేలం వేయబడును.

1. పేరు : శ్రీమతి కుత్తాల వరహాలు, భర్త: చిన్నారావు, 32-131/1, కొత్తవీధి, నర్సీపట్నం, అనకాపల్లి జిల్లా-53116, లోన్ అకౌంట్ నెం. 560577610022423
మంజూరి పరిమితి : రూ.63,000/-
లోన్ అమౌంట్ : రూ. 81,115.22 + వడ్డీ
మొత్తం బరువు : 17.80 గ్రాములు

షరతులు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5000/- ధరావతు సొమ్ము డి.డి. ద్వారా గాని, బ్యాంకర్ చెక్కు ద్వారా గాని చెల్లించి వేలంలో పాల్గొనవలెను. (2) ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంక్ పంపిన నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల వారికి మరియు ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికా ముఖంగా చివరిగా తెలియజేయడమైనదిగా భావించవలెను. (3) ఏ విధమైన కారణం చూప కుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారము కలదు. (4) అధిక మొత్తంలో పాడిన పాటదారుడు వెంటనే డబ్బు చెల్లించి వస్తువులను పొందవలెను (5) ఆభరణముల బరువునకు, నాణ్యతకు బ్యాంక్ వారికి ఎటువంటి బాధ్యత ఉండదు.
ప్రదేశం: నర్సీపట్నం, తేది : 01-09-2026 సం/- బ్రాంచ్ మేనేజర్

## హెచ్‌వీ పార్వతమ్మ సేవలు నిరుపమానం

ఆనందపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ విజిటర్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన హెచ్‌వీ పార్వతమ్మ సేవలు నిరుపమానమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జగదీశ్వర్ రావు చెప్పారు. ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదవీ విరమణ చేసిన పార్వతమ్మ ను మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్వతమ్మ అందించిన సేవలను నేటి తరం ఆరోగ్యశాఖ సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో అనేక ఒత్తిడులు, సవాళ్లు ఎదురైనప్పటికీ వాటిని సమన్వయం చేసుకుంటూ పార్వతమ్మ అంకితభావంతో సేవలందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ శారదా ప్రియాంక, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వర్ రావు పార్వతమ్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కవి రతన్ రాజ్, ప్రజా గాయకుడు మజ్జి దేవి శ్రీ, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ షబీనా భాను, డాక్టర్ షహనాజ్, సహాయ మలేరియా అధికారి నాగభూషణం, సామాజిక ఆరోగ్యాధికారి శ్రీనివాసరావు, ఆరోగ్య విస్తరణాధికారి శ్యామల రావు, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమోహన్, రోహిణి, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వరరావు, ఫార్మసీ అధికారి జయకుమార్, అరుణ, సత్యవతి, ప్రమీల, సరస్వతి, మంగ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ రద్దు కోసం 'ఛలో విజయవాడ' పోస్టర్ ఆవిష్కరణ

ఆనందపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఆనందపురం మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయం వద్ద 'ఛలో విజయవాడ' పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.ఆర్. అంబేద్కర్ మాట్లాడుతూ ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ప్రత్యేక టెట్‌లో సాధారణ టెట్‌కు ఎలాంటి తేడా లేదని విమర్శించారు. విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1) సవరణకు కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని, ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ అర్హత మార్కులను తగ్గించాలని, పరీక్షను ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని, ఉపాధ్యాయులు బోధిస్తున్న సబ్జెక్టుల్లోనే పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 3న నిర్వహించే ఛలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సీహెచ్ అవతారం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు వీవీ గిరి, నాయకులు జి. దాసునాయుడు, జోగా రవి తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

ఆరిలోవ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



పేదలకు, వృద్ధులకు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లను 13వ వార్డులో వార్డు అధ్యక్షులు ఏడు వాక సన్యాసిరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏడువాక సన్యాసిరావు మాట్లాడుతూ. "సంక్షేమం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, ప్రభుత్వమే ప్రజల ఇంటి వద్దకు వెళ్లి భరోసా అందిస్తోందని, వృద్ధులకు గౌరవం, వితంతువులకు అండ, దివ్యాంగులకు ఆసరాగా ఎన్టీఆర్ భరోసా నిలుస్తోంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పాత్రకాండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, పి ఐ బాలరాజు కనకల శ్రీను,కరణం చిన్నప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7 న పద్మనాభం మండల టీడీపీ కార్యాలయం ప్రారంభం

పద్మనాభం, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త :



మండల కేంద్రమైన పద్మనాభం జంక్షనులో లక్షలాది రూపాయల తో నిర్మించిన మండల టీడీపీ కార్యాలయం ఈ నెల ఏడువ తేదీ న ప్రారంభం కానున్నట్లు మండల మాజీ జెడ్పీటీసీ, ప్రస్తుత సింహాచ లం దేవస్థానం ట్రస్ట్ సభ్యులు కశిరెడ్డి దామోదరరావు చెప్పారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభిస్తారని ఆయన అన్నారు. సున్నాలు, రంగులు వేయడం, కరెంటు పనులు రెండు రోజులలో పూర్తవుతాయని ఆయన అన్నారు. సుమారు ఎనిమిది సెంట్లు విస్తీర్ణంలో కార్యాలయాన్ని నిర్మించ నున్నట్లు చెప్పారు. ఇకపై పార్టీ సమావేశాల నిర్వాహణకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి నాయకులు,కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## మద్దిగ్రామ శ్రీదర్మశాస్త అయ్యప్ప సేవా పీఠంలో నేటి నుంచి అయ్యప్ప మాలధారణ

పద్మనాభం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



మండలంలో మద్దిగ్రామంలో విజయనగరం, సింహాచలం రోడ్డులో పల్లెగెడ్డ వద్ద ఉన్న శ్రీదర్మశాస్త అయ్యప్పస్వామి సేవా పీఠంలో సెప్టెంబరు రెండువ తేదీన గురుస్వామి సామవేదం బదిరికా వాసు అయ్యప్ప భక్తులకు మాలదారణ చేస్తారని ఎంపీపీ కె.రాంబాబు చెప్పారు. ఈ నెల నుండి వచ్చే సంవత్సరం జనవరి వరకు మాలధారణ, ఇరుము డులు, పూజలు, పీఠంలో జరుగుతసయని ఈ అవకాశంను అయ్యప్ప భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మాలధారణకు అన్ని ఏర్పాట్లు చేసారన్నారు.

## 66వ వార్డులో ఇళ్ల వద్దకే 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

గాజువాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



గాజువాక ఎమ్మెల్యే, ఏపీ టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 66వ వార్డులో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను మంగళవారం ఉదయం పంపిణీ చేశారు. వార్డు ఇన్‌ఛార్జ్, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ నేతృత్వంలో అవ్వతాతలు, దివ్యాంగులు, వితంతువుల ఇళ్లకు నేరుగా వెళ్లి సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల 1వ తేదీనే ఇంటి పెద్ద కొడుకులా పింఛన్ అందిస్తుండటంతో లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నాయకత్వం లో గాజువాకలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి, పార్టీ నాయకులు అన్సర్ వల్లి, ఎండి ముర్తజ, నెల్లి సాధువు రావ్, గణేష్ రెడ్డి, అన్వర్, మున్వర్, జగ్గు, నారాయణరావు, రాజు, కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 66వ వార్డులో పారిశుధ్య కార్మికులకు నూనె, సబ్బుల పంపిణీ

గాజువాక, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 66వ వార్డులోని 59 మంది జీవీఎంసీ పారిశుధ్య కార్మికులకు మంగళవారం కొబ్బరి నూనె (4 లీటర్లు), సబ్బులు (12) అందజేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ దివ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో వార్డు టిడిపి ఇన్‌ఛార్జ్ మహమ్మద్ రఫీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిసరాల పరిశుభ్రతకు శ్రమిస్తున్న కార్మికుల సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్లు రామారావు, లక్ష్మణరావు, శ్రీహరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

2-9Pg7exHMNWJQE.qxd:2-9Pg7exHMNWJQE.qxd 1/1/02 6:37 AM Page 1



# 120యేళ్ల భూ సమస్యకు పరిష్కారం..

## 812 మంది యజమానులకు ఉపశమనం: కేంద్రమంత్రి పెమ్మసాని

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు, పుల్లడిగుంట, ఏటుకూరు గ్రామాలలో 120 సంవత్సరాల భూ సమస్యకు కూటమి ప్రభుత్వ పాలనలో శాశ్వత పరిష్కారం లభించిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. వట్టిచెరుకూరు మండల కేంద్రంలో మంగళవారం నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు, పుల్లడిగుంట, ఏటుకూరు గ్రామాల్లో 812 కుటుంబాలకు శాశ్వత పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ భాష్యం రామకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ సీఎం.సాయికాంత్ వర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రారంభంలో కేంద్రమంత్రి పెమ్మసాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఏకకాలంలో మూడు గ్రామాల్లో 41.46 ఎకరాల భూసమస్యకు సంబంధించి శాశ్వత పరిష్కారం లభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వట్టిచెరుకూరు గ్రామంలో చెరువు పోరంబోకుగా నమోదై ఉండగా, పుల్లడిగుంట గ్రామంలో తోపు పోరంబోకు, ఏటుకూరు గ్రామంలో దేవదాయ భూమిగా నమోదై ఉండడంవల్ల అచ్చటి ప్రజలు ఆ స్థలాలను అమ్ముకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక, తాకట్టు పెట్టుకోలేక, గిఫ్టుగా ఎవరికైనా ఇవ్వలేక



పాస్‌పుస్తకాలు అందచేస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని, రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్

నానా ఇబ్బందులకు గురవడం జరిగిందని వివరించారు. వట్టిచెరుకూరు గ్రామం కాకతీయుల కాలంకు ముందే విలసిల్లింది, 25.37 ఎకరాల భూమిలో 1906 సంవత్సరం నుండి ఎటువంటి భూ లావాదేవీలు జరగలేదని వెల్లడించారు. రీసర్వే చేసి రికార్డులు పరిశీలించి సరిచేయడం జరిగిందని వివరించారు.

రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇదొక అద్భుత కార్యక్రమమని, రాష్ట్రంలో ఈ కార్యక్రమానికి నాంది పలికింది వట్టిచెరుకూరు గ్రామం అన్నారు. రాష్ట్రంలో మూడు వందల గ్రామాలకు పరిష్కారం లభించిందని, గత వైసిపి కాలంలో రీసర్వే అస్తవ్యస్థంగా జరిగి రైతులు ఎన్నో ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. ఎక్కడకు వెళ్లినా 70 శాతం రెవెన్యూ సమస్యలు వస్తుండేవని, వాటిని పరిష్కరించుటకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ క్లినిక్లను ఏర్పాటుచేసి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. పార్లమెంట్ సభ్యులు భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భూ సమస్య పరిష్కారం శాశ్వతంగా జరగడం సంతోషించదగ్గ విషయం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ శాసనసభ సాక్షి గా భూ సమస్య పరిష్కారం అయిందన్నారు. తాతా ముత్తాతల నుండి అనుభవిస్తున్నప్పటికీ దానిపై హక్కు లేకుండా జీవించారని, ఈ పవిత్ర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం అయినందుకు ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ సియం.సాయికాంత్ వర్మ మాట్లాడుతూ..మూడు గ్రామాల ప్రజలకు చక్కటి పరిష్కారం లభించిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన దిశానిర్దేశంతో ఇది సాధ్యమైయిందని చెప్పారు. రెవెన్యూశాఖ ప్రజలకు చేరువ చేయుటకు రెవెన్యూ మంత్రి కృషి అభినందనీయమని, ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు గుర్తించి పరిష్కారం చేస్తున్నామని వివరించారు.



జాతీయ సరస్ మేళా నిర్వహణకు స్థల పరిశీలిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని

## జాతీయ సరస్‌మేళాకు అన్ని ఏర్పాట్లు చేయాలి : కేంద్రమంత్రి పెమ్మసాని

**విజయవాడ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త :** వచ్చేనెల 8 వతేదీ నుండి 22వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించనున్న జాతీయ సరస్‌మేళాను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్లశాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్‌తో కలిసి సరస్‌మేళా ప్రతిపాదిత ప్రాంతమైన విజయవాడ భవానిపురం పున్నమిఘాట్‌ను మంగళవారం పరిశీలించారు. సరస్‌మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించటంతోపాటు ఇక్కడస్టాల్స్ ఏర్పాటు చేసే వారికి ఏవిధమైన అసౌకర్యం కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. స్టాల్స్ ఏర్పాటుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని, సందర్శకుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయకసంఘాల మహిళలు, కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయిస్తారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడటంతోపాటు, జనరేటర్ ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న మంత్రి పెమ్మసాని మేళా విజయవంతం చేసేందుకు అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈకార్యక్రమంలో విజయవాడ పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు, నగరపాలకసంస్థ కమీషనర్ హెచ్.యం. ధ్యానచంద్ర, అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహిళపై హత్యాయత్నం కేసులో నిరక్ష్యం వహించిన పోలీసులపై వేటు

## విఆర్‌లో ఎస్సై, ముగ్గురు కానిస్టేబుళ్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 1: ప్రభాతవార్త:** గత నెల 25వ తేదీన పుట్టినరోజు వేడుకల పేరుతో నమ్మించి తీసుకెళ్లి, ఇద్దరు అన్నదమ్ములు ఆ మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కేసు నమోదు చేయడంలో నిరక్ష్యం వహించిన పోలీసులపై ఉన్నతాధికారులు వేటు వేశారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం పరిధిలోని గాడాల గ్రామానికి చెందిన మట్టడి అయ్యప్ప, మట్టాడి ప్రసాదులు అనే అన్నదమ్ములు రూరల్ మండలం బొమ్మూరుకు గ్రామానికి చెందిన గడ్డం ధనలక్ష్మిని తల పై సుత్తితో తీవ్రంగా కొట్టి గాయపర్చారు. దీంతో స్పృహ తప్పి పడిపోవడంతో ఆమె మృతి చెందిందనే భావనతో క్వారీ గోతుల్లో పడవేసిన సంగతి తెలిసిందే. 26వ తేదీ ఉదయాన ఆమె స్పృహలోకి వచ్చిన ధనలక్ష్మి స్థానికుల, పోలీసుల సహాయం తో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. ఈ సంఘటన గత నెల 25వ తేదీన జరిగితే, ప్రభుత్వ ఆసుపత్రిలోని ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ పోలీసులు కోరుకొండ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వని కారణంగా బాద్యులైన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ శ్రీదేవిని,స్టేషన్ పరిధిలో జరిగిన హత్యా యత్నం కేసు నమో దులో నిరక్ష్యం వహించిన కోరుకొండ ఎస్సై రమేష్ ను,క్వారీ గోతుల పరిధి వచ్చే త్రి టౌన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ ,నాగ మల్లేశ్వర రావు, ఇద్దరు పోలీసులను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వి ఆర్ కు పంపించామని నార్త్ జోన్ డీఎస్పీ సిహెచ్. జీవన తెలిపారు.బాలికలు,మహిళల నేరాలు పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. విధి నిర్వ హణలో నిరక్ష్యం వహించే అధికారులు, సిబ్బందిపై శాఖ పర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పెన్షన్ నగదుతో ఇంజినీరింగ్ అసిస్టెంట్ పరారి: కేసు నమోదు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,సెప్టెంబరు1, ప్రభాతవార్త:** పెన్షన్ పంపిణీకి కేటాయించిన లక్షల రూపాయల నగదుతో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పరారైన ఘటన డాక్టర్ బిఆర అంబేద్కర్ కోనసీమ జిల్లా లో కలకలం రేపింది. ఈ ఘటనపై డీఆర్డీఏ పీడీ డి. రాంబాబు వివరాలు వెల్లడించారు. అమలాపురం రూరల్ మండలం బండారు లంక సచివాలయం-1లో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కరెడ్డి శివశంకర్ పెన్షన్ డిస్బర్స్మెంట్ ఆఫీసర్ (పిడివో)గా విధులు నిర్వహిస్తున్నారు. 75 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు గాను నిన్న ఎంపీడీఓ ద్వారా రూ.3,11,000లు నగదును ఆయనకు అందజేశారు. నిబంధనల ప్రకారం ఉదయం 6:30 గంటలకు పెన్షన్ మొబైల్ యాప్‌లో లాగిన్ అయి నగదు పంపిణీ ప్రారంభించాల్సి ఉండగా, ఆయన లాగిన్ కాలేదు. అధికారులు ఫోన్ చేసినప్పటికీ స్పందించక పోవడంతో ఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శిని విచారించారు. మధ్యాహ్నం దాటినా శివశంకర్ సచివాలయానికి రాకపోగా,అందుబాటులో లేకుండా పోయారు. పెన్షన్ నగదు రూ.3.11 లక్షలతో ఆయన గైర్హాజరైనట్లు నిర్ధారించుకున్న అధికారులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**లబ్ధిదారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు:** సంబంధిత 75 మంది లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బుధవారం ఉదయం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా పెన్షన్ నగదును పంపిణీ చేస్తామని డీఆర్డీఏ పీడీ తెలిపారు. నిధుల దుర్వినియోగానికి పాల్పడిన కరెడ్డి శివశంకర్‌పై చట్టపరమైన చర్యలతో పాటు శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## ఏనుగు మృతిపై విచారణ చేపట్టాలి: డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా మంగళంపేట అటవీ ప్రాంత పరిధిలోని పాపిరెడ్డిగారిపల్లె వద్ద ఓ మామిడి తోటలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మగ ఏనుగు మృతి చెందింది ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అటవీ శాఖ ఉన్నతాధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బోర్‌వెల్ మోటార్‌కు అనుసంధానించిన తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగ ఏనుగుకు తగలడం, ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండటంతో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునేది ప్రాథమికంగా అంచనా వేశామని అధికారులు చెప్పారని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు.ఏనుగు మృతి ఘటనపై విచారణ చేపట్టి, నివేదికను సమర్పించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. వన్యప్రాణి నిబంధనలు, నిర్దేశిత ప్రోటోకాల్ ప్రకారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఏనుగును ఖననం చేయాలని సూచించారు. వన్యప్రాణులు సంచరించే ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తగినంత ఎత్తులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుని భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు.



## క్షతగాత్రులను పరామర్శించిన కలెక్టర్

### జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న 17 మంది జార్ఖండ్ వాసులు

**నెల్లూరు, సెప్టెంబరు 1, ప్రభాతవార్త - కలెక్టరేట్ :** రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడ్డారన్న విషయం తెలియగానే జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తక్షణమే స్పందించారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలను తెలుసుకునేందుకు హుటాహుటిన నెల్లూరు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు చేరుకుని, క్షతగాత్రులను స్వయంగా పరామర్శించారు. బుజబుజ నెల్లూరు సమీపంలో మంగళవారం సాయంత్రం అశోక్ లేలాండ్ దోస్త్ వాహనం బోల్తా పడిన ప్రమాదంలో జార్ఖండ్‌కు చెందిన 21 మందిలో 17 మంది గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రికి చేరుకున్న కలెక్టర్ క్షతగాత్రుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ సాయంగా ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున, ఐసీయూలో చికిత్స పొందుతున్న బాధితుడికి రూ.1లక్ష సాయం అందించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## గోదావరి నీళ్లు వచ్చే చోట మినహా

# ఎక్కడా పంటలు వేయకూడదు

### వరి,మిర్చి పంటలు వేయవద్దని రైతులకు చెప్పాలి

### సాగునీటి సలహా మండలి సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, సెప్టెంబరు 1,ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోదావరి నీళ్లు వచ్చే చోట మినహా ఎక్కడ రైతులు సాగునీరు వస్తుందని పంటలు వేయకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని , ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని రెండు నెలల ముందుగానే అరుతడి పంట లు వేసుకోవాలని చెప్పినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ వెల్లడించారు. టీబీ డ్యాం లో గేట్లు కొట్టుకుపోయిన స్థానంలో తక్కువ కాలంలోనే 33 గేట్లను కొత్తవి అమర్చి భారత దేశంలోనే చరిత్ర సృష్టించామని , రైతులు ప్రకృతితో పోరాటం చేస్తుంటారని, వర్షాభావం వల్ల ఎదురయ్యే సమస్యలను ముం దుగా చెప్పే బాధ్యత అధికారులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం అనంతపురం కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్‌లో సాగునీటి సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అనంతపురం జిల్లాలో హెచ్. ఎల్. ఎం. సి, జి బి సి బ్రాంచ్ కెనాల్సి కింద ఆరుతడి పంటలకు మాత్రమే నీళ్ల ఇవ్వాలని , ఇట్టి పరిస్థితులను రైతులు వరి, మిర్చి పంటలు వేసుకోవద్దని సమావేశంలో నిర్ణయం తీసుకొని ఆ మేరకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఐఏబి సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎంపీ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జెసి.అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి శ్రీ తదితర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. నవంబర్ 10 వరకు టీబీ డ్యాం నీరు వచ్చేలా అధికారులు ప్లాన్ చేసుకోవాలని, తుంగభద్ర డ్యామ్ నుంచి మనకు నీరు నిలుపుదల చేసే లోపు అంటే నవంబర్ 10 తేదీ లోపు వచ్చే నీటిని వీలైనంత ఎక్కువగా మనం వాడుకునేలా ఉండాలి. హంద్రీ నీవా నీటిపై నీటిపై సెప్టెంబర్ 4వ తేదీ అనంతరం మరోసారి చర్చించి క్లారిటీ ఇద్దాం అని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో ఉన్న చెరువులకు అయినా నీరు ఇవ్వాలని, పండ్ల తోటలను కాపాడుకు నేందుకు ట్రాక్టర్లతో నీళ్లదించేందుకు ప్రభుత్వం సహాయం ఇవ్వాలని,, బోర్లు ఎండిపోకుండా తమ ప్రాంతంలోని రిజర్వా యర్లకు కొద్దిగానైనా నీరు ఇవ్వాలని,, కొత్త రిజర్వాయర్ల కింద రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ దృష్టికి తీసుకొచ్చారు.

## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై 7న కేంద్ర సాంకేతిక బృందం పర్యటన

### నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన

### సాంకేతిక నివేదిక తర్వాత తదుపరి చర్యలు

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడితో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు1:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. ఢిల్లీలో మంగళ వారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికి అవ సరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు. కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ



ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకున్నారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. 'భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించాలి

### ఎయులో ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సు క్వెస్ట్ఏఐ

**విశాఖపట్నం , సెప్టెంబరు 1ప్రభాత వార్త:** సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు సక్రమంగా వినియోగించడం ఎంతో ప్రధానమని ఐఐటి తిరుపతి డైరెక్టర్ ఆచార్య కె.ఎన్ సత్యనారాయణ అన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు క్వాంటం ఎన్‌హేన్స్‌డ్ సస్టైనబుల్ టెక్నాలజీ ఫర్ ఏఐ సిస్టమ్స్ ( క్వెస్ట్ఏఐ ) సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. సాంకేతికతను సరైన రీతిలో ఉపయోగించుకోవడానికి ముందుగానే సరైన అవగాహన అవసర మన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కేవలం క్వాంటం వ్యాలీ మాత్రమే కాకుండా సమగ్రమైన క్వాంటం ఏఐ ఎకోసిస్టమ్‌ను నిర్మించే అరుదైన అవకాశం ఉంది. ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలు, స్టార్టప్‌లు, ఐబీఎం , టీసీఎస్ వంటి భాగస్వామ్య సంస్థల సమిష్టి కృషి ద్వారా త్వరలోనే ఈ ప్రాజెక్టును విజయవంతంగా అమలు చేయడానికి చర్యలు జరుగుతున్నాయని వివరించారు.క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధ (ఏఐ ) రంగాల్లో పరిశోధనలు కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా, వాటిని ఆచరణలోకి తీసుకువచ్చి సమాజానికి ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అందించాల్సిన అవసరం ఉందని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వెంకట సుబ్బయ్య సదస్సు నిర్వహణ ప్రాధాన్యతను వివరించారు. అతిధులను ఆహ్వానించి, సదస్సు విశిష్టతను తెలియజేశారు.పరిశోధనలను మరింత విస్తృతం చేయడంతో పాటు వాటిని స్టార్టప్‌లు, ఉత్పత్తుల రూపకల్పనకు అన్వయించుకునే దిశగా అంతర్జాతీయ సదస్సులు దోహదపడతాయని ఏయూ పాకల మండలి సభ్యులు, సదస్సు చైర్, సి.ఎస్.ఇ విభాగాధిపతి, డీన్(ఆర్!!డి) ఆచార్య వి. వల్లి కుమారి అన్నారు. మూడు రోజుల అంతర్జాతీయ సదస్సులో వివిధ సాంకేతిక, శాస్త్రీయ విభాగాలకు చెందిన సుమారు 60 పరిశోధనా పత్రాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. సదస్సుకు మూడు వందల మందికిపైగా ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో అవుట్‌రీచ్ విభాగం డీన్ ఆచార్య కె.రమా సుధ, విభాగాధిపతులు ఆచార్య టి.ఆర్ జ్యోత్స్న, డి.లలిత భాస్కరి, పి.వి శ్రీదేవి, పి.స్వప్న, కె.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా దేవాలయాల నిర్మాణం

### వెయ్యి పురాతన దేవాలయాల పునరుద్ధరణపైనా దృష్టి

### శ్రీవారి వైద్య సేవకులుగా నిపుణులైన వైద్యులు

### రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల దేవాలయాల నిర్మాణంపై సీఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ, సెప్టెంబరు 1 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా 5 వేల దేవాలయాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిటిడి, దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదిత స్థలాలను త్వరితగతిన ఖరారు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. హైందవ ధర్మాన్ని, ఆధ్యాత్మికతను ప్రోత్సహించేలా టిటిడి కార్యక్రమాలను విస్తృతం చేయాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల నిర్మాణం, టిటిడి ఆధ్వర్యంలోని ధార్మిక, విద్య, వైద్య సేవలపై క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని 28 జిల్లాల్లో 161 నియోజకవర్గాల నుంచి 4,192 ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర సీఎంకు వివరించారు. ఇప్పటికే 967 ఆలయాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మూడు కేటగిరీలుగా ఆలయాలను నిర్మించేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలు, మత్స్యకార ప్రాంతాలు, బలహీన వర్గాల కాలనీలతో పాటు సాధారణ ప్రాంతాల్లోనూ ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఆలయాల నిర్మాణానికి సంబంధించిన స్థలాలను త్వరగా ఖరారు చేస్తే పనులను మరింత వేగంగా చేపట్టవచ్చని అధికారులు సిఎంకు తెలిపారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా వచ్చే నిధులను కూడా ఆలయాల నిర్మాణం, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని సిఎం సూచించారు. వేంకటేశ్వర స్వామిపై ప్రజల్లో ప్రగాఢమైన విశ్వాసం, నమ్మకం ఉందని చంద్రబాబు అన్నారు. 11.8 లక్షల మంది శ్రీవారి సేవకులు ఉన్నారని, వారి సేవలను కొత్తగా నిర్మించే ఆలయాల్లోనూ వినియోగించుకోవాలని సూచించారు. ఆలయాల నిర్మాణం, నిర్వహణలో భక్తుల భాగస్వామ్యాన్ని పెంచాలని చెప్పారు. బోర్డు సభ్యులు, భక్తులు, శ్రీవారి సేవకులతో ఎగ్జిక్యూటివ్ కమిటీలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సిఎం సూచించారు. ఇందుకోసం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని చెప్పారు. మారిషస్ వంటి దేశాలు కూడా శ్రీవారి ఆలయాల నిర్మాణాన్ని కోరుకుంటున్నా యని, భవిష్యత్తులో శ్రీవారి ఆలయాలు హిందువులకు ఆధ్యాత్మిక కేంద్రా లుగా మారేలా కార్యక్రమాలను రూపొందించాలని సూచిం చారు.

### అర్చకులకు శిక్షణ.. విగ్రహాల తయారీ కేంద్రాలు:

ఆలయాలకు అవసరమైన అర్చకులను సిద్ధం చేసేందుకు ప్రత్యేక కోర్సులు నిర్వహించాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆలయాల్లో విగ్రహాల ఏర్పాటు, అర్చకుల శిక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న వెయ్యి పాత ఆలయాలను కూడా పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో శివాలయాలు, శక్తి పీఠాల అభివృద్ధిపైనా దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలోని ఆలయాల సమగ్ర వివరాలు డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

దేవాదాయశాఖ పరిధిలోని 28 వేల ఆలయాలు, టిటిడి నిర్వహిస్తున్న 65 ఆలయాలతో పాటు కొత్తగా నిర్మించే 5 వేల ఆలయాల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక అవసరమని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ నియంత్రణలో ఆలయాల నిర్వహణను సమర్థంగా చేపట్టాలని సూచించారు. టిటిడి చేపడుతున్న అన్నదానం, ప్రాణదానం, శ్రీవారి సేవకుల సేవలు, ఆలయాల నిర్మాణం వంటి కార్యక్రమాలను హిందూ ధర్మ ప్రచారంతో అనుసంధానిస్తూ ముందుకు తీసుకెళ్లాలని సీఎం పేర్కొన్నారు.

టీటీడీలో ఎన్టీఆర్ ప్రారంభించిన అన్నదానం కార్యక్రమం గొప్ప సేవా కార్యక్రమంగా మారిందని చెప్పారు. ప్రాణదానం ట్రస్టు ను టీటీడీ వైద్య సేవలకు బెస్ట్ మోడల్ గా తయారు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

నిపుణులైన వైద్యుల సేవల్ని కూడా వినియోగించు కోవాలన్నారు. టీటీడీ పరిధిలో ఉన్న అన్ని ఆస్పత్రుల సేవల్ని అనుసంధానించాలని.. కేన్సర్, కంటి వైద్యం సహా తిరుపతిలోని ఆయుర్వేద వైద్య సేవల్ని కూడా విస్తృతం చేయాలన్నారు. వైద్యులను శ్రీవారి సేవకులుగా మార్చి వైద్య సేవలతో పాటు బోధన కార్యక్రమాల్లోని సేవల్ని వినియోగించు కోవాలన్నారు. టీటీడీ పరిధిలోని 33 విద్యా సంస్థల వ్యవస్థను మరింత సమర్థంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు సూచించారు. విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, హాస్టళ్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేయాలని చెప్పారు. విద్య, వైద్యం, చారిటీ సేవలను పెద్ద ఎత్తున విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతిలోని శ్రీవారి ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

### దివ్యక్షేత్రంగా తిరుపతి అభివృద్ధి..

తిరుమలతో పాటు దిగువన ఉన్న తిరుపతిని సంపూర్ణ దివ్య క్షేత్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సూచించారు. శ్రీవారి సంప్రదాయాలకు అనుగుణంగా కల్యాణాలు నిర్వహించుకునే వేదికగా తిరుపతిని అభివృద్ధి చేయాలని తిరుపతిలో స్పష్టం చేశారు. ఆధ్యాత్మికత, పవిత్రత ప్రతిబింబించేలా ప్రత్యేక ఎకోసిస్టమ్‌ను రూపొందించాలని చెప్పారు. నిపుణులైన భక్తుల భాగస్వామ్యంతో టీటీడీ సేవలు మరింత విస్తృతంగా ప్రజలకు చేరేలా చూడాలన్నారు. ఈ సమీక్షకు వర్చువల్ గా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ ఈఓ ముద్దాడ రవిచంద్ర, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

2skl13:2skl13.qxd 01-09-2026 21:31 Page 1



## వరి సాగుకు రెండోసారి యూరియా సిద్ధం

కోటబొమ్మాళి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:



ఖరీఫ్‌లో రైతులు సాగు చేస్తున్న వరి పంటకు రెండోసారి వేసుకొనే ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో సిద్ధంగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ సెప్టెంబరు నెలకు అవసరమయ్యే ఎరువులను ముందస్తుగా రైతు సేవా కేంద్రాలలో నిల్వ ఉంచటం జరిగిందన్నారు. ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు సరఫరా చేయటం జరుగుతుందన్నారు. అలాగే మండలంలో ఎరువుల దుఖాణాలలో కూడా సమృద్ధిగా ఎరువుల 680 టన్నుల యూరియా ఉందని రైతు సోదరులు వినియోగించుకోవాలన్నారు.



## కర్తలిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

కంచిలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

కొల్లూరు పంచాయతీ పరిధి కర్తలి గ్రామంలో మంగళవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ కంచిలి మండల అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సోమవారం వెలుగొండ ప్రాజెక్టు 30 ఏళ్ల నాటి ప్రజల కల అని, కూటమి ప్రభుత్వం దాన్ని నెరవేర్చిందని అన్నారు. అలాగే బైరిపురం జంక్షన్ నుండి ఘాటీ వరకు ఉన్న రోడ్డు కూడా 20 ఏళ్లుగా ఇక్కడి ప్రజల కల అని, దాని పనులు కూడా త్వరలో జరుగుతాయని చెప్పారు. దాదాపు రెండేళ్ల కాలంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన కూటమి ప్రభుత్వానికి రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు మద్దతు ఇచ్చి తమ నిజాయితీని నిరూపించుకోవాలని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్షం ఫేక్ సర్వేలు సృష్టిస్తోందని, ఆ పార్టీకి బుద్ధి చెప్పేలా గెలుపు ఉండాలని రమేష్ రెడ్డి అన్నారు. వెలుగు ఏపీఎం, వీఓఏ పార్వతి, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మంజూరు చేయాలి



కంచిలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

కంచిలి పంచాయతీ పాత జాతీయ రహదారిని మంజూరు చేయాలని పలువురు కోరారు. మంగళవారం స్థానికులు పైడిశెట్టి కాశి, వంకల మోహన్‌రావు ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేపట్టారు. కొంతకాలంగా రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారవ్వడంతో రహదారి మంజూరు కోసం ఈ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే రహదారికి నిధులు మంజూరైనట్లు టీడీపీ మండల అధ్యక్షులు మాదిన రామారావు పేర్కొన్నారు.

## అవ్వాతాతల ముంగిటికే పింఛన్ : కలెక్టర్



వీరఘట్టం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

మండలంలోని కంబర గ్రామంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామంలో పర్యటించిన కలెక్టర్, లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారికి పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అవ్వాతాతలతో ఆప్యాయంగా మాట్లాడి, వారి ఆరోగ్యం , ఇతర యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పింఛన్ సకాలంలో అందుతుందా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ సాయం పట్ల వృద్ధులు, వికలాంగులు సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమయానికి అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా అధికారులు పారదర్శకంగా బాధ్యతలు నిర్వహించాలని, ఎక్కడా లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్, డీఆర్డీఏ పిడి ప్రభావతి, తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొదిలాపు విజయ రమణి, మాజీ ఏఎంసీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు కే.లలిత కుమారి, తహశీల్దారు రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి : కలెక్టర్



వీరఘట్టం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఇందుకు తమ వంతు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి అన్నారు. మంగళవారం పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌లతో కలిసి వీరఘట్టం మండలం కంబర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన "మన బాట-మన మాట" కార్యక్రమంలో పాల్గొని డ్వాక్రా మహిళలు, స్థానికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్వయం సహాయక (డ్వాక్రా) సంఘాల మహిళలు ఆర్థికంగా స్వశక్తి సాధించాలని, తాము పండించే పంటలు, ఉత్పత్తులను నేరుగా కార్పొరేట్ కంపెనీలతో డీల్ చేసుకొని విక్రయించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. మహిళల మార్కెటింగ్ నైపుణ్యాల పెంపుకు అవసరమైన శిక్షణతో పాటు ప్రభుత్వపరంగా తగిన తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామాల్లో డ్రైనేజీ కాలువల ఆక్రమణలపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగు కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని, ఈగలు, దోమలు చేరి వ్యాధులు విజృంభిస్తున్నాయని ఆందోళన చెందారు. ప్రజలు అనారోగ్యం పాలవుతున్నందున కాలువలపై ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థులతో కలిపి బంతి మొక్కలను నాటారు. .మాజీ ఏఎంసీ చైర్మన్, గ్రామ పెద్ద పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి ప్రభావతి, తోటపల్లి ప్రాజెక్ట్ చైర్మన్ పొదిలాపు విజయ రమణి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు కే లలిత కుమారి, మాజీ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, మాజీ టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు కర్నేన అప్పలనాయుడు తూముల రమేష్ జనసేన నాయకులు జంపు శేఖర్ చుక్క శ్రీనివాసరావు జనసేన జానీ తహశీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరమణ, వ్యవసాయ శాఖ ఏడి రత్నకుమారి, ఏవో సౌజన్య, ఏపీఓ జి సత్యము నాయుడు, ఏపిఎం రాము అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం



### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన

ఆమదాలవలస, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం దన్నానపేట గ్రామంలోఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటింటికి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం పట్ల కట్టుబడి ఉందని, అర్హులందరికీ న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు, విడో మహిళలకి అనేక వర్గాలకు ప్రభుత్వం చేయూతనిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని, ఎవరు నిరాశ చెందవద్దని ఎమ్మెల్యే రవికుమార్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మరుసటి రోజు నుండే వృద్ధులకి నాలుగు వేలు, వికలాంగులకు రూ.6 వేలు, శాశ్వత వికలాంగులకు రూ.15 వేలు రూపాయలు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గొర్ల పార్వతి, మాజీ ఎంపీటీసీ గొర్లె సూర్యం, అన్నెపు భాస్కరరావు, ముకాళ్ళ మల్లేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, వార్డ్ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

కవిటి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనంటూ మాజీ జెడ్పిటిసి రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల వ్యహర వీధి నందు అర్హులైన ఎనిమిది మంది పింఛన్దారులకు ఎన్టీఆర్ భరోసా పౌజ్ పింఛన్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. త్వరలో అర్హులైన వితంతువులకు, వృద్ధులకు, వికలాంగులకు కూడా కొత్త పింఛన్లు అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆరంగి మధు, బి.చక్రధర, వజ్జ రంగారావు, కమలలోచన బెహరాతోపాటు పలువురు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మహిళా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న అన్నక్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేదలకు కాసేపు భోజనం వడ్డించి తరువాత అన్నక్యాంటీన్ ద్వారా కూటమి ప్రభుత్వం పేదలకు రూ.5లకే అందిస్తున్న టిఫిన్, భోజనం ఎలా ఉంది అనేది భోజనం చేస్తున్న మహిళలకు అడిగి తెలుసుకున్నారు. అన్నక్యాంటీన్‌ను ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కడ సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్, దేశం నేతలు లాడి శ్రీనివాస్, ధర్మాన నాగరాజు, పల్లి రాంబాబు, నేతింటి అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుకు శుభాకాంక్షల వెల్లువ

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవింద రాజులుకు మంగళవారం తన జన్మదిన వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులతో పాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వైశ్య సంఘాలు, మిల్లర్స్ సంఘాలు, ఇతర ప్రజా ప్రతినిధులు గోవిందరాజులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో జిల్లా మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిన రమేష్, దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన సత్య శ్రీనివాస్, సత్య సాయి సేవ సమితి నిర్వాహకుడు లాడి వెంకటేశ్వరరావు, కొత్తమ్మ తల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరాడ గోవిందరావు, మండల మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సకల భక్తుల లక్ష్మణ్, బోయిన ద్వారకనాథ్, బోయిన శివ, చింతల సింహాచలం, స్థానిక వీఆర్వో రంగస్వామి, తదితరులు ఉన్నారు.

## సరైన పోషకాహారంపై అవగాహన కార్యక్రమం



శ్రీకాకుళం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌కు చెందిన స్కూల్ ఆఫ్ నర్సింగ్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవం 2026ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 1, 2026న రాణాదేవి వద్ద పోషకాహార వారోత్సవం మొదటి రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో సమతుల్యమైన మరియు పోషక విలువలు కలిగిన ఆహారం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. సరైన పోషకాహారం శరీర ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి మరియు పోషకాహార లోపాల నివారణకు ఎంతగానో సహాయపడుతుందని కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు వివిధ విద్యా మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వీటిలో పోస్టర్ ప్రదర్శన, ఆరోగ్య విద్య మరియు ఫ్లాష్ కార్డ్ ప్రదర్శన ముఖ్యమైనవి. కార్యక్రమం ముగింపులో సరైన పోషకాహారమే ఆరోగ్యకరమైన జీవితానికి పునాది అనే ముఖ్యమైన సందేశాన్ని అందించారు. స్కూల్ ఆఫ్ నర్సింగ్, సీయుటిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆరోగ్య అవగాహన, వ్యాధుల నివారణ మరియు సమాజ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే దిశగా ఒక ప్రశంసనీయమైన ప్రయత్నంగా నిలిచింది.

## జోరుగా నాణ్యత ప్రమాణాలతో కాలువ నిర్మాణాలు

ఆమదాలవలస, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



మున్సిపాలిటీలో 17వ వార్డు పూజారిపేట గ్రామంలో సిమ్మెంటు రహదారి, కాలువలు పనులు జోరుగా సాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషితో అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. పురపాలక సంఘం అభివృద్ధి ధ్యేయంగా నిధులను ఎమ్మెల్యే మంజూరు చేశారు. 17వ వార్డు పూజారిపేట గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం రూ. 33 లక్షల నిధులు మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నిధులుతో రహదారుల నిర్మాణం చేపడుతున్నారు. ఇరుక సందుల్లో రోడ్లు వేయడంతో గ్రామస్తుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులను నాణ్యత ప్రమాణాలతో చేయడంతో అలాగే చాలా సంవత్సరముల నుండి ఈ సమస్యను పరిష్కరించి నిధులు మంజూరు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్‌కు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులను మంగళవారం ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు పీవీకే రాజు, మున్సిపల్ ఏఈ మనోహర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్. శ్రీనివాసరావు, అచ్యుతరావు పరిశీలన చేపట్టారు. నాణ్యత ప్రమాణాలతో పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది, కాంట్రాక్టర్ కూన ఆంజనేయులు, సంపదరావు మురళీధర్, సంపదరావు నరేష్ కుమార్, పైడి వసంతరావు, బగాది భాస్కరరావు, వార్డు ప్రజలు, తదితరులు ఉన్నారు.

## ఇచ్ఛాపురం రైల్వే అండర్ పాస్ పనులు ప్రారంభం



### ఏళ్ల తరబడి సాగిన పోరాటానికి ఫలితం

### ప్రజల చిరకాల స్వప్నం సాకారం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం రైల్వే గేటు వద్ద అండర్‌పాస్ నిర్మాణం పనులు ఎట్టకేలకు ప్రారంభించారు. ఈ నిర్మాణం కోసం జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు కొన్నేళ్లుగా చేపట్టిన ప్రజా పోరాటం ఎట్టకేలకు ఫలించింది. అండర్‌పాస్ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో ఇచ్ఛాపురం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే గేటు కారణంగా ప్రజలు, విద్యార్థులు, మహిళలు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కోసం దాసరి రాజు ప్రజలను విద్యార్థులను సంఘాలను మహిళలను భాగస్వామ్యం చేస్తూ ధర్నాలు, రైలు రోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలో కేసులు, హౌస్ అరెస్టులు వంటి ఇబ్బందులు ఎదురైనా సమస్య పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రివర్యులు, జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు సహకారంతో అండర్‌పాస్ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఈ సందర్భంగా ప్రారంభమైన నిర్మాణ పనులను దాసరి రాజు, కూటమి నాయకులు పరిశీలించారు. అండర్‌పాస్ పూర్తయితే రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజలు, విద్యార్థులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన నాయకులు, విద్యార్థులు, మహిళలు, ప్రజలు ప్రతి ఒక్కరికీ దాసరి రాజు గారు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా సమస్య పరిష్కారానికి చొరవ చూపిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకి, ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇచ్ఛాపురం ప్రజల ఏళ్ల నాటి పోరాటానికి అండర్‌పాస్ నిర్మాణం ప్రారంభం ఒక విజయ చిహ్నమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తిప్పన దుర్యోధన రెడ్డి, కాళ్ల ధర్మారావు, రంగ రౌలో, రంగా రెడ్డి, దాసరి శేఖర్ ,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటరాక్ట్ క్లబ్ ప్రమాణ స్వీకారం



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

స్థానిక రోటరీ హాల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ ఇచ్ఛాపురం ఆధ్వర్యంలో ఇంటరాక్ట్ క్లబ్ ఇన్స్టాలేషన్ (ప్రమాణ స్వీకారం మహోత్సవం) కార్యక్రమం జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వేదవ్యాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు గౌరవ అతిథిగా రోటేరియన్ డి. కృష్ణ మూర్తి రెడ్డి హాజరయ్యారు. ఇంటరాక్ట్ క్లబ్ ఇన్స్టాలేషన్ (ప్రమాణ స్వీకార మహోత్సవం) ఫంక్షన్‌లో శాంతినికేతన్ హై స్కూల్, స్వర్ణ భారతి హై స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్, కేజీబీవీ స్కూల్, రవీంద్ర భారతి స్కూల్, జ్ఞాన భారతి స్కూల్, హెబ్రాన్ స్కూల్‌లు పాల్గొన్నాయి. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వేదవ్యాస్ సెక్రటరీ నవీన్ చౌదరి సభ్యులు డి.కృష్ణారావు, యల్.సి.రావు కలిసి గౌరవ అతిథి డి.కృష్ణమూర్తి రెడ్డి, శేషు యాదవ్, కాళ్ళ జయదేవ్ యాదవ్, డి.కృష్ణారావు, యల్.సి.రావు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

### జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ

మెళియాపుట్టి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



మండలం పడ్డ , చిన్నచిన్నపురంలో వరి ఎద జల్లిన పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి వై.వి.మురళీకృష్ణ , పలాస వ్యవసాయ సంచాలకులు వై.శారద పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. నీటి వనరులు తక్కువగా ఉన్నచోట వరి పంట పండించరాదని రైతులకు కోరారు. జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నీటి సదుపాయం తక్కువ ఉన్నచోట ఆరుతడి పంటలు పండించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలాస వ్యవసాయ సహాయకులు వై.శారద మండల వ్యవసాయ అధికారి ఎస్.దాన కర్ణుడు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న చరవాణిలను అప్పగించిన పోలీసులు



రాజాం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

రాజాం పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో గల వై.రాంబాబు, జి.ఇమ్మాన్యుల్, బి.ప్రశాంతి, ఏ.కనకరాజు, బి.భాను, కె.శ్రీనివాస్ వర్మలకు గతంలో పోగొట్టుకున్న 6 మొబైల్ ఫోన్ల గురించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వాటిని సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి, పట్టణ సీఐ డి.నవీన్ కుమార్ దొంగిలించిన ఆరు చరవాణిలను యజమానులకి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న వారు ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, సిఐ నవీన్ కుమార్‌కు మిగతా పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

శ్రీకాకుళం వార్త



## ఇంటింటా 'సూపర్ సిక్స్' ప్రచారం

కొత్తూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



మండలంలోని ఓంద్రుజోల, కాకరగూడ, మెట్టూరు బిట్-1 (జోగుపాడు), గులివెందుల పేట, కాలిగాం గ్రామ పంచాయతీల పరిధిలో టీడీపీ ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లిన నాయకులు కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలను తెలియజేస్తూ ప్రజల సమస్యలను అడిగి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ కార్యదర్శి అగతముడి అరుణ్‌కుమార్, కొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మాతల గాంధీ, మండల టీడీపీ అధ్యక్షుడు మాధవరావు, లోతుగడ్డ భగవాన్‌దాస్ నాయుడు, బామిడి రాజు, టొంపల తిరుపతిరావు, నూలు వీరభద్రస్వామి, మీసాల సోమేశ్వరరావు, నెల్లి అచ్యుతరావు, పరుబోలు దశరథరావు, వాలేపల్లి వెంకట్రావు, నిమ్మగడ్డ తేజ, తదితరులు పాల్గొన్నారు.



## స్పౌజ్ పెన్షన్ అందజేత

సంతకవిటి, సెప్టెంబర్ ,1 ప్రభాతవార్త :

సంతకవిటి మండలం అక్కరాపల్లి గ్రామం వావిలపల్లి సూర్యనారాయణ ఇటీవలే మరణించారు. ఆయన భార్య వావిలపల్లి దాలమ్మకు స్పౌజ్ పెన్షన్ మంజూరు కావడంతో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు వావిలపల్లి శ్రీనివాస్, మండల ఐటీడీపీ అధ్యక్షులు కరగాని రామారావుతో కలిసి వావిలపల్లి దాలమ్మకు పింఛన్ అందజేశారు. దాలమ్మ కి పెన్షన్ మంజూరు చేయించిన మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడులకు దాలమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తూలుగు వెంకినాయుడు, వంజరాపు అప్పలనాయుడు, తూలుగు లక్ష్మన్నాయుడు, తూలుగు సురేష్ పాల్గొన్నారు.

## అతిరథ మహారధుల రాకతో పులకరించిన కంబర

వీరఘట్టం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :




అతిరథ మహారధులు రాకతో కంబర గ్రామం పులకరించి పోయింది. ఎప్పుడైనా రాజకీయ సమావేశాలు గాని, అధికారులు సమావేశాలు గాని వేరువేరుగా జరుగుతూ ఉండడం ఆనవాయితీ. అయితే సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జయకృష్ణలు ఒకే వేదికను పంచుకోవడంతో కంబర గ్రామ ప్రజలు పులకించిపోయారు. మంగళవారం మన బాట.. మన మాట కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ గ్రామ పెద్ద పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, తోటపల్లి ప్రాజెక్టు చైర్మన్ విజయ రమణి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు కె.లలిత కుమారితో పాటు గ్రామ ప్రజల వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో కలియ తిరిగారు.



## నాగయ్య మాస్టారు సేవలు ఆదర్శనీయం

కొత్తూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

బనిసెట్టి నాగయ్య మాస్టారు పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన లోతుగెడ్డ తులసీ వరప్రసాద్ రావు నాగయ్య మాస్టారును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ నాగయ్య మాస్టారు ఎన్నో సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ, సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేశారని కొనియాడారు. క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావంతో విధులు నిర్వర్తించిన ఆయన అందరికీ ఆదర్శప్రాయులన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. నాగయ్య మాస్టారుకు ఆయురారోగ్యాలతో పాటు సంతోషకరమైన భవిష్యత్తు ఉండాలని కోరారు. కార్యక్రమంలో లోతుగెడ్డ తాతబాబు, భగవాన్ నాయుడు, బోర శ్రీరాములు, పడాల వెంకటకృష్ణ పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేటట్లు ప్రోత్సహించాలి

రాజాం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



రాజాం మున్సిపాలిటీలో వచ్చే వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రాజాం మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రరావుకు పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హిందువులకు తొలి పూజ వినాయక పూజ గణపతికి వాడవాడలా విగ్రహాలను ఏర్పాటు చేసి ఘనంగా ఏర్పాట్లు చేస్తారు. అయితే వినాయక విగ్రహాలను మట్టితో కాకుండా రసాయనాలతో తయారు చేసి విక్రయిస్తున్నారు. గణపతి పూజలు అనంతరం విగ్రహాలను నదిలో చెరువులో నిమజ్జనం చేస్తుంటాం. ఈ విధంగా నిమజ్జనం చేయడంవల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్న తరుణంలో నీటిలో జీవించే జీవరాసులు నశించిపోతున్నాయి. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు స్వస్తి పలికి మట్టితో చేసే వాటిని మాత్రమే పూజించాలని తెలిపారు.



## నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

సీతంపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

సీఎం సార్ మా డబ్బులు మాకు ఇవ్వండి అంటూ రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ విధులకు హాజరయ్యారు. మంగళవారం సీతంపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ శ్రీకన్య, డిప్యూటీ తహశీల్దార్ శ్రీవిద్య. ఆరఐ శ్రీదేవి. డిటి సోమేశ్వరరావు పలువురు సిబ్బంది ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని స్పష్టం చేశారు.

## పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు

కవిటి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :



మండలంలోని బొరివంక గ్రామానికి చెందిన ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అసిరి పోలమ్మ అమృత కలశం' కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెలకు సంబంధించి ఓ నిరుపేద కుటుంబానికి మంగళవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బొరివంక గ్రామానికి చెందిన డొంకాన మధు కుమారుడు యువన్ పుట్టినరోజు సందర్భంగా మధు అందించిన ఆర్థిక సహాయంతో రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను సమకూర్చారు. ఇటీవల మృతి చెందిన దొలై బాబూరావు కుటుంబానికి ఈ సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సతీష్ కుమార్, దాత మధు, క్లబ్ సభ్యులు ధర్మారావు, దొంబురు, గోపీనాథ్, మోహన్, గోదావరి, సహదేవ్ , తదితరులు పాల్గొన్నారు.



## ఆర్గనైజింగ్ కార్యదర్శిగా రాజేష్

కవిటి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

ఆంధ్ర రాష్ట్ర టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా రఘుపాత్రుని రాజేష్‌ను ఎన్నుకున్నారు. ఒంగోలులో సోమవారం జరిగిన ఆంధ్ర రాష్ట్ర టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. ఎన్నికల్లో కవిటి మండలం కవిటి గ్రామానికి చెందిన 2 వీలర్ బైక్ మెకానిక్ రఘు పాత్రుని రాజేష్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. రాజేష్ ఎన్నిక పట్లపట్ల మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు మెకానిక్ ప్రతినిధులు సభ్యులు తమ అభినందనలు తెలిపారు. అంతేకాక రాష్ట్ర టు వీలర్ మెకానిక్ దయనేని ధర్మారావు రాజేష్‌కు అభినందనలు తెలిపారు.

2 -9Pg9th cheli.qxd:2 -9Pg9th cheli.qxd 1/1/02 6:29 AM Page 1



## ఆరోగ్యం సంగతి.. ముఖం చెప్పేస్తుంది !



అద్దం లేకుండా మనం సిద్ధమవడం సాధ్యమా? దానిలో చూసుకుంటూ ముఖంలో వచ్చే చిన్ని చిన్ని మార్పుల్నీ పసిగట్టేయగలం. ఏదైనా తేడా అనిపిస్తే ఏం చేస్తాం? క్రీములు మారుస్తాం. ఈసారి నుంచి ఆరోగ్య పరీక్షలూ చేయించు కోండి. ఆ సూచనలు అవే మరి!

బాగా చలిగా ఉన్నప్పుడు ముఖం పొడిబారడం, పెదాలు ఎండినట్లుగా అయ్యి పొట్టు రాలడం సహజమే. కానీ కాలంతో సంబంధం లేకుండా అలా జరుగుతోంటే చెక్ చేసుకోవా ల్సిందే! ఎందుకంటే అది డీహైడ్రేషన్‌ని మాత్రమే కాదు.. హైపోథైరాయిడిజం, కొన్నిసార్లు మధుమేహం ఉందనడానికీ సూచికలే. కాబట్టి, లిప్‌బామ్ మారుస్తూ కూర్చో చెక్ చేయించుకోండి. ముఖం మీద నూగులా వెంట్రుకలు సహజమే. పెదాలు, గడ్డం, దవడల మీద కనిపించే అవాంఛిత రోమాలను తొలగించు కుంటూ కూడా ఉంటాం. ఎంత తీసేసినా వెంట వెంటనే వస్తోంటే హార్మోన్ల లో అసమతుల్యత, పిసిఓడి కారణమై ఉండొచ్చు. కళ్లకింద ఉబ్బెత్తుగా మారినా, నల్లగా తయారైనా..సరిగా నిద్రపోలేదు, సిస్టమ్ చూడటం ఎక్కువైంది అని కారణాలు చెప్పుకొంటాం కదా! అలర్జీలూ కారణమవొచ్చు. అందుకే చెక్ చేయించుకోవాలి. ముఖం పాలిపోతోంటే రక్తహీనత˜నేమో చూసుకోవాల. అలాగే ముఖమ్మీద వచ్చే ప్రతిదీ యాక్నేనే కాదు. జీర్ణవ్యవస్థలో ఇబ్బందులకు సూచికలు కూడా. అంతేకాదు, జుట్టు ఊడుతున్నా తేలిగ్గా తీసుకోకూడదు. ముఖ్యంగా కనుబొమలు, కనురెప్పల వెంట్రుకలూ ఊడుతోంటే కచినచతంగా వైద్యులను సంప్రదించాలి. ఆటోఇమ్యూన్ డిజార్డర్, అలోపేసియా ఏరియేటా వంటివి కారణమైతే తరవాత ఇబ్బంది పెరుగుతుంది. కాబట్టి, ముఖంలో మార్పులను సొంతవైద్యాలు మాని డాక్టర్ని కలవండి. □

**మహిళలు ఇంటిపనీ, వంటపనీ, కుటుంబ బాధ్యతల్ని ఎంత గొప్పగా సమన్వయం చేసుకుంటూ్నా..** కాసేపు వ్యాయామం చేయడానికి బద్ధకనఇస్తారట. రోజంతా పనిచేస్తున్నా.. ఇక ప్రత్యేకంగా వ్యాయామం చేయాలా అని కొందరు, బాధ్యతల భారంతో అలసిపోతున్నాం.. అంత ఓపికేఉండటం లేదు అని మరికొందరూ ఎక్సర్‌సైజ్‌లు చేయడాన్ని తప్పించు కుంటున్నారంటోంది ఓ అధ్యయనం. అయితే, పనెంత చేసినా, ప్రశాంతంగా నడిచే నడక, కసరత్తులే లెక్క అని చెబుతున్నారు నిపుణులు. మరి ఈ పని ఇకనైనా ప్రారంభిద్దాం

## ఐదు వందల అడుగులు వేయాలి..



అనుకుంటే ఓ పదిహేను రోజుల పాటు ఓ ఐదు వందల అడుగులైనా నడవండి. అది క్రమంగా అలవాటుగా మారుతుంది అంటున్నారు. అంతేకాదు మరికొన్ని సూచనలూ చేస్తున్నారు. ఉదయం లేచి వాకింగ్ చేసే అలవాటు లేనప్పుడు కనీసం రాత్రి భోజనం చేశాక చేయండి. దీనివల్ల నడుము చుట్టూ ఉన్న కొవ్వు త్వరగా కరుగు తుంది. నిద్రా హాయిగా పడుతుంది. అంతేకాదు, రక్తంలో చక్కె స్థాయులు అదుపులోకి వస్తాయి. ఇన్సులిన్ శాతం పెరుగు తుంది. నడిస్తే రక్తంలో ట్రైగ్లిరాయిడ్లు అదుపులోకి వస్తాయి. ఫ్యాటీ లివర్ వంటి వ్యాధులూ ఇబ్బంది పెట్టవు. కొలెస్ట్రాల్ నియంత్రణలోకి వస్తుంది. మర్నాడు ఉదయమూ ఉత్తేజంగా లేవగలుగుతారట. ఇది ఉత్పాదక సామర్థ్యంపైనా ప్రభావం చూపిస్తుందట. □

## పిల్లలను ప్రోత్సహించండి..



**వేపవిత్తును నాటి.. మామిడి పళ్లు ఆశించడం సమంజసమేనా? పిల్లల అలవాట్లకు, వారి వ్యక్తిత్వానికి పునాది.. కుటుంబమే ఇంట్లో వారు చేసేవే. వ్యక్తిత్వంగా మారతాయి. నేర్చుకునేవే..** అలవాట్లగా రూపాంతరం చెందుతాయి. ఇంట్లో మీరు పాటించే విలువలే వారి భవిష్య త్తును నిర్దేశిస్తాయి. అందుకే పిల్లలకు ఏదైనా నేర్పాలనుకు న్నప్పుడు, అలాంటి వాతావరణం ఇంట్లో ఉందా అన్నది గమనించండి!

**సూత్ర బంధం:** మీది చిన్న కుటుంబమైనా.. ఉమ్మడిగా ఉంటున్నా.. సమష్టిగా కొన్ని నిర్ణయాలుండాలి. ఏ సమయంలోగా లేవాలి, ఎప్పుడు ఏ పని చేయాలో సూత్రీకరణ జరగాలి. ఫోన్ వాడకం.. ఆటల సమయం..

**యోగా.. డ్యాన్స్..** ఇలా ప్రతిదానికీ సమయపాలన ఉండాలి. అవి పిల్లలకు స్పష్టంగా తెలియాలి. వీటిని కుటుంబ మంతా ఆచరిస్తుంటే అదే చిన్నారులకూ అలవాటుగా మారుతుంది. ఇది పిల్లల ఎదుగుదలలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.

**ఎవరితో ఎలా:** అమ్మతో ఎలా మాట్లాడాలి అమ్మమ్మతో ఎంత ప్రేమగా ఉండాలి.. నాన్నను ఎలా అడగాలి. తాతను ఎలా గౌరవించాలి. ఇవన్నీ మిమ్మల్ని చూసే పిల్లలు నేర్చుకుంటారు. వారి ప్రవర్తన కు కుటుంబమే మార్గదర్శి. మాట, నడవడిక, వ్యక్తిత్వం అన్నీ వారిని ప్రభావితం చేసే విషయాలే.. కాబట్టి ఇంట్లో మంచి వాతావరణం ఉండేలా చూసుకోవడం మీ బాధ్యత.

**సానుకూల దారిలో..** ఎదగడానికెందుకురా తొందర.. అని పిల్లలకు వెనకడుగులు నేర్పకండి. ఎదరబతుకంతా చిందరవందర.. అంటూ వారిని గందరగోళానికీ గురికానీయకండి. వారు అందమైన భవిష్యత్తును కలగనేలా ప్రోత్సహించండి. పసివయసులో వారి మనసులో ఏర్పడ్డ చిత్రణలు తర్వాత గొప్ప సంకల్పాలుగా మారొచ్చు. అవి వారి భవిష్యత్తుకే కాక.. సమాజానికీ మేలిమలుపు కావచ్చు.. అందుకే వారిని సానుకూల దృక్పథంతో సాగిపోనివ్వండి. ఎట్టిపరిస్థితు ల్లోనూ నెగెటివ్ ఆలోచనల బీజాలు నాటకండి.

**వినమని చెప్పండి..** అందరితో కలిసిమెలిసి ఉండడం.. మాట్లాడడం పిల్లల పెరుగుదలలో చాలా ముఖ్యాంశం. భిన్నమైన దృక్కోణాలు వారు వినడం ద్వారా ఆయా విషయాలపై వారిదైన అంచనాకు వస్తారు. ఇక్కడో విషయం పిల్లలకు మాట్లాడడం కంటే వినడం ద్వారా ఎక్కువ పరిజ్ఞానం వస్తుంది కాబట్టి వారు ఎక్కువ వినేలా.. నేర్చుకునేలా ప్రోత్సహించండి. □

## 'పుల్లఐస్' ఎలా వచ్చిందంటే!



పుల్ల ఐస్‌ని ఎంతో ఇష్టంగా తింటాం కదూ! ఇంతకీ దాన్నెవరు కనిపెట్టారో తెలుసా.. 1905లో పదకొండేళ్ల ఫ్రాంక్ ఎపర్సన్ ఓ సోడాలో పంచదార వేసి కలిపేందుకు పల్చటి ఉడెన్ స్పూన్ పెట్టాడు. ఆటల్లో పడి దాని సంగతి మర్చిపోయాడు. అక్కడి మంచు వాతావరణానికి అది కాస్తా గడ్డకట్టేసింది. దాన్నితీయబోతే.. కప్పులోంచి చెంచాతో సహా వచ్చేసరికి ఫ్రాంక్ ఆశ్చర్యపోయాడు, ఆనందించాడు. అలా అనుకోకుండా పుల్ల ఐస్ ఆవిష్కరణ జరిగింది. ఫ్రాంక్ దానికి 'ఎప్సికిల్' అని పేరు పెట్టాడు. తనకెంతో నచ్చడంతో.. రోజూ ఐస్ పాప్‌లు చేసి బీచ్‌లో అమ్మేవాడు. ఎందరికో నచ్చడంతో దానికి డిమాండ్ పెరిగింది. ఎప్సికిల్‌కు పేటెంట్ తీసుకుని వ్యాపారం చేసి, విజయం సాధించాడు □

## మేలు చేసే మల్బరీ



**మల్బరీ పండ్లు.. వీటినే బొంతపండ్లు అనికూడా అంటారు. ఇవి నలుపు, ఎరుపు, తెలుపు రంగుల్లో ఉంటాయి. ఈ పండ్లలో ఆరోగ్యానికి మేలు చేసే ఫైటోన్యూట్రియంట్లు ఎక్కువ. అలానే, విటమిన్లు బి 1, 2, 3, సి, ఇ, కెతో పాటు పొటాషియం, జింక్ దీన్నుంచి తగినంతగా శరీరానికి అందుతాయి.**

వీటిలో జీర్ణక్రియను మెరుగుపరిచే పీచు సమృద్ధిగా ఉంటుంది. ఇది పేగు కదలికను సులభతరం చేస్తుంది. జీర్ణసంబంధిత వ్యాధులతో బాదపడే వారు రోజువారీ ఆహారంలో నీటిని చేర్చుకుంటే ఉపశమనం ఉంటుంది. మల్బరీల్లో ఉండే పీచు బరువుని తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నిర్మూలించే ఆంతో సైనిన్‌లు ఇందులో పుష్కలంగా ఉండి పెద్దపేగు, చర్మ, ప్రొస్టేట్ క్యాన్సర్లను దరిచేరనివ్వవు. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాల పనితీరుని మెరుగు పరుస్తాయి. దీంతో గుండె, ఇతర శరీర భాగాలకి రక్తప్రసరణ సరిగ్గా జరిగి రక్తపోటు అదుపులో ఉంటుంది. ఐరన్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఎర్రరక్తకణాలూ వృద్ధి చెందుతాయి. రోగనిరోధకశక్తిని మెరుగు పరచడంలోనూ మల్బరీలు ప్రధానపాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే విటమిన్-సి ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయదు. విటమిన్-కె, కాల్షియం, ఐరన్ పోషకాలు ఎముకలు గుల్లబారకుండా కాపాడతాయి. □

## రుద్రాక్ష మాల



రుద్రాక్ష మాల సాక్షాత్తు శివ స్వరూపమనీ .. అత్యంత శక్తిమంతమైనదని .. పరమ పవిత్రమైనదని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. రుద్రాక్ష మాలను ధరించి చేసే శివపూజ వలన విశేషమైన ఫలితం ఉంటుందనేది మహర్షుల మాట. అందు వలన చాలామంది శివభక్తులు మెడలో తప్పకుండా రుద్రాక్ష మాలను ధరిస్తూవుంటారు. రుద్రాక్షమాలతో చేసే జపం వలన పరిపూర్ణమైన ఫలితం లభిస్తుంది. రుద్రాక్షమాలను ధరించి చేసే శివారాధన వలన, ఆ స్వామి అనుగ్రహం త్వరగా లభిస్తుంది. రుద్రాక్ష మాలను ధరించడం వలన సమస్త దోషాలు .. పాపాలు నశించి పోతాయి. రుద్రాక్షమాలను ధరించినవారిని దుష్ట శక్తులు దరిచేరవు. అలానే అనారోగ్యాలు .. అపమృత్యు దోషాలు కూడా దరిచేరవు. రుద్రాక్ష మాలను ధరించినప్పుడు ఎంతో పవిత్రంగా వుండవలసి ఉంటుంది. నియమ నిష్టలు పాటిస్తూ రుద్రాక్ష మాల పవిత్రతను కాపాడుతూ వుంటే , ధరించిన వారిని అది అనుక్షణం రక్షి స్తూ ఉంటుంది.

# తెర

## 'రోమాంచకం' చాలా హ్యాపీగా చేశాం: హీరోయిన్ అనంతిక



బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా "రోమాంచకం". సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణు గోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్‌గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా సెప్టెం బర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 8 వసంతాలు సినిమా తర్వాత చాలా స్క్రిప్ట్స్ నా దగ్గరకు వచ్చాయి. ఎన్నో కథలు విన్నాను. అవి నన్ను ఎగ్జైట్ చేయలేదు. ఆ టైమ్‌లో రోమాంచకం స్క్రిప్ట్ నా దగ్గరకు వచ్చింది. ఈ కథ విన్నాక చాలా హ్యాపీగా అనిపించింది. ఇలాంటి మూవీలో కదా నటించాలని కోరుకున్నానను నేను ఈ చిత్రంలో తమిళ అమ్మాయిగా కనిపిస్తా. ఈ తరంలో యువత జీవితాల్లో ఎలాంటివి జరుగుతున్నాయో అలాంటి కాంటెంపరరీ ఎలిమెంట్స్ మా సినిమాలో ఆకట్టుకునేలా తెరకెక్కించారు. ఇది ప్రేమ కథా చిత్రమే. కానీ యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ కూడా సినిమా చూసి ఎంజాయ్ చేయొచ్చు. నా గత సినిమా 8 వసంతాలతో పోల్చితే రోమాంచకం డిఫరెంట్ జానర్ మూవీ. 8 వసంతాలు లాంటి ఇంటెన్స్ ఎమోషన్స్ ఉన్న సినిమా చేయాలని కోరుకున్నాను. అలాగే ప్రేమ కథల్లో కూడా నటించాలని ఉండేది. ఈ సినిమా మీకు ఎంత సరదాగా ఉంటుందో మా షూటింగ్ కూడా అలాగే ఫన్‌తో సరదాగా సాగింది. పర్టిక్యులర్‌గా ఈ సినిమాలో కొన్ని సీన్స్ నేను బాగా ఎంజాయ్ చేస్తూ చేశాను. కొన్నిసార్లు నటిస్తున్నప్పుడే మనకు ఒక హ్యాపీనెస్ కలుగుతుంది, ఆ జాయ్‌ను ఫీల్ అవుతాం. అలాంటి సీన్స్ ఈ మూవీలో చాలా ఉన్నాయి. నా పర్ ఫార్మెన్స్ చూసి సందీప్ అప్రిషి యేట్ చేశారు. ప్రేక్షకులు ఇచ్చే రెస్పాన్స్ కోసం వేచి చూస్తున్నా. సుమంత్ ప్రభాస్‌ను ఫస్ట్ టైమ్ ఆఫీస్‌లో చూసిన రోజు మేము బాగా మాట్లాడుకున్నాం.

## నవంబర్ 27న 'మైసా' విడుదల



దర్శకుడు రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్న 'మైసా'విడుదల తేదీని ప్రకటించిన చిత్రబృందం.. రష్మికను ఇంతకుముందెన్నడూ చూడని కొత్త రూపంలో ప్రేక్షకులు చూడబోతు న్నారని పేర్కొంది.ఇటీవల మైసా షూటింగ్‌లో కీలకమైన అండర్ వాటర్ యాక్షన్ సీక్వెన్స్‌ను పూర్తి చేశారు. రష్మిక పాల్గొన్న ఈ సన్నివేశం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని తెలుస్తోంది. ఈ విషయాన్ని నిర్మాత అజయ్ సాయిపురెడ్డి కూడా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. కేరళలోనూ సినిమా కోసం సుదీర్ఘ షెడ్యూల్‌ను చిత్రబృందం పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించారు. స్టంట్ మాస్టర్ కెచా ఖంపక్డీ ఈ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేశారు. రష్మిక కూడా ఈ సన్నివేశాల్లో కీలకంగా పాల్గొన్నట్లు సమాచారం. మైసాలో రష్మిక గిరిజన గోండ్ యువతి పాత్రలో కనిపించనున్నారు. భావోద్వే గాలతో పాటు శారీరకంగా కఠినమైన యాక్షన్ సన్నివేశాలు చేయాల్సిన పాత్ర కావడంతో ఆమె ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో నిర్వహించిన స్టంట్, కంబాట్ బూట్‌క్యాంప్‌లో ఆమె శిక్షణ పొందారు. రోజుకు ఎనిమిది గంటలకు పైగా సాధన చేసినట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సినిమాలో ఈశ్వరీరావు, గురు సోమసుందరం, రావు రమేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. శ్రేయాస్ పి.కృష్ణ సినిమాటోగ్రఫీ అందిస్తు న్నారు. జేక్స్ బెజోయ్ సంగీతం సమకూరు స్తున్నారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సన్నివేశాలను పర్యవేక్షి స్తున్నారు. .

## # NBK111 సెప్టెంబర్ 6న టైటిల్ రిలీజ్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ NBK111 కోసం మరోసారి జతకట్టారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీగా నిర్మిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజున విడుదలైన ఎంట్రీ ఆఫ్ ఆన్ ఎరా ఫస్ట్ గ్లింప్స్‌తో భారీ అంచనాలు రేకెత్తించింది. బాలయ్య పవర్ ఫుల్ అవతార్‌లో అదరగొట్టారు. NBK111 నుంచి మరో పెద్ద అప్‌డేట్ రాబోతోంది. చిత్ర నిర్మాతలు సెప్టెంబర్ 6వ తేదీన టైటిల్, విడుదల తేదీని ప్రకటించనున్నారు. గ్లింప్స్ విడుదలైనప్పటి నుండి ప్రేక్షకులు ఈ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్‌ను అందించిన బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ కావడంతో మరిన్ని అంచనాలని పెంచుతోంది. NBK111లో మనోజ్ మంచు, కాజల్ అగర్వాల్ కీలక పాత్రలలో నటిస్తున్నారు. అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎస్ థమన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఎ.ఎస్. ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటుండగా, నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా, రామ్ లక్ష్మణ్, రవి వర్మ , వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు

## 'ఐయామ్ గేమ్' ప్రీరిలీజ్ ఈవెంట్



˜'ఐయామ్‌గేమ్' ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో దుల్కర్ సల్మాన్

˜'ఐయామ్ గేమ్' చూశాను. చాలా ఎంటర్టైన్‌మెంట్ ఉంటుంది. ఇందులోని కాన్సెప్ట్‌కు మీరందరూ సర్‌ప్రైజ్ అవుతారు: డైరెక్టర్ నాగ్ అశ్విన్ దుల్కర్ సల్మాన్ భారీ బడ్జెట్ ఫాంటసీ థ్రిల్లర్ 'ఐయామ్ గేమ్'ఐయామ్ గేమ్ . మెగా బ్లాక్‌బస్టర్ లోకా చాప్టర్ 1: చంద్ర' తర్వాత వే ఫేరర్ ఫిల్మ్స్ నుంచి వస్తున్న ఈ చిత్రాన్ని సూపర్‌హిట్ RDX ఫేం నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిం చారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ అన్న పూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సెప్టెంబర్ 3న గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. ఇది నా ప్రొడక్షన్‌లో చేసిన బిగ్గెస్ట్ ఫిల్మ్. నేను నెట్‌ఫ్లిక్స్, అమెజాన్‌తో మాట్లాడుతున్నప్పుడు.. ఇది తెలుగులో తీసిన ఒక పెద్ద సినిమా లాగే ఉంది అని చెప్పారు. ఇందులో ఉన్న ఒక ఎలిమెంట్ మీ అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాటా డుతూ.. దుల్కర్ నిర్మాతగా 'లోక' సినిమా వేడుకకు వచ్చాను. ఆ సినిమాని చాలా అద్భుతంగా తెరకెక్కించారు. ఇప్పుడు 'ఐయామ్ గేమ్' సినిమా వేడుకకు రావడం చాలా ఆనందం గా ఉంది. ఈ సినిమాలో ఆయన నిర్మించడమే కాదు, నటించారు. ట్రైలర్ చాలా ఇంట్రాస్టింగ్‌గా ఉంది. ఆంటోనీ వర్గీస్ మాట్లా డుతూ.. అందరికీ నమస్కారం. సెప్టెంబర్ 3వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుంది. తప్పకుండా అందరూ సినిమాను చూసి ఎంకరేజ్ చేస్తారని కోరుకుంటున్నాను. నిర్మాత సందీప్ గుణ్ణం మాట్లాడుతూ.. దుల్కర్ గారంటే నాకు చాలా ఇష్టం. ఆయన అద్భుతమైన కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్.

## 'కూర్మ అవతార్' టీజర్ లాంచ్ ఈవెంట్



కూర్మ అవతార్ టీజర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను: ప్రముఖ నిర్మాత దిల్ రాజు కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రలో హర్ష వర్ధన్ కడియాల దర్శకత్వంలో తెరకెక్కు తున్న ప్రతిష్టాత్మక చిత్రం కూర్మ అవతార్. నరేంద్ర కొండ సమర్పణలో పంచవక్త్ర పిక్చర్స్ రుక్వీణ స్టూడియోస్ బ్యానర్స్ పై పూజిత, సేవిత నిర్మిస్తున్నారు. రాజ్ తరుణ్, వరలక్ష్మి శరత్‌కుమార్, సాయి కుమార్, శివాజీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. టీజర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. డైరెక్టర్ హర్ష సర్ప్రైజ్ చేశాడు. ఈ సినిమా˜నరసింహ అవతార్', 'ఇరుముడి' సినిమాల్లాగే పెద్ద హిట్ అవుతుందని కోరుకుంటున్నాను. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. కూర్మావతార్ సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను బాలయ్య కూర్మ అవతార్ టీజర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను: ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ ప్రధాన పాత్రలో హర్ష వర్ధన్ కడియాల దర్శకత్వం లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కూర్మ అవతార్. నరేంద్ర కొండ సమర్పణలో పంచవక్త్ర పిక్చర్స్ రుక్వీణ స్టూడియోస్ బ్యానర్స్ పై పూజిత, సేవిత నిర్మిస్తున్నారు. రాజ్ తరుణ్, వరలక్ష్మి శరత్‌కుమార్, సాయి కుమార్, శివాజీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ.. టీజర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. డైరెక్టర్ హర్ష సర్ప్రైజ్ చేశాడు. ఈ సినిమా నరసింహ అవతార్, ఇరుముడి సినిమాల్లాగే పెద్ద హిట్ అవుతుందని కోరుకుంటున్నాను. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. కూర్మావతార్ సినిమాలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను బాలయ్య శాతకర్ణి సినిమాలో చేశాను. రీసెంట్‌గా రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో చేశాను. ఇప్పుడు కూర్మావతార్ సినిమాతో రావడం చాలా ఆనందంగా ఉంది.

## 'వేట' పూజా ఘనంగా ప్రారంభం



ఎస్ఆర్‌డి ప్రొడక్షన్స్, ఈటీవీ విన్ సంయు క్తంగా నిర్మిస్తున్న చిత్రం 'వేట' సందీప్ సరోజ్, సాత్విక జంటగా ఫణి అడపాక, జయలక్ష్మీ అడపాక నిర్మాణంలో అశోక్ కోటిపల్లి తెరకెక్కి స్తున్న ఈ మూవీని సోమవారం (ఆగస్ట్ 31) నాడు ఘనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమాలకు కొణిదెల నాగబాబు, కేఎస్ రవి కుమార్, వీఎన్ ఆదిత్య, మెహర్ రమేష్, సాయి రాజేష్, ఎస్‌కేఎన్ తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తపు సన్నివేశానికి నాగబాబు స్క్రిప్ట్ అందజేయగా.. కేఎస్ రవి కుమార్ క్లాప్ కొట్టారు. సాయి రాజేష్, ఎస్‌కేఎన్, వీఎన్ ఆదిత్య, ఫణి అడపాక కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో మెహర్ రమేష్, యదు వంశీ, అనుదీప్ దేవ్ పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో హీరో సందీప్ సరోజ్ మాట్లాడుతూ .. కమిటీ కుర్రోళ్లు చిత్రంతో అందరికీ పరిచయం అయ్యాను. ఈ రోజు మా కొత్త సినిమా ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన నాగబాబుకి, ప్రతీ ఒక్కరికీ థాంక్స్. కేఎస్ రవి కుమార్ మాట్లాడుతూ .. డైరెక్టర్ అశోక్ 'వేట' కథని నాకు కాల్‌లో వివరించారు.కథ నాకు అద్భుతంగా అనిపించింది. అందరూ కొత్త వాళ్లు కలిసి పని చేస్తున్న ఈ చిత్రంపెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శకుడు అశోక్ కోటిపల్లి మాట్లాడుతూ .. 'వేట' మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన నాగబాబుకి, ఇతర అతిథులందరికీ ధన్య వాదాలు. ఇదే నా మొదటి సినిమా. కథ చెప్పిన వెంటనే కేఎస్ రవి కుమార్ అంగీకరించారు. నిర్మాత ఫణి అడపాక మాట్లాడుతూ ..ఈటీవీ విన్‌తో కలిసి చేస్తున్న మూడో ప్రాజెక్ట్. సందీప్ సరోజ్, సాత్విక జంటగా నటిస్తున్నారు.

2vzm15:2vzm15.qxd 01-09-2026 22:18 Page 1



## పేదల బతుకుల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

**గరివిడి, సెప్టెంబర్1,ప్రభాతవార్త:**



నిరుపేద బతుకుల్లో వెలుగు నింపడమే కూటమి సర్కారు ధ్యేయమని టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. అన్నార్తుల ఆకలి తీర్చి వారి జీవితాల్లో కొత్త కాంతులు ప్రజ్వరిల్లింప జేయడమే ఆశయమని ఆయన పేర్కొన్నారు. మండలంలోని గెడ్డపువలస గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు ఆయన పంపిణీ చేశారు. అలాగే మండలంలోని బొండపల్లి, శివరాం,దేవాడ,తొండ్రంగి, కొండ పాలెం,గెడ్డపువలస, గ్రామాలకు చెందిన 13 మంది అనారోగ్యంతో బాధపడుతున్న రోగ గ్రస్త కుటుంబీకులకుముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 11లక్షల,ఒక వేయి 877 రూపాయల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.బాధితులతో మాట్లాడి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు. పండుటాకుల మోముల్లో దరహాసం నింపారు.వితంతువులతో మాట్లాడి వారిలో సంతోషాన్ని నింపారు. ఈ సందర్భంగా మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో నుండి గట్టెక్కించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.పేదలందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే ధ్యాసగా చంద్రబాబు నాయుడు పురోగమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్,మాజీ వైస్ ఎంపీపీ బలగం వెంకట రావు, టిడిపి నాయకులు గొట్టిముక్కల సత్తిరాజు,తుమ్మగుంట సూరినాయుడు, శీరపు శ్రీను,తూట శ్రీను, దుక్క రామకృష్ణ ,మహంతి రమణ మూర్తి,బలగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



**శృంగవరపుకోట,సెప్టెంబర్1,ప్రభాతవార్త :**

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.మంగళవారం బొడ్డవర ముషిడిపల్లి గ్రామాల్లో రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి,సంక్షేమం పేరిట ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత ముఖ్య అతిథిగా పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను నేరుగా కలిశారు.గత రెండేళ్ల కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను ఆమె గ్రామస్తులకు వివరించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను చేరవేస్తున్నామని గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల బతుకుల్లో వెలుగు .... కూటమి ప్రభుత్వ ధ్యేయం

**కురుపాం, సెప్టెంబర్1,ప్రభాత వార్త:**



నిరుపేద బతుకుల్లో వెలుగు నింపడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ అన్నారు. అన్నార్తుల ఆకలి తీర్చి వారి జీవితాల్లో కొత్త కాంతులు ప్రజ్వరిల్లింప జేయడమే ఆశయమని ఆయన పేర్కొన్నారు. మండలం లోని కురుపాం, దురబిలి, కొమరాడ మండలం మాదలింగి గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగావీరేష్ దేవ్ మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో నుండి గట్టెక్కించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.పేదలందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే ధ్యాస గా చంద్రబాబు నాయుడు పురోగమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కురుపాం, కొమరాడ మండలాల పార్టీ కన్వీనర్లు కలిసేటి కొండయ్య, సేనాపతి శేఖర్ పాత్రుడు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోలా రంజిత్ కుమార్, బిజెపి నాయకులు నడుకూరు దూళికేశ్వరరావు, మాజీ ఎంపిపి రమణ మూర్తి, కర్రీ శ్రీను ఆకుల రమేష్, కొత్తకోట నగేష్ మురళి తదితర కూటమి నాయకుడు పాల్గొన్నారు.

## మెగా ఫ్యామిలీ అభిమాని తిరుపతి నాయుడు సేవలు మరువలేనివి

**దత్తిరాజేరు, సెప్టెంబర్1, ప్రభాతవార్త:**

మెగా ఫ్యామిలీ అభిమాని దత్తి శ్రీ వెంకటేశ్వర స్వామిఆలయ నిర్మాణ ధర్మకర్త. పెంకి తిరుపతి నాయుడు లక్ష్మి దంపతులు సేవలు మరువలేని అన్నారు, దత్తి గ్రామంలో శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బుధవారం పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి నాయుడు మాట్లాడుతూ. రాష్ట్రఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడతానన్నారు, ముందుగా అడ్వాన్స్ పుట్టినరోజు సందర్భంగా మెగా అభిమానులతో కేక్ కటింగ్ ఉంటుందన్నారు. రెండో తేదీన దత్త గ్రామంలో పేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేస్తానన్నారు. హాస్పిటల్లో ఉన్న రోగులకు పండ్లు కాయలు అందజేస్తానన్నారు నాకు ఊహ తెలిసిన నుండి మెగా ఫ్యామిలీ అంటే ఎంతో అభిమానం అన్నారు. మెగా ఫ్యామిలీలో ఏ సినిమా రిలీజ్ అయినా అదేరోజు ఆ సినిమానీ చూసేవాడిని పవన్ కళ్యాణ్ అంటే అంత అభిమానం అన్నారు .అంతేతప్ప ఎటువంటి రాజకీయ ఆలోచన ఇప్పటివరకు లేదన్నారు, ఒకవేళ ఆ ఆలోచన కలిగితే మీడియా మిత్రుల ద్వారా తెలియపరుస్తానన్నారు అన్ని గ్రామాల్లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీలు పెట్టించానన్నారు దత్తి గ్రామంలో సుమారు మూడున్నర ఎకరాలు విస్తీర్ణంలో. శ్రీ ఆది వరహా విశ్వక్సేన మరియు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనంతో ఆలయాన్ని అభివృద్ధి చేశానన్నారు, వెంకటేశ్వర స్వామి కళ్యాణమండపాన్ని కట్టించాను అన్నారు, ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు.

## ప్రతిభకు పట్టమా? సిఫార్సులకు ప్రాధాన్యతా?

### -అడకత్తెరలో అంగన్వాడీ నియామకాలు - సిఎంఒకు చేరిన పంచాయితీ

**గరుగుబిల్లి, 1 ప్రభాత వార్త:**

జిల్లాలో అంగన్వాడీ పోస్టుల భర్తీలో అధికారులు ప్రతిభకు పట్టం కడతారా, ఎమ్మెల్యేల సిఫార్సులకు ప్రాధాన్యమిస్తారా అన్న చర్చ జరుగుతోంది. జిల్లాలో అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు మేలో నిర్వహించినా ఇంతవరకు ఫలితాలు విడుదల కాని పరిస్థితి పరిస్థితి నెలకొంది. జిల్లాలో 182 హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. వందల సంఖ్యలో మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్వ్యూకు 1:5 నిష్పత్తిలో అధికారులు పిలిచారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యాన ఏర్పడిన కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఇది జరిగి నాలుగు నెలలు కావస్తున్నా ఫలితాలు వెలువడక పోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల ఎంపికకు జిల్లా కలెక్టర్ ప్రాధాన్యత ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది. రెండు రోజుల క్రితం ఐసిడిఎస్ అధికారులు గరుగుబిల్లి మండలంలో మూడు అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన హెల్పర్ పోస్టులకు ఎంపికైన వారికి ఫోన్ చేసి సర్టిఫికెట్ల పరిశీలనకు రావాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే ఎంపికైన అభ్యర్థుల గురించి తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కి చేరవేయడంతో ఖంగుతిన్నారనే వాదనలు వినిపించాయి. తాము సిఫార్సు చేసిన అభ్యర్థులను ఎంపిక చేయలేదనే విషయాన్ని అధికార పార్టీ ఎమ్మెల్యేలు గ్రహించడంతో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియకు బ్రేక్ పడింది. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేల మధ్య నెలకొన్న విభేదాల ప్రభావం అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీపై పడినట్లు స్పష్టమవుతోంది. సర్టిఫికెట్ల పరిశీలనకు రావాలని పట్ట కోరిన అభ్యర్థులకు మళ్లీ ఫోన్లు చేసి పరిశీలన వాయిదా పడినట్లు సమాచారం కూడా అందించారు. జిల్లాలో అంగన్వాడీ పోస్టుల భర్తీ వ్యవహారం అడకత్తెరలో పడినట్లు కనిపిస్తోంది.

## వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు భూమిపూజ



**దత్తిరాజేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చినకాద గ్రామంలో 20, వేలు లీటర్ల కెపాసిటీ ఉన్న వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ చేశారు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కళ్యాణ్ , టిడిపి నాయకుడు నారాయణమూర్తి రాజు కాంట్రాక్ట్ శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. జేఈ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ట్రస్ట్ నిధుల ద్వారా. రూ 25 లక్షలు రూపాయలతో వాటర్ ట్యాంక్ మంజూరు చేయడం జరిగిందన్నారు . కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన భారీ బైక్ ర్యాలీ నేడు

**నెల్లిమర్ల, సెప్టెంబరు 1, ప్రభాత వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 బుధవారం భారీ బైక్ ర్యాలీ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహణకు పార్టీ నాయకులు ఏర్పాట్లు చేశారు. భోగాపురం జనసేన పార్టీ కార్యాలయం నుంచి నాతవలస, విజయనగరం మీదుగా నెల్లిమర్ల థామస్‌పేట ఫుట్బాల్ గ్రౌండ్ వరకు బైక్ ర్యాలీ కొనసాగనున్నది.థామస్‌పేటలో ఏర్పాటుచేసిన భారీ సభా ప్రాంగణంలో జనసేన యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. అనంతరం సభను ఉద్దేశించి నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ప్రసంగించనున్నారు. ఎందుకు నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి పార్టీ శ్రేణులను అధిక సంఖ్యలో సమీకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**పాచిపెంట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**



పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెంచిన పంపిణీ బృహత్తర కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు పేదల పాలిట పెన్నిధిగా అవతరించారని మండల టిడిపి అధ్యక్షులు జి.యుగంధర్ అన్నారు. ప్రతి నెల వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అందజేస్తున్న పింఛన్లు భాగంగా మంగళవారం మండలంలో పాంచాలీ గ్రామంలో ఉదయం పలువురు అర్హులైన వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు మండ టిడిపి అధ్యక్షుడు జి యుగంధర్ అందజేశారు. అలాగే మాతమూరు గ్రామంలో ఏఎంసీ చైర్మన్ చైర్మన్ ముఖి సూర్యనారాయణ పలువురకు పింఛన్లు ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదల పాలిట ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ఒక వరమనీ అన్నారు. స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు పేదలకు పింఛన్ల కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అదే వారసత్వాన్ని అందిపుచ్చుకొని సీఎం చంద్రబాబు నాయుడు అత్యధిక స్థాయిలో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా నాలుగు వేలు 6000, 10000, 15000, రకరకాల పింఛన్లు ఇచ్చి పేదలను ఆదుకున్న మహానుభావుడు మన చంద్రబాబు నాయుడు కొనియాడారు. అలాగే మండలంలో, పాచిపెంట, కేసలీ,మిర్తివలస, తదితర గ్రామాల్లో అందజేశారు. సచివాలయం సిబ్బందితో పాటు స్థానిక టిడిపి నాయకులు ఏఎంసి డైరెక్టర్ పి. నర్సింగరావు, టిడిపి నాయకులుఆకుల శ్రీను, మండల టిడిపి ఉపాధ్యక్షులు కొత్తల పోలీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై నిరంతర నిఘా



### ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు

**కురుపాం, సెప్టెంబర్ 1,ప్రభాత వార్త:**

ఒడిస్సా ఆంధ్ర సరిహద్దులలో నాటు సారా తయారు కేంద్రాలపై నిరంతరం నిఘా పెట్టమని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం నవోదయం 2.0 కార్యక్రమంలో అమలు లో భాగంగా ఆంధ్రా – ఒడిస్సా సరిహద్దులో గల నాటు సారా తయారీ స్థావరాలు కలిగిన కెరడా ,అనిజ, వలవ ,పెడుము , సందుబడి,, రేగల్పాడ్, పల్లం తులేసు, తంబళ బాయి, దాబా గూడ మరియు మెరమా గ్రామాలలో ఒడిస్సా పోలీసుల మరియు ఒడిస్సా ఎక్సైజ్ అధికారులతో కలిసి 20 సంయుక్త దాడులు నిర్వహించ మన్నారు. నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 1,7,000 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామని, 5750 లీటర్ల నాటు సారాయి,3250 కేజీల నల్లబెల్లం, 2900 కేజీల అమ్మోనియా,2,200 కేజీల ఇప్పపువ్వు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గుర్తించిన నాటుసారా తయారీ స్థావరాలు పై ప్రణాళిక ప్రకారం నిరంతర దాడులు చేసి నాటు సారాయి కి బెల్లం సప్లయ్ చేసిన 5 గురు వ్యాపారుల పై కేసులు నమోదు చేసి వారినీ అరెస్ట్ చేశామని, 72 కేసుల్లో 147 మందిని అరెస్టు చేసి,2062 లీటర్ల నాటుసారా మరియు రవాణా కు ఉపయోగించిన 17 వాహనాలు సీజ్ చేశామన్నారు., ఒడిస్సా సరిహద్దు నుండి నాటు సారాయి రవాణా చేసే వారి నీ టెక్నాలజీ ఉపయోగించి ట్రాక్ చేస్తున్నామని, నాటుసారా కేసులలో పట్టుబడిన వారిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. వారికి జీవనోపాధి నిమిత్తం అర్హత కలిగిన వివిధ రకాల లోన్లు శాంక్షన్ కోసం ప్రభుత్వాని సమరించినట్లు తెలిపారు.

## వివాహిత అనుమానాస్పద మృతి



**బొండపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**

మండలంలోని కనిమేరక గ్రామానికి చెందిన బుంగ సంధ్య (24) అనే మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. దీనికి సంబంధించి పోలీసులు కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కనుమరుక గ్రామానికి చెందిన బుంగ రామ ముత్యాలు అదే గ్రామానికి చెందిన సంధ్యతో దాదాపు 8 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహ అనంతరం వీరికి ధర్మతేజ,రష్మిక అనే ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. గత కొద్ది కాలంగా రామ ముత్యాలు వ్యసనాలకు బానిస కావడంతో తరచుగా భార్యతో గొడవలు పడేవాడు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి భార్యాభర్తలు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగిందని, అల్లుడే హత్య చేసి ఉంటాడని మృతురాలు తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. గజపతినగరం సిఐ సన్యాసినాయుడు సంఘటన స్థలాన్ని పరిశీలించి అన్ని కోణాలలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వారం రోజులపాటు వాసవీ వారోత్సవాలు

**శృంగవరపుకోట,సెప్టెంబర్1,ప్రభాతవార్త :**

అంతర్జాతీయ వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసి గుప్తా 107వ జయంతి సందర్భంగా వారం రోజులపాటు వాసవి వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అంతర్జాతీయ వాసవి క్లబ్ ఉపాధ్యక్షురాలు ఆదిమూలం రత్నావతి తెలిపారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసి గుప్తా వంటి మహనీయులు ఆర్యవైశ్యులను సేవా కార్యక్రమాల్లో నడిపించారని ఆయన చూపిన అడుగుజాడల్లో ప్రతి ఆర్యవైశ్యుడు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు.ఆయన జయంతి పురస్కరించుకొని వారం రోజులపాటు విద్య వైద్యం క్రీడ ఇతర సేవ కార్యక్రమాలను ప్రతి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**రామభద్రపురం, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త:**

కొండకెంగువ,రామభద్రపురం, రొంపల్లికొట్టాక్కి ఉన్నత పాఠశాలలు, మిర్తివలస ప్రాథమికోన్నత, కొత్తక్కి,తారపురం ప్రాథమిక పాఠశాలలు మొదలగు సందర్శించి,సమస్యలు సేకరించడమైనది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గంట సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ ,ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని ప్రభుత్వంతో జరిగే చర్చలలో ఫలవంతం కాకపోతే ఏపీటిఎఫ్ గా, ఏపీజేఏసీ పరంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని తెలియజేశారు.1) తక్షణమే 30% మధ్యం తర భృతి ప్రకటించాలని,2) ఇన్ సర్వీస్ టీచర్లకు 2011 ముందు నియామకమైన ఐన వారికి టెట్ రద్దు చేయాలని,3) సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ,4)2022 లో పెట్టుకున్న ఎర్నల్ లీవ్ కు నగదు ఇవ్వాలని '5)ఉపాధ్యాయులకు బోతరేతన కార్యక్రమాలను విముక్తి కలిగించాలని ,4)నగదు రహిత వైద్యాన్ని అందించాలని ,5)హైస్కూల్లో కంప్యూటర్ ఆపరేటర్లు నియమించాలని ,6)ఉపాధ్యాయులు నెల వారి చెల్లించిన ప్రావిడెంట్ ఫండ్ వార్షిక స్లిప్స్ ఆన్లైన్ లో పెట్టాలని,7)ఏప్రిల్ మ మెచ్యూర్ బాండ్స్ త్వరితగతిన నగదు సాంక్షన్ చేయాలని అన్నారు.కార్యక్రమంలో ఏపీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం బలరాం నాయుడు, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి రవి కుమార్ ,వి అప్పారావు ,జిల్లా సహా అధ్యక్షుడు కె సత్యారావు,మండల అధ్యక్షుడు ఎస్ వి అప్పల నాయుడు,ముసలయ్య, సింహచలం,సుధాకర్, చిన్నం నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

## గిరిజనశాఖ మంత్రి అందితే జుత్తు లేకపోతే కాలు ...!

### మాజీ డిసీఎం రాజన్నదొర కూటమి సర్కార్ పై ఫైర్

**సాలూరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**



మారికవలస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ గిరిజన పాఠశాలను కొనసాగించాలని విద్యార్థి తల్లిదండ్రులు పడుతున్న ఆవేదనకు నేనున్నానని అండగా ఉండవలసిన గిరిజనశాఖ మంత్రి సంధ్యారాణి ఏమి మాట్లాడకపోవడం దారుణమని మాజీ డిసీఎం పీడిక.రాజన్నదొర మండిపడ్డారు.మంగళవారం ఆయన నివాసం వద్ద మీడియా సమావేశంలో మాట్లాడుతూఎన్నికల ముందు నేను మీ గిరిజన బిడ్డని నాకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండని కోరిన సంధ్యారాణి ఇప్పుడు గిరిజన విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించకపోవడం సమంజసం కాదన్నారు.అలాగే మారికవలస గురుకుల పాఠశాల కొనసాగించాలని విద్యార్థులు తల్లిదండ్రులు చేస్తున్న నిరసన పోరాటాం పై పోలీసులతో ఉక్కు పాదం మోపడం కూటమి ప్రభుత్వం నిజస్వరూపం తెలుస్తుందన్నారు. వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ వంగపండు అప్పలనాయుడు, గిరిరఘు,గొర్లె.వెంకటరమణ, రెడ్డి.సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న చిన్న శ్రీను కుమార్తె సిరమ్మ, అల్లుడు ప్రదీప్ నాయుడు



**విజయనగరం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

సింహాచలం వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారిని లివిజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. అనంతరం ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి, శ్రేయస్సులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.చిన్న శ్రీను తో పాటు ఆయన సతీమణి మజ్జి పుష్పాంజలి కుమార్తె సిరమ్మ, అల్లుడు ప్రదీప్ నాయుడు, కుమారుడు మోహిత్ బాబు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఈశ్వరరావు స్వామి సత్తిబాబు , ముసలి నాయుడు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆరోగ్యం, ఆనందం వెల్లివిరియాలని చిన్న శ్రీను ఆకాంక్షించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

## గిరిజన విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టులు, హౌస్ అరెస్టులా? : ఎంపీపీ ప్రమీల



**పాచిపెంట, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త :**

మారికవలస గిరిజన విద్యార్థుల సమస్యలను తెలుసుకుని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు అండగా నిలిచేందుకు వెళ్లిన మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర సాలూరు పోలీసులు అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఎంపీపీ బి. ప్రమీల తీవ్రంగా ఖండించారు.గిరిజన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులను పోలీసులు అడ్డుకోవడం, హౌస్ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.అదేవిధంగా, ఆందోళనలో ఉన్న గిరిజన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్ప శ్రీవాణి , మాజీ మంత్రి బాలరాజు పోలీసులు అడ్డుకోవడాన్ని కూడా ఎంపీపీ బి. ప్రమీల తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్యంగా మహిళల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమని అన్నారు.మారికవలస పాఠశాల తరలింపు అంశం కేవలం ఒక పాఠశాలకు సంబంధించిన సమస్య కాదని, ఇది గిరిజన విద్యార్థుల విద్యా హక్కులు, వారి భవిష్యత్తుతో ముడిపడిన అత్యంత కీలకమైన అంశమని బి. ప్రమీల స్పష్టం చేశారు.గిరిజన విద్యార్థుల విద్యా హక్కులను కాపాడేందుకు, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ఎంపీపీ బి. ప్రమీల స్పష్టం చేశారు.



## పిఎంఎస్‌బివై బీమా చెక్కు అందజేత

**నెల్లిమర్ల,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :**

మండలంలోని గరికపేట కి చెందిన మహంతి పాపాయమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన పథకం కింద ఆమె కుటుంబానికి మంజూరైన రెండు లక్షల రూపాయలు చెక్కును నెల్లిమర్ల స్టేట్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ ప్రసాద్ మృతురాలి కుమారుడు కృష్ణకు మంగళవారం అందజేశారు. ఈ బీమా పథకం కింద ఆమె ఏడాదికి 20 రూపాయలు ప్రీమియం చెల్లించడంతో ఆమెకు ఈ బీమా వర్తించింది. ఈ భీమా చెల్లింపు సకాలం జరిగేలా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆర్థిక అక్షరాస్యత కేంద్రశీ నెల్లిమర్ల కౌన్సిలర్లు శ్రీకాంత్, సంధ్య, నాగేంద్రబాబు కృషి చేశారు. ఈ బీమా అందించిన బ్యాంకు సిబ్బందికి త్వరగా వచ్చేలా సహాయపడిన సంస్థ కౌన్సిలర్స్ కి, కౌన్సిలర్స్ ని ప్రోత్సహించిన సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులుకు , ప్రాజెక్ట్ మేనేజర్ అశోక్ కు .పి ఎం ఎస్ బి వై ఇన్సూరెన్స్ చెక్ ను పంపిణీ చేసిన భారతీయ స్టేట్ బ్యాంకు మేనేజర్ సిహెచ్ ప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ గౌతమ్ ఎస్.ఎస్.టీ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు శ్రీకాంత్ , సంధ్య , నాగేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పారాది వంతెన పై 7న ట్రైల్ రన్ : ఎమ్మెల్యే

**బొబ్బిలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**



ఈనెల "7వ తేదీన ట్రయల్ రన్" నిర్వహించనున్నట్లు మీడియా సమావేశంలో తెలిపిన ఎమ్మెల్యే గారు.. బొబ్బిలి ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల సాకారం కానుంది.అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి నూతన వంతెన. ఈ నెల "7వ తేదీన ట్రయల్ రన్".శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి మండలం, పారాది గ్రామం వద్ద నిర్మాణంలో ఉన్న వంతెన పనులను, ఆర్‌డబీ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బొబ్బిలి ప్రాంత ప్రజలు అంతర్రాష్ట్ర ప్రయాణికులు సైతం కొన్ని సంవత్సరాలుగా ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారని అన్నారు.. మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుఆర్‌డబీ మంత్రి లిబి.సి.జనార్ధన రెడ్డి సహకారంతో ఈ వంతెన పనులను పూర్తిచేయగలిగామని గుర్తుచేశారు.. ఈ నెల 7వ తేదీన ట్రయల్ రన్ నిర్వహించి, అతిత్వరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు తెలిపారు. తమ తాతగారు హయాములో నిర్మాణం చేసిన వంతెనను మాత్రమే ఇప్పటివరకు మన ప్రాంత ప్రజలువాడుతున్నారని, తనఅన్నగారుఆర్.వీ.ఎస్.కె.రంగారావు (సుజయ్ నాయన) మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసిన వంతెనను, తాను శాసనసభ్యుడిగా గెలిచాక పూర్తిచేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అల్లాడ భాస్కరావు గారు, పారాది గ్రామ పెద్దలు, ఆర్‌డబీ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రీ సర్వేపై అపోహలు వద్దు : ఎమ్మెల్యే

**బొబ్బిలి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

ఎన్టీఆర్ పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన శాసనసభ్యులు లిఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి మండలం, పారాది గ్రామం వద్ద నిర్మాణంలో ఉన్న వంతెన పనులను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, పారాది గ్రామ లిరీ–సర్వే ఆగిందని కొందరు సోషల్ మీడియా ద్వారా ఆ ప్రాంత ప్రజలకు లేనిపోని అపోహలు కల్పిస్తున్నారని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రీ–సర్వేను ఎంతో ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా తమ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని, గత ప్రభుత్వం హయాములో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకు రీ–సర్వే జరిపి, ప్రజలకు నూతన పాసుపుస్తకాలను అందిస్తున్నామని తెలిపారు.. కొన్ని సాంకేతిక కారణాలు వలన, జాప్యం జరిగి ఉండవచ్చు తప్ప, రీ–సర్వే మాత్రం ఆగదని స్పష్టతనిచ్చారు.అనంతరం, బొబ్బిలి పట్టణం 5వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటికివెళ్లి స్వయంగా పింఛను అందజేశారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు గారు, వార్డు టీడీపీ ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## నేరాలపై అవగాహన

**మక్కువ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

మక్కువ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై ఎం. వెంకటరమణ ఆధ్వర్యంలో ఇంటింటికి మన్యం పోలీస్ కార్యక్రమాన్ని వెంకట బైరిపురం, కొయ్యన్నపేట గ్రామాలలో నిర్వహించారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన, మహిళలపై జరుగుతున్న వివిధ నేరాలు పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాలలో కరపత్రాలను పంచారు. పోలీసుల సేవలకు సంబంధించి ముఖ్యమైన ఫోన్ నెంబర్లను ఇంటింటికీ సిబ్బంది అంటించారు. గ్రామస్తుల అందరితో పోలీసు సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి నారాయణరావు సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగరంలో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**విజయనగరం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా విజయనగరంలో 'మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం' అట్టహాసంగా నిర్వహించబడింది. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని 'జీఎస్ఆర్ ఇంటర్నేషనల్ హోటల్' వేదికగా ఉదయం గంటల వరకు ఈ కార్యక్రమం సాగింది.ఈ రక్తదాన శిబిరాన్ని విజయనగరం జిల్లా చిరంజీవి యువత, జిల్లా మెగా యూత్ ఫోర్స్, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం ఒ బ్లడ్ డోనర్స్ క్లబ్ , జనసేన పార్టీ శ్రేణులు సంయుక్తంగా నిర్వహించాయి. స్థానిక ఎన్.వి.ఎన్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్త సేకరణ ఏర్పాట్లు చేపట్టారు.ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యలు – రాధిక దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణదాతలుగా నిలవడం కన్నా మిన్నయిన సేవా కార్యక్రమం మరొకటి లేదని కొనియాడారు.ఉదయం నుంచే మెగా అభిమానులు, యువకులు, జనసేన పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తాన్ని విరాళంగా అందించిన దాతలను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక జనసేన నాయకులు, మెగా అభిమానుల సంఘం ప్రతినిధులు, నిర్వాహకులు ,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

2-9pg10exV.qxd:2-9pg10exV.qxd 1/1/02 6:43 AM Page 1



# అఫ్ఘానిస్థాన్ టీ20.. టీమిండియా ఖరారు

## ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి బుమ్రా, నితీష్ ఎంపిక



**న్యూఢిల్లీ:** సెప్టెంబర్ 1 (ఐఎఎన్ఎస్) సెప్టెంబర్ 13 నుంచి న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరగనున్న మూడు మ్యాచ్‌ల టీ20ఐ సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) మంగళవారం భారత జట్టును ప్రకటించింది. ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, ఆల్‌రౌండర్లు వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ లకు ఎంపికలు ఖరారయ్యాయని, అయితే ఈ నలుగురు ఆటగాళ్ల భాగస్వామ్యం ఫిట్‌నెస్ క్లియరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని బీసీసీఐ ధృవీకరించింది. శ్రేయస్ అయ్యర్ మెన్ ఇన్ బ్లూ జట్టుకు నాయకత్వం వహించనుండగా, తిలక్ వర్మ అతనికి డిప్యూటీగా కొనసాగుతాడు. ఈ జట్టులో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, శివమ్ దూబే, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి వంటి రెగ్యులర్ ఆటగాళ్లు ఉన్నారు. జూలైలో జింబాబ్వేలో ఆడిన జట్టులో కొన్ని మార్పులు జరిగాయి. జింబాబ్వే టీ20లకు ఎంపిక కాని సంజు సామ్సన్ జట్టులోకి తిరిగి రాగా, బౌలింగ్ విభాగంలో రెగ్యులర్ స్పీడ్‌స్టర్లు తిరిగి రావడంతో మార్పులు చోటుచేసుకున్నాయి. అర్ష్‌దీప్‌తో పాటు బుమ్రా, హర్షిత్ జట్టులో చేరగా, జింబాబ్వే పర్యటన జట్టులో ఉన్న ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్ వంటి వారికి జట్టులో చోటు దక్కలేదు. వార్తలకు విరుద్ధంగా, హార్దిక్ పాండ్యాకు జట్టులో స్థానం లభించలేదు. జూలైలో ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డేల సందర్భంగా గాయపడి, అప్పటి నుంచి ఆటకు దూరమైన బుమ్రా తిరిగి రావడమే అతిపెద్ద పరిణామం. గత టీ20లో కడరాల నొప్పితో ఇంగ్లండ్ వండేలకు దూరమైన హర్షిత రాణా కూడా జట్టులోకి తిరిగివచ్చాడు. భారత్ జట్టులో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన (వికెట్‌కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్‌కీపర్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), శివమ్ దూబే, నితీష్ కుమార్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోరి, హ్రతిత్ బిష్టోయి, రవి రానా, వైభవ్ సూర్యవంశి ఉన్నారు.

### దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు ఈస్ట్ జోన్

# 4 వికెట్లు తేడాతో సెంట్రల్ జోన్ ఓటమి



**బెంగుళూరు:** సెంట్రల్ జోన్‌పై ఈస్ట్ జోన్ విజయం సాధించి దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో దూసుకెళ్లింది. బెంగుళూరులో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఈస్ట్ జట్టు 159 పరుగుల లక్ష్యాన్ని నాలుగు వికెట్ల తేడాతో ఛేదించి, డిఫెండింగ్ ఛాంపియన్ సెంట్రల్‌ను టోర్నమెంట్ నుండి నిష్క్రమించేలా చేసింది. మూడవ రోజు మంగళవారం ఆట ప్రారంభంలో సెంట్రల్ జట్టు 45/3తో కష్టాల్లో పడగా, ఈస్ట్ బౌలర్లు వికెట్లు తీస్తూనే ఉన్నారు. ముఖేష్ కుమార్ 4, షమీ 3 వికెట్లు దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌లో అభిజిత్ కె. సర్కార్ మొదట నైట్‌వాచ్‌మన్ ఆర్యన్ పాండేను అవుట్ చేయగా, ఆ తర్వాత షమీ, ముఖేష్‌లు యశ్ రాథోడ్, అమన్ మోఖడేలను పెవిలియన్‌కు పంపారు. ఈస్ట్ బౌలర్లు దూకుడుతో సెంట్రల్ జట్టు 97/8తో కష్టాల్లో పడింది. ఆ తర్వాత హర్ష్ దుబే, అర్షద్ ఖాన్ పోరాటం మొదలుపెట్టి, తొమ్మిదో వికెట్‌కు 43 పరుగులు జోడించారు. తొలి ఇన్నింగ్స్‌లో చేసిన 266 పరుగులకు అదనంగా సెంట్రల్ జట్టు 158 పరుగులకే ఆలౌట్ అయింది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు ఈస్ట్ బ్యాటింగ్‌కు వచ్చింది. సూర్యవంశీ 43 పరుగులు చేయగా, అదే 14వ ఓవర్‌లో పాటిదార్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో అతను అవుటయ్యాడు. హర్ష్ మరో రెండు బంతుల్లో 2 వికెట్లు తీశాడు. అతను కుమార్ కుశాగ్ర, అనుకుల్ రాయ్‌లను అవుట్ చేయడంతో, ఇంకా 34 పరుగులు అవసరమైన తరుణంలో ఈస్ట్ జట్టు 124/5 స్కోరుకు పడిపోయింది. కానీ కిషన్ సంయమనం కోల్పోకుండా, సుదీప్ కుమార్ ఘరామీ వికెట్ కోల్పోయినప్పటికీ, 4 వికెట్లు మిగిలి ఉండగానే విజయ తీరాన్ని చేరుకున్నారు.

### యుఎస్ ఓపెన్..

# బెరెట్టినీ చేతిలో వావ్రింకా ఓటమి

**న్యూఢిల్లీ:** బెరెట్టినీ చేతిలో ఓటమితో వావ్రింకా భావోద్వేగభరితమైన యూఎస్ ఓపెన్ నుండి నిష్క్రమించింది. తొలి రౌండ్‌లో మాటియో బెరెట్టినీ చేతిలో 7-6(4), 7-6(3), 6-0 తేడాతో ఓటమి పాలైన తర్వాత, మాజీ యూఎస్ ఓపెన్ ఛాంపియన్ స్టాన్ వావ్రింకా చివరి గ్రాండ్ స్లామ్ మ్యాచ్ ఓటమితో ముగిసింది. స్విస్ ఛాంపియన్ మొదటి రెండు సెట్‌ల పాటు తనకంటే చిన్న వయసున్న ప్రత్యర్థిని ఒత్తిడికి గురిచేసినా, మూడవ సెట్‌లో వెనుకబడ్డాడు. సుదీర్ఘంగా సాగిన గేమ్‌లో వావ్రింకా ఒక సెట్ పాయింట్ సాధించాడు. కానీ బెరెట్టిని నాలుగు డ్యూస్‌లను తట్టుకుని ట్రైబ్రేక్‌కు దారితీశాడు. 30 ఏళ్ల అతను మరోసారి తన సంయమనాన్ని కోల్పోకుండా, వరుసగా మూడు పాయింట్లు గెలిచి తొలి సెట్‌ను కైవసం చేసుకున్నాడు. రెండవ సెట్‌లో వావ్రింకాకు మరో అవకాశం లభించింది. తర్వాత బెరెటినీ సర్వ్‌ను అతను తొందరగా బ్రేక్ చేశాడు. కానీ స్విస్ ఆటగాడు తన ఆధిక్యాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతనికి మూడు సెట్ పాయింట్లతో సహా ఏడు బ్రేక్ పాయింట్లు లభించినప్పటికీ, బెరెట్టిని మరో ట్రైబ్రేక్‌కు దారితీసి, దానిని గెలిచి విజయానికి ఒక సెట్ దూరంలోకి వచ్చాడు. మాజీ ప్రపంచ ఆరో ర్యాంకర్, సుదీర్ఘ పోరాటం తర్వాత మూడు బ్రేక్‌లలో మొదటిదాన్ని సాధించి, వావ్రింకా యొక్క అద్భుతమైన గ్రాండ్ స్లామ్ కెరీర్‌కు తెరదించేలా బేగెల్‌ను అందించాడు.




### చైనా మాస్టర్స్.. తొలి రౌండ్‌లో నిష్క్రమించిన

# ఉన్నతి, హరిహరన్-అర్జున్

**షెన్‌జెన్:** చైనా మాస్టర్స్ సూపర్ 750లో భారత షట్లర్లకు నిరాశాజనకమైన ఆరంభం లభించింది. మంగళవారం సింగిల్స్‌లో ఉన్నతి హుడా, అలాగే హరిహరన్ అమ్సకరుణన్-ఎంఆర్ అర్జున్‌ల పురుషుల డబుల్స్ జోడీ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. ఉన్నతి, తనకంటే ఉన్నత ర్యాంకు క్రీడాకారిణి అయిన దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గాయూన్ చేతిలో 10-21, 18-21 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయింది. ప్రపంచ 25వ ర్యాంర్ ఉన్నతి, ప్రపంచ 12వ ర్యాంకు క్రీడాకారిణి అయిన కిమ్ ముందు ఒత్తిడితో బరిలోకి దిగింది. ఆమె తొలి గేమ్‌లో కేవలం 10 పాయింట్లు మాత్రమే సాధించి పేలవంగా ప్రారంభించింది. రెండవ గేమ్‌లో, ఆ 18 ఏళ్ల అమ్మాయి మరింత పోరాటపటిమను కనబరిచి, పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ స్కోర్లను 18-18తో సమం చేసింది. అయితే, ఆమె ఆ ఊపును కొనసాగించలేక చివరి మూడు పాయింట్లను కోల్పోయి, వరుస గేమ్‌లలో ఓడిపోయింది. మరోపక్క హరిహరన్-అర్జున్‌ల భారత్ పురుషుల డబుల్స్ జోడీ మొదటి గేమ్ మధ్యలోనే వైదొలగాల్సి వచ్చింది. చైనాకు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేతలు చెన్ బో యాంగ్-లియు ద్వయంతో జరిగిన మ్యాచ్‌లో, ఆట మధ్య విరామ సమయంలో 8-11తో వెనుకబడి ఉన్న ఈ ద్వయం, గాయం కారణంగా మ్యాచ్‌ను వదులుకున్నారు.

### ఇంగ్లాండ్ టెస్ట్ ఎఫెక్ట్

# పాక్ క్రికెట్‌లో ప్రకంపనలు

## ఏడుగురు ఆటగాళ్లు, కోచ్‌లపై వేటు

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో వరుసగా తొలి రెండు మ్యాచ్‌లలో ఓడిపోయి సిరీస్ కోల్పోవడంతో పాకిస్థాన్ జట్టు యాజమాన్యం తీవ్ర చర్యలు చేపట్టింది. జట్టులో ఉన్న ఏడుగురు ఆటగాళ్లను తక్షణమే పర్యటన నుంచి తొలగించి స్వదేశానికి తిప్పి పంపింది. ఈ జాబితాలో మాజీ పరిమిత ఓవర్ల సారథి సల్మాన్ అఘా, వికెట్ కీపర్ మహమ్మద్ రిజ్వాన్, ఓపెనర్ ఇమామ్ ఉల్ హాక్‌లతో పాటు ఆమిర్ జమాల్, ఖుర్రం షెహజాద్, అలీ ఉస్మాన్, మహమ్మద్ అవైస్ జఫార్ ఉన్నారు. ఇటీవల ఆడిన ఆరు టెస్టుల్లో ఐదింటిలో ఓడిపోవడం, ఆటగాళ్ల



ప్రదర్శన ఘోరంగా ఉండటంతో బోర్డు ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. కేవలం ఆటగాళ్లపైనే కాకుండా బౌలింగ్, హెడ్ కోచ్‌లపై కూడా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చర్యలు తీసుకుంది. ప్రస్తుత టెస్ట్ హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్‌లను బాధ్యతల నుంచి తొలగించింది. వీరి స్థానంలో పరిమిత ఓవర్ల క్రికెట్ హెడ్ కోచ్‌గా ఉన్న న్యూజిలాండ్ మాజీ దిగ్గజం మైక్ హెస్సన్‌కు టెస్ట్ జట్టు బాధ్యతలను కూడా అప్పగించింది. ప్రస్తుత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ పూర్తయ్యే వరకు మైక్ హెస్సన్ పాకిస్థాన్ టెస్ట్ జట్టుకు మార్గదర్శకం వహిస్తారు.

ఇక మూడో టెస్టు మ్యాచ్ ఈ నెల 9 నుంచి బర్మింగ్‌హామ్ వేదికగా ప్రారంభం కానుంది. దీనికోసం సామ్ ఆయుబ్, అబ్దుల్లా ఫజాల్‌లను జట్టులోకి తీసుకున్నారు. వారితో పాటు అరా ఫత్ మిన్హాస్, మహమ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, రాజావుల్లా, మహమ్మద్ ఇమ్రాన్‌లను నూతనంగా జట్టులోకి ఎంపిక చేశారు. వీరికి వీసాలు లభించిన వెంటనే ఇంగ్లాండ్‌లోని జట్టుతో కలవనున్నారు.

# బ్యాంకింగ్, ఆటో, రియల్టీ షేర్ల పతనం

## వరుసగా రెండో రోజు నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, సెప్టెంబరు 1:** అమెరికా- ఇరాన్ మధ్య మళ్లీ తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో, బ్యాంకింగ్, ఆటో, రియల్టీ, హెల్త్‌కేర్ రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా మంగళవారం కీలక సూచీలు వరుసగా రెండో రోజు నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 12.99 పాయింట్లు (0.02 శాతం) తగ్గి 76,944.28 వద్ద ముగియగా, విస్తృత సూచీ అయిన నిఫ్టీ 24.60 పాయింట్లు (0.1 శాతం) క్షీ ణించి 24,055.80 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సాంకేతిక స్థితిగతులపై స్పందిస్తూ, నిపుణులు 24,150-24,200 స్థాయిలు తక్షణ 'రెసిస్టెన్స్ జోన్‌'గా పనిచేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. "సూచీ స్థిరపడటానికి, 24,300-24,400 స్థాయిల వైపు కోలుకోవడానికి 24,200 పైన నిలకడగా కదలడం అవసరం. సూచీ ఈ స్థాయిలను తిరిగి బలంగా అధిగమించే వరకు, అధిక స్థాయిల వద్ద అమ్మకాల ఒత్తిడి కొనసాగే అవకాశం ఉంద్ధి అని ఒక మార్కెట్ నిపుణుడు తెలిపారు.

"అదే సమయంలో, 24,000 అనే కీలకమైన మానసిక స్థాయికి దిగువన నిలకడగా ట్రేడింగ్ జరిగితే, సూచీ 23,900-23,800 స్థాయిల వైపు పడిపోయే ప్రమాదం ఉంద్ధి అని ఒక విశ్లేషకుడు పేర్కొన్నారు. నిఫ్టీలోని షేర్లలో శ్రీరామ్ ఫైనాన్స్, మారుతి సుజుకి ఇండియా, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో నిలిచి, సూచీలపై ఒత్తిడిని పెంచాయి. విస్తృత మార్కెట్ కూడా ఒత్తిడిలోనే కొనసాగింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.39 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 0.23 శాతం మేర క్షీ ణించాయి.

వివిధ రంగాల సూచీలు మిశ్రమ ఫలితాలను నమోదు చేశాయి. నిఫ్టీ హెల్త్‌కేర్, నిఫ్టీ ఆటో, నిఫ్టీ రియల్టీ, నిఫ్టీ ఫార్మా రంగాలు విస్తృత మార్కెట్ కంటే బలహీనమైన పనితీరును కనబరిచాయి. మరోవైపు, నిఫ్టీ ఎఫ్ఎంసిజి, నిఫ్టీ ఐటీ రంగాలు మెరుగైన పనితీరును కనబరిచి, భౌగోళిక రాజకీయ అనిశ్చితి మధ్య మొత్తం మార్కెట్‌కు కొంత మద్దతు నిచ్చాయి. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక స్థిరత్వం, మార్కెట్ సెంటిమెంట్‌పై ఆందోళనలను పెంచడం, అలాగే అస్థిరత అధికంగా ఉండటంతో పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించారని మార్కెట్ నిపుణులు తెలిపారు.

# ఆగస్టు జిఎస్‌టి వసూళ్లు రూ.1.99 లక్షల కోట్లు




**ముంబై, సెప్టెంబరు 1:** 2026 ఆగస్టు జిఎస్‌టి వసూళ్లు రూ.1.99 లక్షల కోట్లకు చేరాయి. మంగళవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాత్కాలిక గణాంకాల ప్రకారం, దిగుమతి చేసుకున్న వస్తువులపై పన్ను వసూళ్లు గణనీయంగా పెరగడం వల్ల, ఆగస్టు నెలలో భారతదేశం స్థూల జిఎస్‌టి వసూళ్లు యేడాది ప్రాతిపదికన 14.8 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే ఆగస్టులో జిఎస్‌టి వసూళ్లు పెరిగినప్పటికీ, జులై నెలతో పోలిస్తే మాత్రం స్వల్ప తగ్గుదల కనిపించింది. జులైలో స్థూల జిఎస్‌టి వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఆగస్టులో నమోదైన మొత్తం వసూళ్లలో, దేశీయ ఆదాయం వాటా రూ. 1.37 లక్షల కోట్లుగా ఉంది (గత ఏడాది ఆగస్టులో ఇది రూ.1.25 లక్షల కోట్లుగా ఉండేది, అంటే 9.3శాతం వృద్ధి నమోదైంది). మరోవైపు, దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయం 29శాతంపెరిగి ఆగస్టులో రూ.62,604 కోట్లకు చేరింది. మొత్తం స్థూల జిఎస్‌టి ఆదాయంలో, కేంద్ర జిఎస్‌టి (సిజిఎస్‌టి) వాటా రూ.38,413 కోట్లు, రాష్ట్ర జిఎస్‌టి (ఎస్‌జిఎస్‌టి) వాటా రూ.46,316 కోట్లు, సమీకృత జిఎస్‌టి (ఐజిఎస్‌టి) వాటా రూ.1.15 లక్షల కోట్లుగా ఉన్నాయి.

ఆగస్టులో మొత్తం జిఎస్‌టి రీఫండ్లు (వాపసులు) 67.9శాతం పెరిగి రూ.31,795 కోట్లకు చేరాయి. గత యేడాది ఆగస్టులో ఇవి రూ.18,935 కోట్లుగా ఉండేవి. ఇందులో దేశీయ రీఫండ్లు రూ.18,490 కోట్లు, ఎగుమతి రీఫండ్లు రూ.13,305 కోట్లుగా ఉన్నాయి. ఈ రీఫండ్లను (వాపసులను) పరిగణనలోకి తీసుకున్న తర్వాత, ఆగస్టు 2026లో మొత్తం నికర జిఎస్‌టి ఆదాయం 8.3శాతం పెరిగి రూ.1.68 లక్షల కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరంలోని ఇదే నెలలో ఇది రూ.1.55 లక్షల కోట్లుగా ఉండేది. నికర దేశీయ జిఎస్‌టి ఆదాయం 3.4శాతం పెరిగి రూ. 1.18 లక్షల కోట్లకు చేరగా, నికర కస్టమ్స్ ఆదాయం 22.3శాతం పెరిగి రూ.49,299 కోట్లకు చేరింది. "స్థూల జిఎస్‌టి ఆదాయం ఏడాది ప్రాతిపదికన 14.8శాతం పెరగగా, దేశీయ వసూళ్లు 9.3శాతం వృద్ధి చెందాయి. అదే సమయంలో దిగుమతి సంబంధిత జిఎస్‌టి వసూళ్లు 29శాతం మేర భారీగా పెరిగాయి. ఆదాయ వృద్ధిలో వాణిజ్య సంబంధిత కార్యకలాపాల వాటా అసమానంగా అధికంగా ఉంటోందని ఇది సూచిస్తోంద్ధి అని గ్రాంట్ థోర్టన్ భారత్‌కు చెందిన భాగస్వామి, పన్ను వివాదాల నిర్వహణ విభాగం అధిపతి మనోజ్ మిశ్రా పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే, మహారాష్ట్రలో దేశీయ వసూళ్లు 8శాతం పెరిగి రూ.28,779 కోట్లకు చేరాయి.

కర్ణాటకలో వసూళ్లు 13శాతం పెరిగి రూ.14,148 కోట్లుగా నమోదయ్యాయి, గుజరాత్‌లో 15శాతం పెరిగి రూ.12,047 కోట్లకు, అలాగే ఉత్తరప్రదేశ్‌లో 19శాతం పెరిగి రూ.9,092 కోట్లకు చేరాయి. మరోవైపు, కొన్ని రాష్ట్రాల్లో వసూళ్లలో స్వల్ప తగ్గుదల కనిపించింది. తమిళనాడులో వసూళ్ల 1శాతం తగ్గి రూ.10,189 కోట్లకు, రాజస్థాన్‌లో 2శాతం తగ్గి రూ.4,148 కోట్లకు, ఒడిశాలో 7శాతం తగ్గి రూ. 3,895 కోట్లకు పరిమితమయ్యాయి.



# ఆర్‌బిఐ కొత్త ఇడిగా సుమన్ రే

**న్యూఢిల్లీ, సెప్టెంబరు1:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మంగళవారం సుమన్ రేను తక్షణమే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇడి)గా నియమించింది. ఇడిగా పదోన్నతి పొందక ముందు, రే మహారాష్ట్ర ప్రాంతీయ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, రే డిపాజిట్ ఇన్సూరెన్స్, క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ విభాగం, ప్రాంగణాల విభాగాన్ని పర్యవేక్షి స్తారు. సెంట్రల్ బ్యాంక్ ప్రకటన ప్రకారం, రేకు రిజర్వ్ బ్యాంక్‌లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. ఆయన కరెన్సీ నిర్వహణ, ఆర్థిక సమ్మిళితం, చెల్లింపు, పరిష్కార వ్యవస్థ, వినియోగదారుల విద్య, రక్షణ, మానవ వనరులతో సహా పలు రంగాలలో పనిచేశారు. రే వెస్టన్ ఏరియా లోకల్ బోర్డుకు కార్యదర్శిగా కూడా పనిచేశారు.

# చక్కెర నిల్వలపై కేంద్రం కొరడా

## 2 వేల క్వింటాళ్ల వరకే నిల్వకు పరిమితి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశీయ మార్కెట్‌లో చక్కెర లభ్యతను సమృద్ధిగా ఉంచడానికి, పండుగ సీజన్‌లో ఈ నిత్యావసర వస్తువును నిల్వ ఉంచి కృత్రిమ కొరతను నిరోధించడానికి ప్రభుత్వం మంగళవారం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం, చక్కెర డీలర్ల నిల్వ పరిమితిని 4వేల క్వింటాళ్ల నుండి 2వేల క్వింటాళ్లకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిబంధన సెప్టెంబరు 15 నుండి నవంబరు 30వరకు అమల్లోఉంటుంది. ప్రస్తుతం, దేశవ్యాప్తంగా చక్కెర డీలర్లపై 4వేల క్వింటాళ్ల నిల్వ పరిమితి అమల్లోఉంది. వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ప్రకారం, నిల్వపరిమితిని 2వేల క్వింటాళ్లకు తగ్గించడం ద్వారా ప్రభుత్వం అదనపు చర్యలు చేపట్టింది. ఈ కొత్త గడువు కాలంలో, చక్కెర డీలర్ తాము పొందిన చక్కెర నిల్వలను 30 రోజుల కంటే ఎక్కువ కాలంపాటు తమ వద్ద ఉంచుకోకూడదు.

అలాగే, దేశంలో ఎక్కడైనా సరే, ఏ సమయంలోనైనా 2వేల క్వింటాళ్లకు మించి చక్కెర నిల్వలను కలిగి ఉండకూడదు. అయితే, మెట్రోపాలిటన్ ప్రాంతాలతోపాటు, ఆయా ప్రాంతాల మార్కెట్ అవసరాలను దృష్టిలోఉంచుకుని మాత్రం నిల్వ పరిమితి 4వేల క్వింటాళ్లుగానే కొనసాగుతుందని అధికారిక ప్రకటనపేర్కొంది. "ఈచర్య నిల్వలను అక్రమంగా దాచి ఉంచడాన్ని అరికట్టడం, చక్కెరనిల్వలు అధికంగాపేరుకుపోకుండా చూడటం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది చక్కెర సజావుగా రవాణా అయ్యేలా చేస్తుంద్ధి అని ఆ ప్రకటన తెలిపింది.

# రాష్ట్రాల సహకారంతోనే ఆర్థిక వృద్ధి

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**యాష్‌విల్లే, సెప్టెంబరు 1:** ప్రపంచ స్థాయి సవాళ్లు ఉన్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారం, వ్యాపార నిర్వహణలో నిబంధనల భారం తగ్గించడం, వ్యాపార సంస్థలతో నిరంతర సంప్రదింపులు భారత్ బలమైన ఆర్థిక వృద్ధిని కొనసాగించడంలో సహాయపడ్డాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మంగళవారం ఇక్కడ జరిగిన జి20 ఆర్థిక మంత్రుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌'ను మెరుగుపరిచే కేంద్రం ప్రయత్నాలలో రాష్ట్రాలు భాగస్వాములు అయ్యాయని ప్రశంసించారు. చట్టాలలో సంస్కరణలు తీసుకురావడం, నిబంధనలను సరళీకరించడం, కాలం చెల్లిన నిబంధనలను తొలగించడం ద్వారా పౌరులు, వ్యాపార సంస్థలపై భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం కృషి చేసిందని ఆర్థిక మంత్రి తెలిపారు. "వెయ్యికి పైగా చట్టాలను తొలగించాము, 40వేల నిబంధనలను సరళీకరించామ్ధు అని ఆర్థిక మంత్రి సీతారామన్ వివరించారు. కంపెనీలు, వాణిజ్య సంస్థలతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపడం కూడా ప్రభుత్వ విధానంలో భాగమని ఆమె పేర్కొన్నారు. ఆర్థిక కార్యకలాపాలు, పెట్టుబడిదారుల విశ్వాసాన్ని బలోపేతం చేసే ప్రయత్నాలలో భాగంగా, భారత్ ద్వైపాక్షి క వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేస్తూనే, పెట్టుబడిదారుల రక్షణ ఒప్పందాల దిశగా కూడా అడుగులు వేస్తోందని సీతారామన్ తెలిపారు. దేశ బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక పునాదులపై ఉన్న విశ్వాసానికి విదేశీ కరెన్సీ డిపాజిట్లు, ప్రవాస భారతీయుల పెట్టుబడులు నిదర్శనమని ఆర్థిక మంత్రి చెప్పారు. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని తాము కోరుకుంటున్నామన్నారు. "ప్రపంచవ్యాప్త సవాళ్లు ఉన్నప్పటికీ, 2026-27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధిని నమోదు చేయడం, ప్రజల కఠోర శ్రమ ఫలితాలను ఇస్తోందనడానికి సంకేతం కావడం సంతోషకరం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. రాబోయే త్రైమాసికాల్లోనూ భారతదేశం ఇదే విధమైన వృద్ధి రేటును కొనసాగించగలదని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.